

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 12 | సంచిక 65

బుధవారం | 2 జనవరి 2019 | హైదరాబాద్

| పేజీలు 12+16+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, మార్గశిర మాసం, బహుళ పక్ష తిథి : ద్వాదశి తె.3.36, నక్షత్రం. విశాఖ మ.12.01 వర్జ్యం సా.4.00 నుంచి 5.35 వరకు
రాహుకాలం: మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం: మ.11.35 నుంచి 12.24 వరకు, సూర్యోదయం : ఉ.6.34 గం; సూర్యాస్తమయం: సా.5.38




మళ్లీ వచ్చేది మేమే!

కేసీఆర్ కూటమి గురించి తెలియదు : మోడీ

డీ మానిటైజేషన్ హఠాన్నిర్ణయం కాదు

సర్జికల్ స్ట్రైక్స్‌పై రాజకీయం తగదు

- మహాకూటమి ప్రయోగం విఫలం
- తెలంగాణలోనే తొలి దెబ్బ రుచిచూసింది
- ఆర్నెల్ల క్రితమే దీనిపై లేఖ రాశారు
- నన్ను ఎంత తిట్టినా పడతా.. జవాన్లను గౌరవించాలి
- ఉర్జిత్ నిష్క్రమణలో రాజకీయ వత్తిళ్ళు లేవు
- వ్యవస్థల్ని బలహీనపరిచిందే కాంగ్రెస్
- రాఫెల్ డీల్‌పై రాయి విసిరి పారిపోయింది
- రైతుల్ని ఆర్థికంగా పరిపుష్టం చేయడమే ధ్యేయం
- న్యాయ ప్రక్రియ తరవాతే అయోధ్యపై ఆర్డినెన్స్
- నల్లధనం ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసింది
- అన్ని పార్టీల ఆమోదంతోనే జిఎస్టీ అమలు
- విమర్శకులకు కృతజ్ఞతలు
- కాంగ్రెస్ సంస్కృతి ముక్త భారత్ అని మాత్రమే అన్నా
- వ్యతిరేకత కారణంగానే 3 రాష్ట్రాల్లో ఓటమి
- ఓ టీవీ చానెల్ ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోడీ



ఆపరేషన్ విజయవంతమైనా, విఫలమైనా సూర్యోదయానికి ముందే వెనక్కి రావాలి ఆర్మీకి 2016 సెప్టెంబర్ 28 ముందు నేను చెప్పింది ఇదే.



లీగల్ ప్రక్రియ పూర్తికాగనే అయోధ్యపై ఆర్డినెన్స్ అంశాన్ని పరిశీలిస్తాం. న్యాయ ప్రక్రియ నెమ్మదిగా సాగడానికి కాంగ్రెస్సే కారణం.

అన్ని పార్టీల ఆమోదంతోనే జిఎస్టీ తెచ్చాం. కౌన్సిల్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు. తప్పులుంటే వారిది కూడా బాధ్యత.



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తారన్న విషయం నాదుతెలియదు. అసలు దాని గురించి ఆలోచించలేదు.



వారసత్వం అవినీతి కాంగ్రెస్ సంస్కృతని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఘాటుగా విమర్శించారు. ఓ టీవీ చానెల్‌కు మంగళవారం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో ఆయన అనేక అంశాలను స్పృశించారు. డీ మానిటైజేషన్ నుంచి జిఎస్‌టి వరకూ, మహాకూటమి నుంచి కేసీఆర్ కూటమి వరకూ ఆయన ప్రస్తావించారు. సర్జికల్ స్ట్రైక్స్ నుంచి రాఫెల్ ఒప్పందం వరకూ, నల్ల ధనం నుంచి అంతర్జాతీయ సమస్యల వరకూ అన్ని అంశాలపైనా వివరంగా మాట్లాడారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎందుకు ఓడిపోయిందీ వివరించారు. రైతులకు రుణ మాఫీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నన్ను ఎంతైనా తిట్టండి.. పడతా.. భారత జవాన్లను మాత్రం అవమానించకండి అని విపక్షాలకు చురకలేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏతో ఎన్ని పార్టీలు ఉంటాయో చెప్పలేనన్నారు.

వివరాలు 3లో

పంచాయతీ రిజర్వేషన్లపై కోర్టుకెక్కిన కృష్ణయ్య



6లో



మన హైకోర్టు మనదే

టిఎస్‌లో రాధాకృష్ణన్, ఏపిలో ప్రవీణ్ కుమార్ ప్రమాణం

- అమరావతిలో ప్రవీణ్ కుమార్‌తో ప్రమాణం చేయించిన నరసింహన్
- ఆపై హైదరాబాద్ రాజ్‌భవన్‌లో రాధాకృష్ణన్‌తో
- హాజరైన ముఖ్యమంత్రులు, రాజకీయ ప్రముఖులు
- ఇక తెలంగాణ, ఏపీలకు విడివిడి హైకోర్టులు

హైదరాబాద్/విజయవాడ, సూర్య బ్యూరో : సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణవాసుల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. ప్రత్యేక హైకోర్టు జనవరి 1, 2019న కొలువుదీరింది. జస్టిస్ టీబీఎన్ రాధాకృష్ణన్ తెలంగాణ హైకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. రాజ్‌భవన్‌లో రాధాకృష్ణన్‌తో గవర్నర్ నరసింహన్ మంగళవారం ఉదయం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. అనంతరం తెలంగాణ హైకోర్టు ప్రధాన

మిగతా 6లో



ఖరీఫ్ నాటికి కాళేశ్వరం

- జూన్‌లోగా ప్రాజెక్టు పనులన్ని పూర్తి
- పనులన్నింటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టుల పనులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కేసిఆర్
- పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- మొదటి రోజు ప్రాజెక్టు బాటలో రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

6లో



మోగిన నగారా!

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- మూడు విడతలుగా 12,732 పంచాయితీలకు ఎన్నికలు
- మొదటి విడత 21న,రెండో విడత 25, మూడో విడత 30న
- 7 నుంచి ఎన్నికల పక్రియ షురూ
- నేటి నుంచి అమల్లోకి ఎన్నికల కోడ్
- బ్యాలెట్ ద్వారా ఎన్నికలు, నోటా గుర్తు
- 1,13,170 వార్డులు
- 1,13, 190 పోలింగ్ కేంద్రాలు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి
- కోర్టులో కేసులుండగానే నోటిఫికేషన్ విడుదల

రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికల నగారా మోగింది. పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కోర్టుల్లో కేసులు వేసినా ప్రభుత్వం మాత్రం అవేమి పట్టించుకోకుండా ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తెలం గాణలో గ్రామ పంచాయతీ మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం అయినప్పటికి ఎన్ని కల నోటిఫికేషన్ జారీ అయింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫి కేషన్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ ఎన్నికల పోలింగ్‌ను మూడు విడతలుగా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధి: జనవరి 21న తొలి విడత, 25న రెండో విడత, జనవరి 30న మూడో విడత పోలింగ్‌జరుగుతుందన్నారు. తొలి విడత ఎన్నికల ప్రక్రియ జనవరి 7న ప్రారంభమై 21తో ముగుస్తుందని, రెండో విడత ఈ నెల 11న ప్రారంభమై 25తో, మూడో విడత 16న ప్రారంభమై 30తో ముగుస్తుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో మొత్తం 17,751 పంచాయితీలుండా అందులో 19 మినహాయించి(17 పంచాయితీలకు పదవీకాలం పూర్తికాలేదు, మరో 2 పంచాయితీలు కోర్టు కేసులున్నాయి), 12,732 గ్రామ పంచాయతీలు.. 1,13,170 వార్డుల్లో ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొని తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని

మిగతా 6లో

అంతే ఇంతే!



ఇప్పుడు ప్రభావం లేనట్టా...

జీడి కార్మికులకు చేయూత

వారిని అన్ని విధాలా అదుకుంటాం : వైఎస్ జగన్

- జీడి పల్పింగ్ కేంద్రాలకూ బాసట
- ఉద్దానం ప్రాంతంలో పాదయాత్ర
- అడుగడుగునా సమస్యల వెల్లువ
- ప్రభుత్వంపై ఫిర్యాదుల పరంపర
- కొత్తూరు మండలం ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్



శ్రీకాకులం, సూర్య బ్యూరో: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర 335 వ రోజు మంగళవారం శ్రీకాకుళం జిల్లా, పలాస నియోజకవర్గం వజ్రపు కొత్తూరు మండలంలోని దెప్పూరు శివారులోని శబిరం నుంచి ప్రారంభమై వంకులూరు క్రాస్, చిన్నవంకులూరు, అనకాపల్లి క్రాస్, రంగోయి క్రాస్, శ్రీరాంనగర్, బహాడపల్లి, నల్లబొడ్లూరు, గుజ్జులూరు, బి. జగన్నాథపురం మీదుగా నారాయణపురం వరకు కొనసాగింది. రంగోయి వద్ద పలాస మండలంలోకి అడుగుపెట్టిన జననేత, ఆ వెంటనే శ్రీరాంనగర్ వద్ద మందన మండలంలోకి ప్రవేశించారు. ఇక రోజంతా అదే మండలంలో పర్యటించిన ఆయన కొన్ని చోట్ల ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. సోమవారం సాయంత్రానికి 3574.1 కిమీ నడిచిన వైఎస్ జగన్ మంగళవారం మరో 10.9 కిమీ నడిచి, ఇప్పటి వరకు మొత్తం 3585 కిమీ పాదయాత్ర పూర్తి చేశారు. మంగళవారం ఉదయం దెప్పూరు శిబిరం వద్ద ప్రారంభమైన యాత్రకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన

మిగతా 6లో

యాత్ర మహోద్యమంగా మారింది

వాసిరెడ్డి పద్మ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర మహోద్యమంగా మారిందని ఆ పార్టీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్ర ఏపీ భవిష్యత్‌ను మార్చనుందని ధీమా వ్యక్తం చేశారు. ఏపీకి 2019 చారిత్రాత్మక సంవత్సరంగా మారనుందని, ప్రజలు స్వర్ణయుగంలోకి అడుగుపెట్టనున్నారని వ్యాఖ్యానించారు. సంవత్సరం పాటు అకుంఠిత దీక్షతో వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగించారని గుర్తుచేశారు. తిమ్మిని బమ్మి చేయడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆరితేరారని విమర్శించారు. ఫిరాయింపులను ప్రోత్సహించి ఎమ్మెల్యేలను అక్రమంగా పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులిచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఐటీ, సీబీఐ రాకూడదని చంద్రబాబు చెప్పడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చంద్రబాబు రోజురోజుకి దిగజారుతున్నారని పేర్కొన్నారు. అబద్ధాలతో అధికార పీఠమెక్కిన చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. వైఎస్ జగన్‌ను ఇబ్బంది పెట్టేందుకు చంద్రబాబు ఎంతటికైనా దిగజారుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్‌ను హత్య చేసేందుకు కూడా చంద్రబాబు యత్నించారని ఆరోపించారు. చంద్రబాబు జిమ్మిక్కులను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు బీజేపీతో విడిపోయినట్టు నటిస్తున్నారని విమర్శించారు. టీడీపీ కాంగ్రెస్‌తో జట్టు కట్టడం దిగజారుడు తనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. చంద్రబాబు ఇంట గెలవలేక బయట రాష్ట్రాల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కరువు తాండవిస్తుందని, వలసల పెరిగిపోతున్నాయని అన్నారు.

ప్రచార లోపంతోనే కూటమి ఓటమి

- ప్రజల్లోకి వెళ్లని కూటమి ఏజెండా..!
- పార్లమెంట్‌కు పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు
- కేసీఆర్ ఏపీలో ప్రచారం చేస్తే చంద్రబాబుకే లాభం
- కోదండరాం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః లోక్‌సభకు తాను పోటీ చేసే విషయమై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని, కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభకు వెళ్తున్నారన్న వార్త అవాస్తమని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. హైదరాబాద్‌లో కోదండరాం విలేకరులతో మాట్లాడారు. కూటమి అజెండాను డోర్ టు డోర్ ప్రచారం చేయటంలో తాము పూర్తిగా విఫలమయ్యామని తెలిపారు. మంచి అజెండాను రూపొందించుకున్నా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయామని చెప్పారు. ప్రచారాన్ని సమర్ధవంతంగా అమలు చేయలేకపోవటమే కూటమి ఓటమికి కారణమన్నారు. కేసీఆర్ ప్రచారాన్ని తట్టుకోవాలంటే ప్రచారానికి కనీసం 50 రోజులు కావాలని కూటమి నేతలకు తాను చెప్పినట్లు వెల్లడించారు. ప్రచారానికి మూడు వారాలు చాలని కాంగ్రెస్, టీడీపీ నాయకులు చెప్పారని అన్నారు.

హామీలుప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం...

మా హామీలు ప్రజలకు చేరవేయటంలో మేము విఫలమయ్యామని కోదండరాం అన్నారు. లోక్‌సభకు జరిగే ఎన్నికలు మరో విధంగా ఉంటాయని చెప్పారు. ఓటమి ద్వారా గుణపాఠం నేర్చుకోవటానికి తాము సిగ్గుపడటం లేదన్నారు. ఓటమితో మాపై మేం విశ్వాసాన్ని కోల్పోలేదన్నారు. గ్రామ , మండలస్థాయి నుంచి తెలంగాణ జన సమితిని బలోపేతం చేయటానికి ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. టీఆర్ఎస్‌కు, కూటమికి మధ్య ఓట్ల వ్యత్యాసం కేవలం 22 లక్షలేనని తెలిపారు. బీసీలకు కనీసం 25 శాతం పంచాయతీలను రిజర్వ్ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, గిట్టుబాటు ధర, నిరుద్యోగ సమస్య, జీఎస్టీ లాంటి అంశాలు జాతీయ రాజకీయాలను ప్రభావం చూపబోతున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల నిధుల అంశం కూడా జాతీయ స్థాయిలో కీలకం కానుందన్నారు.

ఫెడరల్ ఫ్రంట్‌కు అవకాశమేలేదు...

చరిత్రలో రెండు సార్లు మాత్రమే ఫెడరల్ ఫ్రంట్ సాధ్యమైందని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఫెడరల్ ఫ్రంట్‌కు అవకాశం లేదని అన్నారు. ఫెడరల్ ఫ్రంట్ ఎవరి కోసమో కేసీఆర్‌కే తెలియాలని వ్యాఖ్యానించారు. కూటమి ఓటమికి ఈవీఎంలే కారణమనేది సరైంది కాదన్నారు. కూటమి ఏర్పాటులోనే చాలా ఆలస్యం జరిగిందన్నారు. కేసీఆర్ ప్రచార శైలి మీకు తెలవదని కూటమి నేతలతో చెప్పినట్లు తెలియజేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదిహేను రోజుల ప్రచారం చాలు అన్నారు..కానీ కేసీఆర్ వ్యూహాలు దగ్గరుండి చూశాను కాబట్టే 15 రోజులు చాలవని చెప్పినట్లు తెలిపారు.

ఇద్దరి మధ్య ఏం ప్రేమ ఉందో...

కేసీఆర్, చంద్రబాబుకు మధ్య ఏం ప్రేమ ఉందో, రిటర్న్ గిఫ్టేం ఇస్తారో చూడాలని కోదండరాం చమత్కరించారు. కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ సక్సెస్ అవ్వదని, ఫెడరల్ ఫ్రంట్ రెండు కారణాల ద్వారా సక్సెస్ అయ్యే అవకాశముందన్నారు. ఒకటి దేశాన్ని ప్రభావితం చేసేలా ఒక రాష్ట్రం సమస్యలను లేవనెత్తాలి లేదా నాలుగైదు రాష్ట్రాలు కలిపి సమస్యలను లేవనెత్తాలని వ్యాఖ్యానించారు. కానీ కేసీఆర్ ఇంతవరకు ఆ ప్రధాన సమస్యను గుర్తించలేదన్నారు. కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ వెనక ఎవరున్నారో భవిష్యత్తులో తెలుస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఫెడరల్‌ఫ్రంట్‌కు అవకాశం లేదు. ఫెడరల్‌ఫ్రంట్ ఎవరి కోసమో కేసీఆర్‌కే తెలియాలి. కేసీఆర్ ఏపీలో ప్రచారం చేస్తే చంద్రబాబుకే లాభం. అని చెప్పారు.

ఇక మనవడితో ఆడుకో

బాబుకు విజయ సాయిరెడ్డి సూచన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి సీఎంగా ఇదే చివరి జనవరి 1 అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి జోస్యం చెప్పారు. 2014లో ఏపీ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఈ ఏడాది వెనక్కు తీసుకోబోతున్నారని, ఇక ఆయన తన మనవడితో ఆడుకోవచ్చని ట్వీట్ చేశారు. ఇంతకంటే చంద్రబాబు తెలుగు ప్రజలకు ఇవ్వగలిగింది ఏముంటుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇక మరో ట్వీట్‌లో హరికృష్ణ మృతదేహం సాక్షిగా చంద్రబాబు టీఆర్ఎస్‌తో పొత్తుకు ప్రయత్నించారనే మీమ్ పోస్ట్ చేశారు. మాదక ద్రవ్యాలను నియంత్రించడంలో చంద్రబాబు ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మండిపడ్డారు.

9న ముగియనున్న పాదయాత్ర



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఏపీ ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఈనెల 9న ముగియనుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో ప్రారంభమైన పాదయాత్ర జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో పూర్తికానుందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 134 నియోజవకర్గాల్లో 120 బహిరంగ సభలు, రెండువేలకుపైగా గ్రామాలు, 3500 కి.మీ.పైగా పాదయాత్ర సాగిందని వివరించారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2019 జనవరి 9వ తేది ఎంతో చారిత్రాత్మక రోజు. వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రఆ రోజు ముగియనుంది. పాదయాత్రకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 2 నుంచి సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్ర లక్ష్యాలను నియోజకవర్గ సమన్వయకర్తలు ప్రజలకు వివరిస్తారు. వైఎస్సార్ చనిపోయిన తరువాత జగన్ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గడిచిన పదేళ్లల్లో ఊహించని సమస్యలు, అక్రమ కేసులు, జైలు జీవితం, హత్యాయత్నం వరకు ఎన్నో కష్టాలను జగన్ చవిచూశారు. రాష్ట్ర విభజన తర్వాత మానవ తప్పిదాలు, అసమర్థత కారణంగా రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయింది. 2019 ఎంతో కీలకమైనది. అవినీతి పరుల పాలనకు చరమగీతం పాడి వైఎస్ జగన్ రాష్ట్రానికి సీఎం కానున్నారు" అని అన్నారు.

పంచాయతీ ఎన్నికలను నిలిపివేయాలి!



- హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఆర్ కృష్ణయ్య
- రాజ్యాంగ సవరణ చేయాలని ప్రధానితో పాటు అన్ని పార్టీల నేతలకు లేఖ
- బీసీ రిజర్వేషన్ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయమై హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. పంచాయతీ ఎన్నికలను నిలిపివేయాలని కోరుతూ జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ర్యాగ కృష్ణయ్య మంగళవారం హైకోర్టులో హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్‌ను ప్రభుత్వం 34 శాతం నుంచి 22శాతానికి తగ్గించిందని, ఈ నేపథ్యంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల మూడో తేదీన (గురువారం) తెలంగాణ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నేపథ్యంలో బీసీలకు రిజర్వేషన్ అంశంపై కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు.

నోటిఫికేషన్ జారీ చేయడం ధారుణం

పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడంపై బీసీలు ఆందోళనలు చేస్తుండగా... ఈ అంశంపై న్యాయస్థానాల్లో కేసులు దాఖలు అయినా ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం ధారుణమని కృష్ణయ్య అన్నారు. రాజ్యాంగ సవరణ చేయాలని పీఎంపై ఒత్తిడి తీసుకొస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం ఆగమేఘాలపై బీసీలకు అన్యాయం చేసే విధంగా నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన ఆరోపించారు. తమకు జరుగుతున్న అన్యాయంపై బీసీలు ఒక్కటి కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పీఎంతో పాటు అన్నిపార్టీల నేతలకు లేఖలు....

పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు జనాభాప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా రాజ్యాంగ సవరణ చేసి, రాజ్యాంగబద్దత కల్పించాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు 36రాజకీయ పార్టీలకు లేఖలు రాశారు. పంచాయత్ రాజ్, స్థానిక సంస్థల ఎన్నికల లో బి.సి రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించాలని లేఖలో కోరారు. తెలంగాణాలో బీసీలకు అన్యాం చేసే విధంగా ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్లు తగ్గించారని బీసీలు నష్టపోకుండా వెంటనే పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని ప్రధానమంత్రి కి 36 రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. లేఖలో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి..

పంచాయత్ రాజ్– స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి రిజర్వేషన్ల అమలు కు సుప్రీంకోర్టు– హైకోర్టు పదే, పదే అడ్డు తగులుతూ రిజర్వేషన్లను తగ్గిస్తున్నారు. పైగా కోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతం కు తగ్గిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్సు జారి చేసింది. దీని మూలంగా ఈ బి.సి కులాలకు చారిత్రక అన్యాయం జరుగుతుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టి జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లు పెట్టాలని కోరారు. పార్లమెంట్ లో 36 రాజకీయ పార్టీలకు ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్, టీఆర్ఎస్,టీడీపీ,వైఎస్ఆర్‌సీపీ , జనతాదళ్, సమాజ్ వాది పార్టీ, బీఎస్పీ,తృణముల్ – కాంగ్రెస్, అన్నా డీఎంకె, ఆర్‌జెడీ, డీఎంకే, నేషనలిస్టు కాంగ్రెస్, పీఎంకే, సీపీఐ, సీపీఎం,బిజు జనతాదళ్, మజ్లీస్ పార్టీలతో సహా 36 రాజకీయ పార్టీలకు లేఖలు రాశారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం బి.సి. రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గుతాయి, ఒకవైపు బి.సి. రిజర్వేషన్లు జనాభా ప్రకారం 34 శాతం నుంచి 56 శాతంకు పెంచాలని బి.సి.లు డిమాండ్ చేస్తూటే కోర్టులు ప్రభుత్వాలు 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గిచడం న్యాయం కాదు. 1993 లో 73 74 రాజ్యాంగ సవరణ చేసినపుడు మహిళలకు జనాభా రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగాన్ని సవరించారు. కాని బి.సి రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాల స్వేచ్ఛకు వదిలిపెట్టారు. బి సి రిజర్వేషన్ల కు రాజ్యాంగ బద్దత లేకపోవడంతో హైకోర్టు లు సుప్రీంకోర్టు లు పదే,పదే జోక్యం చేసుకొని బి.సి రిజర్వేషన్లు ఎత్తి వేసే కుట్రలు చేస్తున్నారు. అందుకే బి.సి రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్దత కల్పించాలని వారు కోరారు. మనది ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి కులం ప్రతి సామాజిక వర్గానికి వారి, వారి జనాభాప్రకారం రిజర్వేషన్లు కల్పిచాలి, కాని ఈ రాజకీయ పార్టిలు ప్రభుత్వాలు, కోర్టులు బి.సి. లకు అన్యాయం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తేచ్చి రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టి బి.సి.లకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పిచాలి,

సుప్రీంకోర్టు 2010 లో మరియు 2018 లో బి.సి రిజర్వేషన్లు తగ్గించాలని తీర్పు చెప్పినందున దీనిని అధిగమించడానికి శాశ్వత పరిష్కారం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సుప్రీంకోర్టు – హైకోర్టు ప్రతి సందర్భంలో బి.సి ల విద్యా, ఉద్యోగ , రాజకీయ రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నాయి. బి.సి రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్దత లేనందువలననే కోర్టులు పదే, పదే జోక్యం చేసుకుంటున్నాయి. అందుకు గాను ప్రధానమంత్రి జోక్యం చేసుకుకొని పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టి బి.సి లకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

50 శాతం సీలింగ్ విద్య, ఉద్యోగాలకే పరిమితం. రాజకీయ రిజర్వేషన్ల కు ఇది వర్తించదు . విద్యా, ఉద్యోగాలలో, మెరిట్ ప్రతిభ దెబ్బతినరాదనే కారణంతో 50 శాతం సీలింగ్ విధించడంలో శాస్త్రీయమైన, హేతుబద్ధమైన కారణం ఉంది. శాస్త్రవేత్తలు పరిపాలకులలో సమర్దత తొగ్గోద్దనే లక్ష్యం ఉంది. కాని రాజకీయ రిజర్వేషన్లకు సీలింగ్ విధించడంతో ఎలాంటి హేతుబద్ధమైన కారణం లేదు. రాజకీయాలలో ఎలాంటి మెరిట్ లేదా సంఘ సేవ లేదా ప్రజల కోసం త్యాగాలు చేయడం లాంటి పారామీటర్స్ చూసి టికెట్లు ఇవ్వడం లేదు. కేవలం డబ్బులు వెదజల్లే పారిశ్రామిక వేత్తలు, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ వారికీ, అలాగే ధనవంతులు సంపన్నులకు ఇచ్చి గెలుపును ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఇలాంటి కలుషిత రాజకీయ వాతావరణంలో 50 శాతం సీలింగ్ పెట్టడంలో ఏమైనా ప్రజాస్వామ్య నీతి ఉందా ? ఏమైనా శాస్త్రీయత హేతుబద్దత యుందా ?

స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పెట్టిన తరువాత బి.సి లలో మహిళల నాయకత్వం పెరిగింది. బలహీన వర్గాలలో సామాజిక,రాజకీయ చైతన్యం పెరిగింది. అలాగే పేద ప్రజల వేష, భాష సంస్కృతిలో మార్పు వచ్చింది. ఈ దశలో రిజర్వేషన్ తగ్గిస్తే ప్రగతి, పురోగతి తగ్గుతుంది.

ఈ సామాజిక మార్పుకు అంగీకరించని వ్యతిరేకులు ఎత్తి వేయటానికి కుట్రలు చేస్తున్నారు. కావున ప్రధానమంత్రి జోక్యం చేసుకొని బి.సి లకు రావాల్సిన వాటా వారికి ఇవ్వాలని లేఖలో కృష్ణయ్య కోరారు. లేని పక్షంలో బి.సిలు తిరుగబడుతారని కృష్ణయ్య హెచ్చరించారు.

కొత్త సంవత్సరంలో ఏపీకి ఉజ్వల భవిష్యత్తు ఉండాలి



విజయవాడ,సూర్యబ్యూరో: 2019 ఎన్నికల ప్రచారానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ప్రజల్లోకి వెళ్లి కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అవినీతి రహిత పాలన కోసం కృషి చేయాలన్నారు. ఏపీకి బంగారు భవిష్యత్తు కోసం జనసేన పని చేస్తోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని విజయవాడ నుంచే ప్రారంభిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. కొత్త సంవత్సరంలో ఏపీకి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఇందులో జనసేన కీలకపాత్ర పోషించాలని చెప్పారు. అందరం కష్టపడి పనిచేసి, జనసేనను గెలిపించుకుందామని తెలిపారు. ఇది వాస్తవ రూపం దాల్చాలని కోరుకుంటున్నానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఏపీలోని అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తామని ఇప్పటికే పవన్ కళ్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

హైకోర్టు ఏర్పాటుతో న్యాయవ్యవస్థ మరింత పటిష్టం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేసిన వారందరికీ టీఆర్ ఎంపీ వినోద్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు కావడంతో సీఎం కేసీఆర్ తో పాటు రాష్ట్ర ప్రజలు సంతోషపడుతున్న రోజు ఇది అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సాధన స్ఫూర్తితో పోరాడి, రాష్ట్రానికి హైకోర్టును కూడా సాధించుకున్నామని చెప్పారు. పార్లమెంట్ లోపల, వెలుపల తాము చేసిన పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. హైకోర్టు ఏర్పాటుతో తెలంగాణలో న్యాయవ్యవస్థ మరింత పటిష్టం కానుందని చెప్పారు. ప్రజలకు సత్వరం న్యాయం జరిగేలా కిందిస్థాయిలో సైతం జిల్లా అనుబంధ కోర్టులు ఏర్పాటు కానున్నాయని వినోద్ తెలిపారు.

పంచాయితీ ఎన్నికల్లో ఖర్చు తట్టుకోగలమా..?

- డైలమాలో ప్రధాన పార్టీల గ్రామస్థాయి నేతలు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఎరులైపారిన డబ్బు, మద్యం
- పంచాయితీ ఎన్నికల్లోను అదేస్థాయి ఖర్చు తప్పదేమో?
- ఖర్చు అంటే జంకుతోన్న గ్రామస్థాయి నేతలు
- పంచాయతీ ఎన్నికల్లో పోటీకి విముఖత



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గ్రామాల్లో ప్రచారం మొదలుకుని అన్ని కార్యకలాపాలు స్థానిక నేతలను ముందుపెట్టుకుని ఖర్చు చేశాయి. డబ్బు పంపిణీ, మద్యం సరఫరాంత స్థానిక నాయకుల ఆధ్వర్యంలోనే కొనసాగిందన్నది బహిరంగ రహస్యం.

రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల ఖర్చు కోట్లలోనే ఉందనేది నిర్వివాదాంశమే. ప్రధాన పార్టీలకు దీటుగా ఇతర పక్షాలు కూడా దాదాపు అంతేస్థాయిలో ఖర్చు చేశాయన్న వాదనలున్నాయి. నామినేషన్ మొదలుకుని, పోలింగ్ వరకు ప్రచార ఖర్చు, నాయకులు, కార్యకర్తలకు భోజనాలు, మద్యం వంటివి వాటికి పరిమితమన్నది లేకుండా అసెంబ్లీ అభ్యర్థులు ఖర్చు చేశారు. కులసంఘాలకు, యువజన సంఘాలకు చేయూత పేరుతో ఆకర్షణీయమైన బహుమతులతో పాటు కొంత నగదును కూడా ఇచ్చినట్లు సమాచారం.ఇలా ప్రతి సందర్భంలోను డబ్బును పెట్టుబడిగా పెట్టి రాజకీయం చేసిన నాయకులకు, ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికలంటే వణుకుపుట్టే పరిస్థితికి నెలకొంది.

ఎన్నికల షెడ్యూల్ విడుదల

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. జనవరి 21న మొదటి విడత, 25న రెండోవ విడత, 30న మూడో విడత ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో మొత్తం 4480 గ్రామ పంచాయతీలు, 3,983 వార్డులు, రెండో దశలో 4137 గ్రామ పంచాయతీలు, 36,620 వార్డులు, మూడో దశలో 4115 గ్రామ పంచాయతీలతో పాటు 36, 718 వార్డుల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత ఎన్నికల ప్రక్రియ జనవరి 6 నుంచి 21 వరకు, రెండో విడత ప్రక్రియ జనవరి 11 నుంచి 25 వరకు, మూడో విడత జనవరి 16 నుంచి 30 వరకు జరుగనుంది. అన్ని పంచాయతీలు, వార్డుల్లో బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరగనున్నాయి. బ్యాలెట్ పేపర్లలోనే నోటా గుర్తు ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ నిర్వహించి, ఫలితాలను ప్రకటించనున్నారు. మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లో రానుంది.

దీంతో సీఎం అఫీషియల్ టూర్లు, రివ్యూలను రద్దు చేసినట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.

రిజర్వేషన్లు ఖరారు

పంచాయతీ వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ తరుణంలో పంచాయతీ ఎన్నికలంటేనే నాయకులు జంకుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామాల వారీగా వరదలా పారిన డబ్బు, మద్యం లెక్కలు చూసుకున్న పలువురు నేతలు ఈ రాజకీయం అవసరమా? అంత ఖర్చు భరించగలమా? అన్న సందిగ్ధం లో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పంచాయతీ పోరుకు సై అన్న వారు కూడా, ప్రస్తుతం తటపటాయిస్తుండటంతో రాజకీయ పక్షాలకు పంచాయతీ పోరునుఎలా గట్టెక్కించాలన్న డైలమాలో పడ్డాయి. గ్రామాల్లో పట్టున్నవారు కూడా ఈ సారి పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని ఆయా రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల్లో కూడా అసెంబ్లీ ఎన్నికల సమయంలోని ఖర్చులు రిపీట్ అవుతాయనే ఉద్దేశంతో గ్రామాల్లో ఇంతో, అంతో పట్టు నేతలు సైతం పోరుకు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో జనాన్ని ఓట్లు అడగాలంటేనే నాయకులకు భయపడే పరిస్థితి నెలకొంది. అన్నా ఓటు అని ఎవరినైన అడిగితే, తమకేంటీ? అని ప్రశ్నించే పరిస్థితి నెలకొనడంతో, నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యంతో ఓటర్లను ఆకట్టుకున్న వారు పంచాయతీ ఎన్నికలకొచ్చేసరికి, అప్పుడు తప్పు చేశామని, ఇప్పుడు తాము అనుభవించాల్సిన పరిస్థితి నెలకొంటుందని వాపోతున్నారు.

రూ. 10 లక్షల ఖర్చు తప్పదెమో?!

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచు స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు చిన్న, పెద్ద పంచాయతీ అన్న తేడా లేకుండా కనీసం రూ. 10 లక్షలు వరకు ఖర్చు చేయాల్సి ఉం టుందని 2013 నాటి ఎన్నికలు గుర్తు చేస్తున్నాయి. కుల బలం ఎక్కువగా ఉన్న చోట ఖర్చు కొంత తగ్గినా మిగిలిన పంచాయతీల్లో ఈ మాత్రం ఖర్చు తప్పదేమో! ప్రస్తుతం చిన్న గ్రామాలు కూడా పంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. ఈ సారి సర్పంచులకు కల సి వచ్చే అంశం ఏదైనా ఉందా అంటే, అది కొత్త పంచాయతీ రాజ్ చట్టం –2018 ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తుండటం, రెండు దఫాలు ఒకే రిజర్వేషన్‌లను అమలు చేస్తుండటంతో చిన్న పంచాయతీల్లో పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి కనబర్చుతున్నట్లు తెలుస్తోంది. చిన్న పంచాయతీల్లో రూ.5లక్షల్లోపు ఖర్చుతో బయట పడవచ్చనే నమ్మకంతోనే ముందు కొస్తున్నారు.



రాజ్‌భవన్‌లో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

ప్రజా దర్బార్ నిర్వహించిన నరసింహన్



హైదరాబాద్: నూతన సంవత్సరం సందర్భంగా సాధారణ ప్రజలకు అందు బాటులో ఉండాలనే ఉద్దేశంతో గవర్నర్ నరసింహన్ రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖల తో పాటు, పెద్ద ఎత్తున సామా న్య ప్రజలు హాజర య్యారు. ఈ సందర్భంగా తెలంగాణ హోం మంత్రి మహమూద్ అలీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా, అసెం బ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు, హైదరా బాద్ సీపీ అంజన్ కుమార్, ఏసీబీ డీజీ పూర్ణచందర్‌రావులతో పాటు పలువురు ప్రముఖులు గవర్నర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సామాన్య జనంతో కిటకిట..

కొత్త సంవత్సరంనాడు రాజ్‌భవన్ ప్రముఖులతో పాటు సామాన్యజనంతో కిటకిటలాడింది. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు గవర్నర్‌తో ఫొటోలు దిగారు. సామాన్యులు, యువతి యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి గవర్నర్ దంపతులకు న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది అందరి రాష్ట్రం అని.. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన మిగిలే ఉందని.. దానిపై వర్కవుట్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అందరికి మంచి జరగాలని అకాంక్షించారు.



1919లో హైకోర్టు ఏర్పాటు...2019లో విభజన

ఇది తెలంగాణ హైకోర్టు భవన చరిత్ర

హైదరాబాద్, మేజర్‌న్యూస్ :నిజాంరాజు 1919లో ఏర్పాటుచేసిన హైకోర్టు, వందేళ్లు పూర్తయిన తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులుగా విడిపోయింది. మూసీనదికి దక్షిణం వైపు ఠీవీగా కనిపించే ఈ అరుదైన, అందమైన భవనాన్ని సారాసెనిక్ శైలిలో నిర్మించారు. నవాబ్‌ఖాన్ బహదూర్ మీర్జా అక్బర్‌బేగ్ ఈ భవనా నికి చీఫ్ ఇంజినీర్‌గా వ్యవహరించారు. 1915 ఏప్రిల్ 15న ప్రారంభమైన భవన నిర్మాణం, 1919 మార్చి 31న పూర్తయింది. 1920 ఏప్రిల్ 20నాడు అప్పటి ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ ప్రారంభించారు. అప్పట్లో దానిని నిజాం స్టేట్ హైకోర్టుగా పిలిచేవారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన ముగిసిన తర్వాత ఇది హైకోర్ట్ ఆఫ్ హైదరాబాద్‌గా రూపాంతరం చెందింది. అనంతరం రాష్ట్రాలపునర్విభజన చట్టం 1956 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా మారింది. 2014లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత హైకోర్ట్ ఆఫ్ జ్యుడికేచర్ ఎట్ హైదారాబాద్ ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ, అండ్ ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా మారింది. 2019 జనవరి ఒకటి నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేకంగా హైకోర్టులు ఏర్పడటంతో ప్రస్తుత ఉమ్మడి హైకోర్టు భవనం హైకోర్ట్ ఆఫ్ తెలంగాణగా మారింది. ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత నిజాం నిర్మించిన హైకోర్టు భవనం మళ్లీ తెలంగాణ హైకోర్టుగా మారడం విశేషం. అది కూడా సరిగ్గా వందేళ్ల క్రితం తెలంగాణలో అద్భుతంగా నిర్మించిన భవనంలో ఏర్పడిన హైకోర్టు, పలుమార్లు పేర్లు మార్చుకుని, ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుగా అదే భవనంలో పురుడుపోసుకోవడం గమనార్హం.

మళ్ళీ వచ్చేది మేమే!



నన్ను ఎంత తిట్టినా పడతా.. జవాన్లను గౌరవించాలి

• మహాకూటమి ప్రయోగం విఫలం • తెలంగాణలోనే తొలి దెబ్బ రుచిచూసింది • డీ మానిటైజేషన్ హఠాన్నిర్ణయం కాదు • ఉర్జిత్ నిష్క్రమణలో రాజకీయ వత్తిళ్ళు లేవు • ఆర్నెల్ల క్రితమే దీనిపై లేఖ రాశారు • సర్జికల్ స్ట్రైక్స్‌పై రాజకీయం తగదు • కేసీఆర్ కూటమి గురించి తెలియదు • వ్యవస్థల్ని బలహీనపరిచిందే కాంగ్రెస్ • రాఫెల్ డీల్‌పై రాయి విసిరి పారిపోయింది • రైతుల్ని ఆర్థికంగా పరిపుష్టం చేయడమే ధ్యేయం • న్యాయ ప్రక్రియ తరవాతే అయోధ్యపై ఆర్డినెన్స్ • నల్లధనం ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసింది • అన్ని పార్టీల ఆమోదంతోనే జిఎస్టీ అమలు • కాంగ్రెస్ సంస్కృతి ముక్త భారత్ అని మాత్రమే అన్నా • విమర్శకులకు కృతజ్ఞతలు • వ్యతిరేకత కారణంగానే 3 రాష్ట్రాల్లో ఓటమి • ఓ టీవీ చానెల్ ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోడీ



వారసత్వం, అవినీతి కాంగ్రెస్ పార్టీలో నరనరాన జీర్ణించుకుపోయిన సంస్కృతని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మండిపడ్డారు. మొదటి కుటుంబం అని చెప్పుకునే పార్టీ నేతలు బెయిలుపై బయట తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఓ హిందీ టెలివిజన్ చానెల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మోడీ వివిధ అంశాలపై తన అభిప్రాయాలను కుండబద్దలుకొట్టినట్లు చెప్పారు.

కాంగ్రెస్ గురించి అలా అన్లేదు

కాంగ్రెస్ ముక్త భారత్ అని తానెప్పుడూ అనలేదని మోడీ స్పష్టంచేశారు. కాంగ్రెస్ సంస్కృతి ముక్త భారత్ కావాలని మాత్రమే తాను చెప్పానని పేర్కొన్నారు. తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్న వారికి కృతజ్ఞతలు చెప్పారాయన.

వ్యవస్థల్ని బలహీనపరిచింది కాంగ్రెస్!

దేశంలో వ్యవస్థల్ని సర్వనాశనం చేసిందీ, బలహీనపరిచిందీ కాంగ్రెస్ పార్టీనే మండిపడ్డారు. బీజేపీ వ్యవస్థల్ని బలహీనపరిచిందనడం సరికాదన్నారు. ఆ మాటకొస్తే కాంగ్రెస్ ఏ వ్యవస్థను గౌరవించిందీ అని నిలదీశారు.

రాఫెల్‌పై రాయి విసిరి పారిపోయింది

రాఫెల్ ఒప్పందంపై కాంగ్రెస్ రాయి విసిరి పారిపోయింది. ఒప్పందంలో ఎక్కడ అవినీతి జరిగిందో చెప్పలేదు. రాఫెల్ ఒప్పందం అంశంపై పార్లమెంటులో జరిగిన చర్చకు నేను బదులిచ్చాను. అందులో ఎవరికీ లబ్ధి జరిగేలా నిర్ణయం తీసుకోలేదన్నారు మోడీ.

మోడీ మ్యాజిక్ లేదు

ఎన్నికల్లోనే కాదు ఏ అంశంలోనూ మోడీ మ్యా జిక్ అనేది ఉండదని ప్రధాని తెలిపారు. దాని స్థానంలో ప్రజల విశ్వాస మే ఉంటుందనీ, కనిపిస్తు ందనీ చెప్పారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో మహా కూటమికీ, ప్రజలకూ మధ్యే పోటీ ఉంటుందన్నారు.

వ్యతిరేకత వల్లే ఓటమి

రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో తాము వ్యతిరేకత వల్లే ఓడిపోయామని తెలిపారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉండడం వల్లే ఈ వ్యతిరేకత ప్రోది అయ్యిందన్నారు. తెలంగాణ, మిజోరాం రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోనే లేదనీ, ఆ రాష్ట్రాల్లో గెలుస్తామని తాము ఎన్నడూ చెప్పలేదని తెలిపారు.

అది ఆకస్మిక నిర్ణయం కాదు



ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకే నోట్ల రద్దు నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రధాని చెప్పారు. అది ఆకస్మికంగా తీసుకున్న నిర్ణయం కాదన్నారు. నల్లధనానికి సంబంధించిన వార్తలు గతంలో బాగా వినిపించేవి. ఇప్పుడు వినిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. నల్లధనం గతంలో ఆర్థిక వ్యవస్థను బాగా దెబ్బతీసింది. జి-20 లాంటి అంతర్జాతీయ వేదికలపై సైతం నేను నల్ల ధనం గురించి మాట్లాడానని చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా పని చేసిన ఉర్జిత్ పటేల్ రాజీనామా చేయడం వెనుక రాజకీయ వత్తిళ్ళు లేవని స్పష్టంచేశారు. తాను ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటానని అంతకు ఆరేడు నెలల ముందే తమకు లిఖితపూర్వకంగా తెలిపారని మోడీ చెప్పారు. దేశంలో అవినీతి లేదు కాబట్టే, దొంగలు దేశం విడిచి పారిపోతున్నారని తెలిపారు. మోసం చేసి పారిపోయిన వారిని తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవినీతిపరుల విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని వెల్లడించారు. గత ప్రభుత్వాలే కొనసాగి ఉంటే అవినీతి-అక్రమాలు అలాగే కొనసాగేవన్నారు.

బూత్ స్థాయి నుంచి బలోపేతం

భారతీయ జనతా పార్టీని దేశంలో బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తున్నట్లు ప్రధాని చెప్పారు. తమది ప్రపంచం లోనే అతి పెద్ద రాజకీయ పార్టీ అని గర్వంగా ప్రకటించారు. విస్తృతమైన క్యాడర్ తమ పార్టీ ప్రత్యేకతన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలు పార్టీ పురోగతికి అనునిత్యం కృషిచేస్తారన్నారు. పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోందని తెలిపారు.

సర్జికల్ స్ట్రైక్స్ పైనా రాజకీయం

దేశ సమగ్రతను కాపాడేందుకు ఉద్దేశించిన సర్జికల్ స్ట్రైక్స్ పైనా ప్రతిపక్షాలు అనుమానం వ్యక్తంచేయడం విచారకరమని ప్రధాని విమర్శించారు. రాజకీయంగా నాకు ఏమైనా పరవాలేదు.. సైనికుల భద్రతే తన ప్రాధాన్యమని స్పష్టచేశారు. అందుకే రెండు సార్లు దాడులు ఎప్పుడు చేయాలనే అంశంపై తేదీలను మార్చామన్నారు. అదే సమయంలో ఆపరేషన్ పూర్తయినా.. కాకపోయినా సూర్యోదయం లోపు భారత భూభాగంలోకి తిరిగొచ్చేయాలని తాను ఆదేశించానని వివరించారు. సర్జికల్ స్ట్రైక్స్ (మెరుపు దాడులు) నిర్ణయం ఎంత సాహసోపేతమైనదో.. అంతే స్థాయిలో ప్రమాదకరమైనది చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్‌కు సంబంధించిన వివరాలను సైనికాధికారులే వెల్లడంచారన్నారు. దీనిపై రాజకీయం చేయడం సరికాదన్నారు. ఎవరిని ఈ దాడులకు పంపాలో వారే నిర్ణయించారని తెలిపారు. ఎంపిక నుంచి అన్ని అంశాలనూ వారే పర్యవేక్షించారన్నారు. ఈ విషయంలో నన్ను ఎంత తిట్టినా బాధపడనూ, అభ్యంతరం కూడా లేదు. కానీ మెరుపు దాడులలో పాల్గొన్న జవాన్లను గౌరవించడం అందరి బాధ్యతని స్పష్టంచేశారు.

రైతుల ఆర్థిక పరిపుష్టే ధ్యేయం

రైతులు ఆర్థికంగా పరిపుష్ఠిని సాధించ డమే తమ ధ్యేయమని ప్రధాని వెల్లడి ంచారు. రైతులకు రుణ మాఫీ అంశాన్ని ప్రస్తావి స్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రుణ మాఫీ వల్ల రైతుల జీవితాలు మారితే అది చేయడం సమంజసమేనన్నారు. దేవీలాల్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ



చేసింది? ఏం జరిగింది? ఆ తరవాత రైతులెవరూ అప్పులు చేయలేదా? ఎన్నిసార్లు రుణ మాఫీ చేసినా రైతుల జీవితాలు మెరుగవడం లేదు. అసలు రైతులు ఎందుకు అప్పు చేయాలి? వారు అప్పు చేయకుండా బలోపేతం చేయడం మేలు కదా అని ఆయన ప్రశ్నించారు.

పార్టీల ఆమోదంతోనే జిఎస్టీ

అన్ని పార్టీల ఆమోదంతోనే తమ ప్రభుత్వం గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జిఎస్టీ)ను అమలుచేసిందని ప్రధాన మంత్రి గుర్తుచేశారు. జిఎస్ టి కౌన్సిల్‌లో కాంగ్రెస్ ముఖ్య మంత్రులు కూడా ఉన్నారని చెప్పారు. ఒకవేళ అందులో తప్పులుంటే వారిది కూడా బాధ్యత ఉంటుంది కదా అని ప్రశ్నించారు. జిఎస్టిని కాంగ్రెస్ అధ్యక్షుడు గబ్బర్ సింగ్ టాక్స్ అని పిలుసు_్తన్నారు.. బహుశా అది ఆయన ఆలోచనా విధానమై ఉండ వచ్చని చమత్కరించారు మోడీ. జిఎస్టీ నిర్ణయం వల్ల చిరు వ్యాపారులు ఇబ్బంది పడిన మాట వాస్తవమేనని చెప్పారు. పెద్ద నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఇలాంటివి తప్పవని అభిప్రాయపడ్డారు. వీటిని అధిగమిస్తూ ముందడుగు వేస్తున్నామని తెలిపారు. జిఎస్టీకి ముందు 30 నుంచి 40శాతం వరకూ పన్నులుండేన్నారు.

ఇప్పుడా భారం వినియోగదారులకు తగ్గిందన్నారు. జిఎస్టీని మరింత సరళీ కరించేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు ప్రధాని. మధ్య తరగతి ప్రజలు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారప డకూడదన్నదే తన అభిమతమని పేర్కొన్నారు. గతంలో 18శాతం ఉన్న ద్రవ్యోల్బణం ఇప్పుడు 3శాతానికి తగ్గిందని చెప్పారు.

ఎవరిపైనా వ్యక్తిగత కక్ష లేదు

తనకు ఎవరిపైనా వ్యక్తిగత కక్ష లేదని మోడీ స్పష్టం చేశారు. భారత దేశం ఏ రంగంలో చూసినా అభివృద్ధి పథంలో ఉందని చెప్పారు. అన్ని గ్రామాలకూ విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించామన్నారు. మధ్య తరగతి ప్రజల కోసం ముద్ర యోజన, స్టార్టప్, ఉడాన్ యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టామని చెప్పారు. ఎల్ఇడి బల్బులతో కరెంటు బిల్లుల మొత్తం తగ్గిందనీ, ఇది పేద, మధ్య తరగతి వర్గాలకు ఊరట నిచ్చిందనీ తెలిపారు. దేశంలో ధరలు దిగొచ్చేలా చేసిన ప్రభుత్వం తమదేనని చెప్పారు. మైనారిటీ మహిళల కష్టాలు తీర్చేందుకే ట్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ బిల్లు తెచ్చామన్నారు. పాకిస్థాన్ సహా అనేక దేశాలు దీనిని నిషేధించిన విషయాన్ని గుర్తుచేశారు.

కేసీఆర్ కూటమి నా దృష్టికి రాలేదు

తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఫెడరల్ ఫ్రంట్ పేరుతో కూటమిని ఏర్పాటుచేస్తానంటున్న విషయం తనకు తెలియదని ప్రధాని చెప్పారు. అసలు దాని గురించి ఆలోచించలేదు. ఆ విషయమే నా దృష్టికి రాలేదని తెలిపారు.





తెలంగాణలో చంద్రబాబు ఘోర పరాజయం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఘోర పరాజయాన్ని చవిచూ శారన్నారు. తెలంగాణ లోనే మహా కూ టమికి ఎదురుదెబ్బ తగిలింది. మోడీని గద్దె దింపడమే లక్ష్యంగా మహాకూ టమి ఏర్పాటుచేశారన్నారు. అయితే కూటమి సత్తా ఏమి టో తేలిపోయిందని ఎద్దేవా చేశారు. కూటమిలోని భాగ స్వాములను కాంగ్రెస్ గుర్తించదన్నారు.

వచ్చే ఎన్నికల్లో అజెండాను ప్రజలే నిర్ణయిస్తారని మోడీ చెప్పారు. ఎన్డీఏతో ఏఏ పార్టీలు కలిసి నడుస్తాయో చెప్పలేనని ప్రధాన మంత్రి తెలిపారు.

వైద్య ఆరోగ్యసేవలను సమీక్షించిన హరీష్‌రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రభుత్వ వైద్య కళాశాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై మాజీ మంత్రి, సిద్ధిపేట టీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రికి సంబంధించిన అకౌంట్స్ విషయంలో జవాబుదారీతనంతో పని చేయాలని ప్రభుత్వ సిబ్బందికి సూచించారు. పాత ఎంసీహెచ్‌ని వైద్య కళాశాల ఆధీనంలోకి తీసుకుని వినియోగించుకోవాలన్నారు. రేడియాలజిస్టులు 24 గంటలూ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయడంలో వైద్యులు నిర్లక్ష్యంగా ఉండటం, సమయానికి వైద్యులు అందుబాటులో ఉండకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్ సేవలు, కళాశాల విద్యార్థుల బస్, డెంటల్ సిబ్బందికి వాహనాలు తొందరలోనే అందుబాటులోకి తీసుకురావాలని డీఎంఈని ఫోన్‌లో ఆదేశించారు. అందుకు అవసరమైన నిధులు ఆసుపత్రి అభివృద్ధి నిధి నుంచి సమకూర్చుకోవాలని సూచించారు. అలాగే పక్షవాతం బారిన పడిన రోగులకు సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భారత రైల్వే చైర్మన్‌గా వినోద్‌కుమార్ యాదవ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత రైల్వే బోర్డు చైర్మన్‌గా, భారత ప్రభుత్వ ఎక్స్‌అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా దక్షిణమధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఉన్నతస్థాయి నియామకాల మంత్రివర్గ కమిటీ సోమవారం ఆయన నియామకాన్ని ఆమోదించింది. ప్రస్తుత చైర్మన్ అశ్వనీ లోహానీ తర్వాత వినోద్ కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. 1982 లో రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా వినోద్‌కు మార్ ప్రస్థానం ప్రారంభమైంది. రైల్వేతో పాటు భారత ప్రభుత్వ పరిశ్రమల శాఖ, రైల్ వికాస్ నిగమ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో పనిచేశారు. 201718లో దక్షిణమధ్య రైల్వే రూ.13,673 కోట్ల రికార్డు ఆదాయం సాధించడంలో ఆయన కృషి విశేషమైంది. 2018లో ఆరు ఎక్స్‌అఫీషియో అవార్డులు, ప్రతిష్టాత్మక పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పురస్కారం కూడా దక్షిణమధ్య రైల్వే అందుకుంది.

వేల కోట్ల అవినీతికి శ్వేతపత్రాలేవి?

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ,ఎమ్మెల్సీ సోమువీర్రాజు



విజయనగరం ,సూర్యబ్యూరో: రోజూ శ్వేతపత్రాలు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న వేల కోట్ల అవినీతిపై ఎందుకు ఇవ్వడం లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు ప్రశ్నించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోని అవినీతి పనులను ఎండగట్టారు. కేంద్రం ఇస్తున్న వేల కోట్ల నిధులను తండ్రీ కొడుకులు కలిసి దోచుకుంటున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్రం ఇంతవరకు రూ.16 వేల కోట్లను రాష్ట్రానికి విడుదల చేస్తే యంత్రాలతో మట్టిని తీసి నిధులను దోచుకున్నారని విమర్శించారు. నిజంగా ఆ నిధులు సద్వినియోగం చేస్తే వర్షపు నీళ్లతో చెరువులు కళకళలాడేవని కరువు జాడలు కనిపించేవి కావని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి ఏటా రూ.30 వేల కోట్ల వంతున నాలుగేళ్లలో రూ.120 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తే మధ్యాహ్న భోజనానికి కనీసం గుడ్డు పెట్టే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని, ఆ నిధులను దోచుకున్నారని ఆరోపించారు. పాఠశాల విద్యార్థులకు ఇచ్చే యూనిఫాం నిధుల్లోనూ రాష్ట్రస్థాయి కాంట్రాక్ట్ ద్వారా దోచుకుంటున్నారని ఆరోపించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

భర్తల నుంచి విడాకులు తీసుకున్న యువతులు ఒక్కటయ్యారు!

న్యూఢిల్లీ: ఉత్తర్రపదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌కు చెందిన ఇద్దరు యువతులు కాలేజ్ సమయంలో ప్రేమలో పడ్డారు. విషయం ఇరువురి ఇళ్లలో తెలియడంతో చదువు మాన్పించి ఇద్దరికీ వేర్వేరుగా పెళ్లిళ్లు చేశారు. అయినా ఇద్దరూ తమ ప్రేమను మరువలేకపోయారు. దీంతో తమ భర్తలకు విడాకులిచ్చి శనివారం గుడిలో న్యాయవాది సమక్షంలో ఒక్కటయ్యారు. కానీ వీరి వివాహాన్ని ధ్రువీకరించేందుకు రిజిస్ట్రార్ అంగీకరించలేదు. వారి పెళ్లిని గుర్తించేందుకు ఏ చట్టమూ లేదని తెలిపారు. ఈ విషయమై ఆ యువతుల తరువు న్యాయవాది మాట్లాడుతూ, ఆ యువతుల పెళ్లిని గుర్తించని రిజిస్ట్రార్ నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేస్తామని తెలిపారు. తమ పెళ్లి విషయమై యువతుల్లో ఒకరు మాట్లాడుతూ.. తమకు మధ్యలోనే చదువు మాన్పించేసి విడివిడిగా పెళ్లి చేశారని, అయినా తాము ఒకరినొకరం మర్చిపోలేక పోతున్నామన్నారు. అందుకే తమ భర్తల నుంచి విడాకులు తీసుకున్నామని... ఇప్పుడు తాము కలిసి ఉండేందుకు న్యాయపరంగా పోరాడుతున్నామని స్పష్టం చేశారు.

పూర్వ హైదరాబాద్ రాష్ట్రం నుంచి తెలంగాణ ఆంధ్రతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటయ్యాక నవంబర్ 5వ తేదీ 1956లో ఈ హైకోర్టును ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజనలో భాగంగా జూన్ 2వ తేదీ, 2014 నుంచి ఆంధ్రప్రదేశ్ రిక్గ్నెజేషన్ యాక్ట్ 2014 అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి ఈ హైకోర్టు రెండు రాష్ట్రాలకు సంబంధించినదిగా ఉంటూ, సేవలందిస్తున్నది. ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఉండాలని చెబుతున్న రాజ్యాంగంలోని ఆర్టికల్ 214తో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం – 2014 ప్రకారం, హైకోర్టును విభజిస్తూ ప్రకటన వెలువరించారు. ఏపీకి ఆ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రత్యేక హైకోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఉమ్మడి హైకోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టుగా గుర్తించారు. జనవరి 1వ తేదీ నుంచి అందులోనే తెలంగాణ కార్యకలాపాలు కొనసాగుతాయని, అమరావతిలోని నేలపాడులో నిర్మిస్తున్న తాత్కాలిక హైకోర్టు నూతన భవనాల్లో ఏపీ హైకోర్టు కార్యకలాపాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఉమ్మడి హైకోర్టు విభజనను నిరసిస్తూ ఏపీ న్యాయవాదులు హైకోర్టు వద్ద ఆందోళనకు దిగారు. రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ హైకోర్టు వద్ద రాయలసీమకు చెందిన న్యాయవాదులు డిమాండ్ చేశారు. రాష్ట్రపతి నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హైకోర్టు విభజనకు కొంత సమయం కావాలని కోరుతూ ఏపీ న్యాయవాదులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించడంతో విభజకు లైక్‌క్లియరైంది. ఈపిటిషన్‌ను విచారణకు స్వీకరించినప్పటికీ, అత్యవసర విచారణ చేపట్టలేమని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్ స్పష్టం చేశారు. జనవరి2న సాధరణ విచారణ చేపడతామని తెలిపారు.

గత 60సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుగా కొనసాగిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తెలుగు రాష్ట్రాల విభజన జరిగాక కూడా ఉమ్మడి న్యాయస్థానంగానే వ్యవహరించింది. గత నాలుగు సంవత్స రాలుగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటం ఫలించి తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులుగా విభజించడం అనివార్యమైంది. సుప్రీం ఆదే శాల మేరకు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు అధ్యా యం డిసెంబరు31తో ముగిసి, వేర్వేరుగా కార్యకలాపాల నిర్వహణ కు సిద్ధమైన సంగతి తెలిసిందే.

హైకోర్టుల విభజన పూర్తి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. కాగాజస్టిస్‌టీబీరాధాకృష్ణన్‌ను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. అదే విధంగా జస్టిస్ ఆర్.ఎస్. చౌహాన్, జస్టిస్ వి. రామసుబ్ర మణియన్ ను తెలంగాణ హైకోర్టుకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 13కు, ఏపి న్యాయమూర్తులు సంఖ్య 20కి చేరింది.

ఈ క్రమంలోనే మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జస్టిస్ ప్రవీణ్ కుమార్ ఉమ్మడి గవర్నర్ నరసింహాన్ ప్రమాణ స్వీకారం చేయించారు కూడా. మరోవైపు ఉమ్మడి హైకోర్టులో ఇన్నాళ్లు తమతో కలిసి పని చేసిన సహచర ఉద్యోగులు, న్యాయవాదులు తరలివెళ్లిపోతుండటంతో హైకోర్టు వద్ద ఉద్విగ్న పరిస్థితి నెలకొంది. కొందరు న్యాయమూ ర్తులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు తమ జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారంటే వారి హృదయాలెంతలా పెనవేసుకుపోయాయో అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వేర్వేరు హైకోర్టులు జనవరి 1 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఏపీ హైకోర్టుకు సంబంధించిన ఉద్యోగులు అమరావతికి తరలివెళ్లాల్సిన పరిస్థితి నెలకొం ది. హైదరాబాద్ నుంచి 900 మంది ఏపీ ఉద్యోగులు అమరావతికి వెళ్తుండడంతో.. వారికి తెలంగాణ ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. ఇన్నాళ్ల అనుబంధం నేటితో తెగిపోతోం దని ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదులు, సిబ్బంది భావోద్వేగానికి లోనయ్యి, బాధాతర్పహృదయులై మూడు బస్సుల్లో అమరావతికి తరలివెళ్లారు. జడ్జిలు,అధికారుల వసతికి ఇప్పటికికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. హైకోర్టు కార్యాలయం కోసం ఎంజీ రోడ్డు లోని ఏపీఏటీ భవనంలో 10,000 చదరపు అడుగులు కేటాయిస్తూ ప్రభుత్వ కార్యదర్శి అనిల్ చంద్రవునేత ఉత్తర్వులు ఇచ్చారు. పర్నిచర్ కోసం సీఆర్‌డీఏను ఆదేశించారు. హైకోర్టు జడ్జిలు,రిజ్రస్ట్రార్లకు ప్రోటో కాల్ డైరెక్టర్ ఆదేశించింది. ఏపి ప్రభుత్వం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనం పట్ల న్యాయమూర్తులు సంతృప్తి వ్యక్తం చేయటంతో అక్కడ కార్యకలాపాలు ఆరంభమయ్యాయి. దీంతో తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు అధ్యాయం డిసెంబరు 31తో ముగిసినట్టయ్యింది.

ముమ్మారు తలాక్ బిల్లు మరోమారు

ముమ్మారు తలాక్ చెప్పడం ద్వారా విడాకులు ఇవ్వడాన్ని నేరంగా పరిగణిస్తూ తలాక్ బిల్లు మరోమారు లోక్ సభ ఆమోదం పొందింది.ఐతే ప్రస్తుత వాతావరణంలో రాజ్యసభ గట్టెక్కి చట్టంగా మారే అవకాశం లేదు.ప్రభుత్వం మరోసారి ఇప్పుడున్న ఆర్డినెన్స్ ని పొడిగించే అవకాశాలే ఎక్కువ.సుప్రీం కోర్టు ఇదివరకే ముమ్మారు తలాక్ చెల్లదంటూ, అలా చెప్పడం నేరచర్యగా గుర్తిస్తూ తీర్పునిచ్చింది కనుక ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ ని గానీ,బిల్లుని గానీ వంకపెట్టాల్సిన అవసరం లేదు.పైగా మునుపటి బిల్లు స్థానంలో విపక్షాలు సూచించిన సవరణలు కూడా చేర్చినందున బిల్లు అందరి ఆమోదం పొందితే బాగుండేది.చట్టంలో ప్రతిపాదించిన బెయిల్ పొందే హక్కు మంచిదే. అయితే మళ్ళీ బిల్లుని సంయుక్త పార్లమెంటరీ కమిటీ కి పంపాలన్న కాంగ్రెస్ పార్టీ వాదనలో బలం లేదు, కాలయాపన,రాజకీయ అవసరాలు మినహా వేరే అధ్యయనాల అవసరం లేదు కాబట్టి.ప్రభుత్వం లెక్కలు బట్టి సుప్రీం కోర్టు తీర్పు తర్వాత 200 కేసులు,సంవత్సర కాలంలో 460 కేసులు దేశ వ్యాప్తంగా నమోదు జరిగాయంటే ఈ సమస్య వాయిదా వేయాల్సిన సమస్య కాదు.ఒక సంస్కరించాల్సిన రుగ్మత. ముస్లిం దేశాలు కూడా వదిలించుకొన్న సాంఘిక దురాచారం.ఈ సమస్యపై అన్ని పక్షాలకు ఏకాభిప్రాయం వుంటే బాగుండేది.రాజకీయ అవసరాలను మించి సాంఘిక సంస్కరణలపై ఆలోచిస్తే బాగుండేది.కానీ అధికార పక్షం ఒకందుకు బిల్లు తెస్తే,ప్రతిపక్షం మరొకందుకు వ్యతిరేకించినట్టు పరిస్థితి తయారైంది తప్ప,ఒక సాంఘిక దురాచారంపై చిత్తశుద్ధితో ప్రయత్నం జరిగినట్టు లేదు.ఉభయ పక్షాలూ ఈ స్థితికి భాద్యులే.మహిళలపై వివక్షలో ముమ్మారు తలాక్ అన్నది ఒక రూపం.అందుకు వ్యతిరేకంగా,ఆ ఆచారం చెల్లుబాటు చెయ్యకుండా చట్టం చెయ్యడం మతాతీత వ్యవహారం.ఇలాగే అన్ని మతాల్లోని వివక్ష భావాలకు వ్యతిరేకంగా చట్టాలు రావాల్సిందే.ఇది అందరి సామాజిక భాద్యత.

డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం.

స్థానిక రిజర్వేషన్లకు గండికొట్టారు



పాలూరి రామకృష్ణయ్య,
అధ్యక్షుడు, బిసి యునైటెడ్ ఫ్రంట్



- బిసిలను చేపపిల్లలు, గొర్రెలు, బర్రెలకే పరిమితం
- బడుగుల రిజర్వేషన్ల కుదింపు దారుణం
- వెంటనే ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలి
- ఇందులో ప్రభుత్వ పాత్ర ఎంతో వెల్లడించాలి

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎస్సీలకు, ఎస్టీలకు, మైనారిటీలకు అనేక వాగ్దానాలు పదే పదే చేశారు! వీటిలో అతి ప్రాధాన్యత కలిగిన విషయాలను చర్చిద్దాం.

ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతూనే ప్రప్రథమంగా ముఖ్యమంత్రిగా ఒక ఎస్సీ వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిని చేద్దామని, తాను మాత్రం ఒక కాపలాదారునిగానే ఉంటానని చెప్పటాన్ని తెలం గాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకే కాకుండా దేశవ్యాప్త ప్రజానీకమూ వింది! కానీ రాష్ట్ర మేర్పడుతూనే తానే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు! ఎస్సీలకు విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం అమలులోనున్న 6 శాతం రిజర్వేషన్లను 12 శాతానికి పెంచుతానన్నారు. ముస్లిం మైనారిటీల రిజర్వేషన్లను ప్రప్రథమంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి 5 శాతం కల్పించి, రాష్ట్ర హైకోర్టు 5 శాతాన్ని రద్దు చేయగా, సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితికి లోబడి 5 శాతాన్ని 4 శాతానికి కుదించగా ఆ 4 శాతాన్ని కూడా రాష్ట్ర హైకోర్టు రద్దు చేసింది. రాజశేఖర్‌రెడ్డి సుప్రీంకోర్టుకెళ్లి రాష్ట్ర హైకోర్టు తీర్పుల మీద తాత్కాలిక నిలుపుదలను కోరగా సుప్రీంకోర్టు అంగీకరించి, ఆ తాత్కాలిక నిలుపుదల చేసిన దశలో ముస్లిం మైనారిటీల 4 శాతం రిజర్వేషన్లు కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే! సుప్రీం కోర్టులో మైనారిటీల రిజర్వేషన్ల విషయంలో తాత్కాలిక తీర్పు నిచ్చిన ధర్మాసనం, ఈ వ్యాజ్యాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి పంపిందని ఆ వ్యాజ్యం సుప్రీం కోర్టులో 2008 నుంచి ఇప్పటి వరకు ధర్మాసనం ముందుకు వాదనలకుగాని తదనంతరం తీర్పునకు రాలేదని కొందరికే తెలుసు. పై దశలో అన్ని తెలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి ముస్లింల రిజర్వేషన్లను 12 శాతానికి పెంచుతానని అనేక పర్యాయాలు వాగ్దానాలు గుప్పించారు. ఈ సమస్య మీద బిసి కమిషన్‌ను ఏర్పాటు చేసి వారిచే అధ్యయనం చేయించారు. అన్ని విషయాలు తెలిసిన బిసి కమిషన్, ముఖ్యమంత్రిని సంతోషపరిచేందుకు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిఫారస్ చేస్తూ నివేదిక సమర్పించింది! ఈ నివేదికను రాష్ట్ర అసెంబ్లీలోనూ శాసన మండలిలోనూ బిల్లు రూపంలో ప్రవేశ పెట్టి, ఆమోద ముద్ర వేయించి, కేంద్రానికి పంపి, ప్రధాన మంత్రి మీదకు నెట్టారు.

పై విధంగా 12 శాతం ముస్లిం రిజర్వేషన్ల నిస్తాననే వాగ్దానాన్ని నీరుగార్చారు. ఇకపోతే విద్యా, ఉద్యోగ రంగాలలో 6 శాతం రిజర్వేషన్లు కలిగిన ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించవచ్చు. ఈ దశలోనే స్థానిక సంస్థలలో ఎస్టీ రిజర్వేషన్లు 8.25 శాతం అమలులో ఉన్నాయి. ఎస్సీల రిజర్వేషన్లను 12 శాతానికి పెంచాలంటే, వారి జనాభా 12% ఉండాలి! అందుకు మన కెసిఆర్ బోయలను బిసి జాబితా నుండి ఎస్టీలుగా మార్చుతానని కమిషన్‌ను వేసి అధ్యయనం గావించారు. బోయలను బిసి జాబితా నుండి ఎస్టీ జాబితాలోకి తేవాలంటే పార్లమెంటు ఉభయ సభలలో ఆమోదం పొందాలి. గతంలో శ్రీమతి ఇందిరాగాంధీ మహారాష్ట్రలోని లంబాడాలను బిసి జాబితా నుండి ఎస్టీ జాబితాలోనికి తెచ్చేందుకు బిల్లు తయారు చేయించి, లోక్‌సభలో ప్రవేశ పెట్టగా, పార్టీలకతీతంగా అందరూ లోక్‌సభ, రాజ్యసభలోని ఎస్టీ సభ్యులు మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పించగా, శ్రీమతి ఇందిరాగాంధీ బిల్లును ఉపసంహరించుకున్నారు. ఉక్కు మనిషి అని పేరు తెచ్చుకున్న శ్రీమతి ఇందిరా గాంధీకే అసాధ్యమైన సమస్యకు ప్రస్తుత పరిస్థితులలో 12% పెంచే అవకాశం ఏమాత్రం ఉండదు!

ఇక బిసి రిజర్వేషన్లను, తమిళనాడు తరహాలో 69% ఉన్నట్లుగా, 50 శాతం పరిమితిని పెంచి ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తానని నమ్మబలికించి, స్థానిక సంస్థల ఎన్నికలలో సుప్రీంకోర్టుకెళ్లి 34 శాతం నుండి 23 శాతానికి కుదించిన గొప్ప మహనీయుడు మన కెసిఆర్!! ప్రభుత్వం బిసి రిజర్వేషన్ల శాతాన్ని శాస్త్రీయ జనాభా సేకరణ తదనంతరం నిర్ణయించిన తరువాత, మూడు నెలల పరిధిలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే హైకోర్టు నిర్ణయాన్ని, వక్రీకరించి హైకోర్టు నిర్ణయం తేదీ నుండి 3 నెలలుగా పరిగణించి, ఎన్నికలు జనవరి 10, 2019 లోపల నిర్వహించాలని మీడియా ద్వారా ప్రజలకు తెలపడ ం చాలా దుర్మార్గమైన చర్య, వాస్తవంగా ఎన్నికలను ఆర్డినెన్స్ జారీ చేసిన తేదీ 16.12.2018. తదనంతరం 3 నెలల తరువాత అంటే 16, మార్చి, 2019 లోపల నిర్వహించవచ్చు.

వాస్తవంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను సుప్రీం కోర్టు 50శాతానికి ఎందుకు పరిమితం చేసిందో ఇందులో తెలంగాణ గవర్నమెంట్ పాత్ర ఎంతో ప్రజలకు విశదీకరించాల్సిన అవసరముంది! స్థానిక సంస్థల ఎన్నికలు గత 6 నెలల ముందు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన తరుణంలో బిసిలకు స్థానిక సంస్థలలో నున్న 34 శాతాన్ని, ఎబిసిడి వర్గాలుగా వర్గీకరించి బిసి జనాభాను నిమ్మక జయరాజ్ కేసులో రాష్ట్ర హై కోర్టు ఆదేశమిచ్చినట్టుగా శాస్త్రీయంగా గణించి, ఆ జనాభా నిష్పత్తిలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలిని, దాసోజు శ్రవణ్ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ రామచంద్రరావు బిసిల జనాభాను కోర్టు ఆదేశించినట్లుగా శాస్త్రీయ పద్ధతులలో గణించి తదనంతర ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. ఈ ప్రక్రియకు 3 నెలల గడువును నిమ్మక జయరాజ్ కేసులో రాష్ట్ర హైకోర్టు 2013 సంవత్సరంలో తీర్పునిచ్చింది. ఈ దశలో ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలుకు పోయి స్టే తేవడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి.

ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర సమితి, ఎంపిటిసి అయిన ఎ.గోపాల్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డితో రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయించారు. దానిలో మించకూడదని కె.క్రిష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ దాఖలు చేశారు. దీని మీద తెలంగాణ గవర్నమెంట్, తాను చేపట్టిన సకల జనుల సర్వే ఆధారంగా బిసిల జనాభాను 54%గా ప్రకటించిన ప్రభుత్వం ఆ నివేదికను రాష్ట్ర హైకోర్టుకు సమర్పించినప్పటికీ, దాసోజు శ్రవణ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెం.20477/2018 నందు జస్టిస్ రామచంద్రరావు ఇచ్చిన తీర్పును ఉదహరించినప్పటికీ రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల రిజర్వేషన్లను అమలలోనున్న 60.55 శాతం నుండి 50 శతానికి తగ్గించి ఉండే వారు కాదు. ఎందుకంటే కె. క్రిష్ణమూర్తి దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెం.356/1994లో 11.5.2010న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో బిసి అధికారిక శాస్త్రీయ గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉండినచో 50 శాతం పరిమితిని మించి రిజర్వేషన్లను కల్పించే విషయాన్ని పరిశీలించవచ్చున ని ఉటకరించిన పరిస్థితులలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఇచ్చి ఉండేది కాదు. కానీ ముఖ్యమంత్రి జస్టిస్ రామచం ద్రరావు ఇచ్చిన ఆదేశాలలో మొదటి ఆదేశమైన బిసిల శాస్త్రీయ గణనను విస్మ రించారు. కేవలం రెండవ అంశమైన మూడు నెలల గడువు మాత్రమే పాటి స్తున్నారు. అది కూడా బిసి రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించిన తేదీ 16. 12.2018 తదనంతరం 3 నెలలు 16.12.2019 వరకు గడువు ఉంది. ! ఈ దిశలోనే మన ముఖ్యమంత్రికి బిసిలకు రాజకీయ పునాది అయిన స్థానిక సంస్థలలో ఎదుగుట ఇష్టం లేదనిపిస్తుంది. అందుకే 50 శాతానికి రిజర్వేషన్లను తగ్గించమన్న రాష్ట్ర హైకోర్టు తీర్పు మీద సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లా రు. అప్పీలులో విద్యా, ఉద్యోగ రంగాలలో తమిళనాడు 69% రిజర్వేషన్లు కల్పిస్తుంది. తెలంగాణ కూడా 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని సడలించాలి అని వెళ్లారు. అందుకు కావలసిన బిసిల శాస్త్రీయ అధికారిక గణాంకాలను జత పరచలేదు. రిట్ పిటిషన్ నెంబరు 259/1994ను దాఖలు చేసిన ఎస్‌వి జోషి కేసులో సుప్రీంకోర్టు 13.07.2010న ఇచ్చిన తీర్పులో ఏ ప్రభుత్వం దగ్గరైనా బిసిల అధికారిక శాస్త్రీల గణాంకాలుఉంటే, 50 శాతం పరిమితిని మించి రిజర్వేషన్లను కల్పించవచ్చునని తీర్పు నిచ్చారు. ఈ తీర్పు ప్రకారమే తమిళనాడు దగ్గర బిసిల శాస్త్రీయ అధికారిక గణాంకాలు ఉన్నాయి కాబట్టి69% రిజర్వేషన్లు కొనసాగించారు. కర్ణాటక ప్రభుత్వం తన దగ్గర అధికారిక గణాంకాలు లేవని చెప్పినందున వారి రిజర్వేషన్లను 50 శాతానికి కుదించమని తీర్పు నిచ్చారు. ఈ తీర్పులన్నీ ఉమ్మడి రాష్ట్రంలోని బిసి కమిషన్‌కు సమర్పించారు. అప్పటి బిసి కమిషన్ ప్రస్తుతం తెలంగాణ బిసి కమిషన్‌లోను సభ్యుడుగానున్న వకుళాభరణం క్రిష్ణమోహన్ సభ్యులు, అందువలన తెలంగాణ ప్రభుత్వానికి క్రిష్ణమోహన్ ద్వారా అన్ని విషయాలు తెలుసును. మన ముఖ్యమంత్రి మభ్యపెట్టి బిసిల నుండి ఓట్లు దండుకునేందుకే నిర్ణయించారు. అందుకే ముఖ్యమంత్రి పదవినిస్తామని దళితులను, 12% రిజర్వేషన్లు కల్పిస్తానని ఇటు ఎస్టీలను అటు మైనారిటీలను జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచుతామని బిసిలను భ్రమింపజేశారు. బిసిలకు న్యాయం జరగాలంటే అన్ని రాష్ట్రాలలో బిసి శాస్త్రీయ గణాంకాలను చేపట్టాలి. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బిసిల స్థానిక సంస్థల రిజర్వేషన్లను 50 శాతానికి కుదిస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి.

గెలవకపోతే ఇడియట్లా...



కప్పర హరి ప్రసాద్ రావు
ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, టిపిసిసి
9849250060

- 20 లక్షల ఓట్ల గల్లంతుకు క్షమాపణలతో సరా?
- పోలింగ్‌కు కౌంటింగ్‌కు తేడా సంగతేంటి?
- ఎవరెవరు ఎక్కడ ఓడిపోనున్నారో మీకెలా తెల్సు
- ప్రధానిని సన్నాసి అనటం ఎక్కడి సంస్కారం


తెలంగాణ ముఖ్యమంత్రిగా, నాలుగు కోట్ల ప్రజలకు ప్రతినిధిగా ఉన్న కేసిఆర్ ఇటీవల ప్రగతి భవన్లో జరిగి న పత్రికా విలేకరుల సమావేశంలో ప్రత్యక్ష ప్రసారంలో మాట్లాడిన తీరు ఆయన ఉపయోగించిన బాష, ప్రతిపక్ష పార్టీల పైన, సహ చర ముఖ్యమంత్రిపైన, ఏకంగా ప్రధాన మంత్రిపైన, మీడియా పైన ఆయన చేసిన వ్యాఖ్యలతో తెలంగాణ అంటే దేశం లో ఒక పలుచన భావం ఏర్పడే పరిస్తితి నెలకొంది. కేసిఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా చేయడంలో జరుగుతున్న జాప్య మో, ప్రజల ఆకాంక్షలను బలంగా వినిపించే ఉద్దేశ్యమో, ప్రజలను ఉద్యమం వైపు మరింత బలంగా తీసుకుపోవాలనే తపన, తెలంగాణకు అడ్డుపడుతున్న వారిపైన ఆక్రోశంతోనే కొంత పరుష పదజాలం ఉపయోగించినా దాన్ని సమాజం స్వీకరించింది.

అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి ప్రజలు, అప్పటి ప్రభుత్వాలు కూడా తెలంగాణ కడువు మంటను అర్థం చేసుకున్నాయి. కానీ నేడు కేసిఆర్ రెండో సారి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి, ఆరు సార్లు ఎం.ఎల్.ఎగా, మూడు సార్లు ఎంపీలు, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్గా, కేంద్ర మంత్రిగా, ఒక ప్రాంతీయ పార్టీ అధ్యక్షులుగా, రెండోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న వ్యక్తి, మంచి రాజకీయ అనుభవ శాలి, ఒక పరిపక్వత నేతగా ఎదగాల్సిన సమయంలో ఇలాంటి మాటలు యావత్తు తెలంగాణ సమాజాన్ని ప్రపంచం ముందు తలదించుకునేలా చేస్తున్నాయి. బి.సిల రిజర్వేషన్ల గురించి మొదలు పెట్టి అనేక అంశాలపైన కేసిఆర్ మాట్లాడారు. బిసి రిజర్వేషన్లపై, గతంలో 34% 12% తగ్గి ఎలా సమర్థనీయ మో చెప్పలేదు

కానీ. హైకోర్టు ఆదేశాలు ఎలా అమలు చేయకుండా ఉంటామ న్నారాయన. మరి పార్లమెంట్ సెక్రటరీల విషయంలో ప్రభుత్వం రి–పిటిషన్ వేసి పొందేందుకు ప్రయత్నాలు చేయలేదా.. బి.సి రిజర్వేషన్ల ఎబిసి డిఇ కుల గణన చేసి ఎన్నికలు నిర్వహించమని కోర్టు ఆదేశాలను అమలు చేయడం లేదు. లక్ష 20 వేల మంది పదవులుంటాయి, ఎలా రిజర్వేషన్లను అమలు చేస్తా, ఐదేళ్ళు అవుతుందని కేసిఆర్ అంటున్నారు, అంటే అది హైకోర్టు ఉత్తర్వులను ధిక్క రించినట్టు కాదా.. ఒక రోజులోనే 4 కోట్ల మంది చేత సమగ్ర కుటుంబ సర్వే చేయించగలిగిన కేసిఆర్ ఇంత పెద్ద వ్యవస్థలో లక్షా 20 వేల పదవులకు రిజర్వేషన్ల కేటగిరి చేయలేరా.. అంటే ఇవన్నీ ఆయనకు ఇష్టం లేని పనులు, ఇక ఎవరో ఒక సర్పంచ్ కోర్టుకు పోతే అది కాంగ్రెస్ చేసిన కుట్రగా కేసిఆర్ చెబుతున్నారు, సర్పంచ్ పదవులకు రాజకీయ పార్టీల గుర్తులు ఉంటాయా ? ఒక గ్రామ సర్పంచ్ కేసు వేస్తే దాన్ని తప్పించడానికి ఇంత పెద్ద వ్యవస్థ ఏమి చేయలేదా..? చిత్త శుద్ధి ఉంటే చేయలేరా.. మరి అవన్నీ కాంగ్రెస్ మీద నెపం పెట్టి తప్పించుకోవడం ఇడియట్ పనులు కావా..?

కాంగ్రెస్ విషయంలోను, అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి విషయంలో ఇడి యట్లు అని కేసిఆర్ మాట్లాడారు. ఓడిపోతే ప్రశ్నించవద్దా.. ? ఓడిపోతే ఇడియట్లు అయిపోతారా.. ? ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఇవిఎం ల పనితీరుపైన అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఓటర్ల తొలగింపు, ఓటర్ల నమోదు ప్రక్రియలో లోపాలు, అవకతవకలు, దాదావు 22 లక్షల మంది ఓటర్లను తొలగించడం, దాదావు లక్ష మంది ఓటర్లు ఆన్లైన్లో ఉన్నా ఓటు వేసే అవకాశం లేకుండా పోవడం లాంటి అనేక తప్పులు మనకు కళ్ళకు కట్టినట్టు కనిపించాయి. ఆ విషయంలో ఇ.సి రజత్ కుమార్ స్వయంగా క్షమాపణ చెప్పారు. పోలింగ్ రోజున వేలాది ఇవిఎంలు సాంకేతిక లోపాలతో పనిచేయకుండా పోయాయి. ఎన్నికల తరువాత దాదావు 38 నియోజకవర్గాలలో పోలింగ్ ఓట్లకు, కౌంటింగ్ ఓట్లకు తేడాలున్నాయని స్వయంగా ఎన్నికల సంఘమే ఒప్పుకుంది. కేసిఆర్, కేటిఆర్ చెప్పినట్టుగానే ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యుల్ ప్రకటించింది. కేసిఆర్ చెప్పినట్టుగానే ఆయనకు సీట్లు వచ్చాయి, వారు ఎవరు ఎన్ని ఓట్ల మెజారిటీతో గెలుస్తారో ముందుగానే చెప్పారు. కాంగ్రెస్లో ఉన్న ప్రముఖులు ఎవరెవరు ఓడిపోతారో ముందుగానే చెప్పారు. ఇవన్నీ అనుమానాలకు తావిచ్చేలా ఉన్నాయి. వాటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నిస్తే అదేదో పెద్దతప్పులా ఇడియట్లు అని మాట్లాడడం ఏమి సాంస్కతి..

2009లో మహాకూటమి కట్టి కాంగ్రెస్ మీద టిఆర్ఎస్ పోటీ చేసింది. 45 సీట్లలో పోటీ చేస్తే కేవలం 10 సీట్లు మాత్రమే గెలిచింది. 3.99 శాతం ఓట్లను పొందింది. నాలుగు పార్టీలు ఏకమై పోటీ చేసినా పది దాటలేని టిఆర్ ఎస్ అప్పుడు ఇడియట్ అని అనాలా.. ? 2008 ఉప ఎన్నికలలో తెలంగాణ ఉద్యమం బలంగా ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమం పేరుతో రాజీనామాలు చేసి పోటీ చేస్తే టిఆర్ ఎస్ రెండు పార్లమెంట్ సీట్లు, 9 అసెంబ్లీ సీట్లు ఓడిపోయాయి. 16 సీట్లు పోటీ చేస్తే 9 స్థానాలలో ఓటమి పాలయింది. మరి అప్పుడు కేసిఆర్కు మాట్లాడే హక్కు కోల్పోయినట్టా..? అప్పుడు ఆయన ఇడియట్ అయినట్టా.. ? 2009 ఎన్నికలలో టిఆర్ ఎస్ రెండు పార్లమెంట్ స్థానాలలో మాత్రమే గెలిచింది. రాజ్యసభలో ఒక్క స్థానం మాత్రమే ఉంది. మరి ఎలా పార్లమెంట్లో బిల్లు పాసయింది. తెలంగాణకు చెందిన ఎం.పీలు ఎంత కష్టపడ్డారో తెలంగాణ ప్రజలకు తెలియదా.. ? పెప్పర్ స్ప్రేలతో కళ్ళు పాడయినా కూడా తెలంగాణ అనేక రకాలుగా కష్టపడి బిల్లు చేయించిన ఘనత కాంగ్రెస్ ఎం.పిలది కాదా.. ? స్వయంగా అసెంబ్లీ సాక్షిగా కేసిఆర్ సోనియగాంధీ వల్లనే తెలంగాణ వచ్చింది. ఇది చరిత్ర దీన్ని ఎవరు కాదనలేరు, ఈ అంశాన్ని రికార్డులలో పెడుతాము అన్న మాటలు నేడు మండలిలో, అసెంబ్లీ రికార్డులలో లేవా, మరి ఇప్పుడు ఇద్దరు ఎం.పీలతో తెలంగాణ తెచ్చిన ఘనత తనదని చెప్పుకోవడం అబద్ధం కాదా.. ?




సహచర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును చాల రకాలుగా మాట్లాడారు. ఆయనను ప్రధాని నరేంద్రమోడి సంకనాకావని, దేశంలోనే డర్టీ పొలిటికల్ లీడర్ అని అన్నారు. ఏకంగా దేశ ప్రధానిని సన్నాసి అని మాట్లాడారు. ఈ మాటలు అన్ని ఆయన ఒక ఉద్యమ నేతగా ఉన్నప్పుడు ఉద్యమం నడుస్తున్నప్పుడు ప్రజలు అర్థం చేసుకున్నారు. కానీ నేడు నాలుగు కోట్ల జనాభా ఉన్న ఒక రాష్టానికి రెండోసారి ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా ఇలాంటి బాషనే ఉపయోగిస్తే అది ఖచ్చితంగా తెలంగాణ పైన దేశ ప్రజలకు ఒక చులకణ భావం ఏర్పడుతుంది. దేశ రాజకీయాలలో ఒకప్పుడు నందమూరి తారక రామారావు 1989లో యునైటెడ్ ఫ్రంట్ పేరుతో 1996లో చంద్రబాబు నాయుడు నేషనల్ ఫ్రంట్ పేరుతో క్రియాశీల పాత్ర పోషించారు. అప్పుడు వారద్దరికి కూడా హిందీ, ఇంగ్లీష్ బాషలతో సమస్యలు వచ్చాయా ? ఆ రెండు సమయాలలో కేసిఆర్ ఆ పార్టీలోనే ఉన్నారు. కదా.. రెండు దశాబ్దాల క్రితమే దేశంలో కీలక పాత్ర పోషించిన తెలుగు నాయకుల గురించే మనం పలుచన చేసుకునే విధంగా మాట్లాడడం బావ్యమా.. సిద్ధాంతపరమైన విభేదాలు, రాజకీయ విభేదాలుంటే వాటిని సాధారణ బాషలో వ్యతిరేకించడం కానీ, ఖండిచండం కానీ చేయలేమా.. ? చంద్రబాబు ఇక్కడ రాజకీయాలు చేశారనే ఆగ్రహం కేసిఆర్కు ఉండడం సహజమే కానీ రాజకీయాలు ఎప్పుడు ఎటు వైపు మలువు తిప్పుతాయో తెలియదన్న విషయం మూడున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న కేసిఆర్కు తెలియవా. ? ఒకప్పుడు 2009లో చంద్రబాబుతో పొత్తు పెట్టుకన్న సమయంలో చంద్రబాబు అపర రాజకీయ పరిజ్ఞానం ఉన్న నేత అని, రాజకీయంగా ఎంతో ముందు చూపు ఉందని, గొర్రె బెత్తెడు ఉన్న బడ్జెట్ను 60 వేల కోట్లకు పెంచి సంపదను సృష్టించిన మహానేత అని, ఐ.టికి పునాదులు వేసింది బాబేనని కేసిఆర్ అన్న వీడియోలు ఇంకా యు ట్యూబ్లలో ఉన్న విషయం కేసిఆర్కు తెలియవా..? చంద్రబాబు నాయుడు ఒకసారి రాహుల్ గాంధీని, ఒకసారి మోడిని నిందించాడని కేసిఆర్ ఆగ్రహించారు. మరి అనేక సార్లు మాట మార్చి ప్రసంగాలు చేసిన కేసిఆర్ గురించి కూడా జనం అలాగే అనుకోవాలా. ? గజ్వేల్లో మిషన్ భగీరత ప్రారంభించాడానికి ప్రధానమంత్రి వస్తే మీ హృాదయంలో స్థానం ఉంటే చాలు మాకేమి వద్దు అని కేసిఆర్ ప్రసంగించలేదా.. మరి మొన్న పోయి 16 రకాల డిమాండ్లతో వినతిపత్రం ఇచ్చారు కదా.. ఇప్పుడు గుండెల్లో స్థానం వద్దా.. మరి. ? ఇవే 16 డిమాండ్లు అప్పుడే ఇచ్చి ఉంటే ఇప్పటికే చాల వరకు తెలంగాణకు వచ్చి ఉండేవి కాదా.. ? కాలేశ్వరం జాతీయ ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు అయి ఉంటే అప్పులు చేయడం తప్పుతుండే కదా.. కేసిఆర్ మానసపుత్రికలు అయిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలకు కేంద్రం సహాయం అందిస్తుండే కదా.. ఇవేమి చేయకుండా రెండోసారి ముఖ్యమంత్రి అయ్యే వరకు ఎందుకు ఆగినట్టు..

కేసిఆర్ ఇచ్చిన మాటలు అన్ని నిలబెట్టుకున్నారా.. గత ఎన్నికలలో దళిత ముఖ్యమంత్రి చేయకపోతే తల నరుక్కుంటా అన్న విషయం వాస్తవం కాదా..? దళితులకు గిరిజనులకు కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామన్నది, గిరిజనులకు, ముస్లీంలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నది, లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నది. హైదరాబాద్లో రూరల్లో లక్ష ఇళ్ళ చొప్పున ఏడాదిలో రెండు లక్షల డబుల్ బెడ్ రూమ్లు కడుతా అన్నది నిజం కాదా.. ఇలా చెప్పుకుంటు పోతే చాంతండంత లీస్టు ఉంది. అవన్నీ కేసిఆర్ మాట తప్పలేదా.. దళితులను, ముస్లీంలను, గిరిజనులను, నిరుద్యోగులను, పేదలను అందరినీ మోసం చేసింది నిజం కాదా. మరోసారి గెలిస్తే అవన్నీ మాఫీ అయిపోనట్టేనా... రైతు బంధు పథకం వల్ల దేశంలోనే తెలంగాణ మేలు జరిగిందని అంటున్నారు, మరి మూడున్నర దశబ్దాల అనుభవం ఉన్న కేసిఆర్కు ఎన్నికల ఏడాదిలో తప్ప అంతకుముందు రైతులకు పెట్టుబడి అవసరముంటుందన్న విషయం తెలియదా.. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా కేవలం అయింట్మెంట్ లాంటి పెట్టుబడి పథకం వల్ల నిజమైన రైతులకు మేలు జరుగుతుందా..

బిసిలకు రిజర్వేషన్ల విషయంలో బిజెపి అద్యక్షులు లక్ష్మన్ను కూడా కేసిఆర్ తిట్టారు. ఏకంగా ప్రధానమంత్రి నరేంద్రమోడిని ఓ సన్నాసి బి.సి ప్రధానిగా ఉన్న కూడా బిసిలకు న్యాయం జరగలేదని అన్నారు. మతతత్వ రిజర్వేషన్లపైన బిజెపి వ్యతిరేకంగా ఉంది. పార్లెమంట్లో ఆమోదం పొందితే తప్ప ముస్లీంలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమన్న విషయం తెలిసి కూడా కేసిఆర్ ముస్లీం రిజర్వేషన్లపైన డిల్లీకి పంపి చేతులు దులువుకున్నారు. మరి ఈ విషయంలో ఎవరు సన్నాసులు.. మోడినా, కేసిఆర్? రాజకీయ ఫిరాయింపులు విషయంలో గతంలో కేసిఆర్ ఏమన్నారో రికార్డులున్నాయి.

రాజకీయ ఫిరాయింపు అంటే రాజకీయ వ్యబిచారం ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీ కి ఎలా పోతారు. రాజీనామాలు చేయకుండా పోతారా.. ఇదేనా నైతికత దీన్ని పత్రికలు ఎలా ప్రోత్సహిస్తున్నాయి. మీరు ఆ నేతలను నిలదీయండి అని విలేకరులకు సూచించారు, మరి ఇప్పుడు అదే అంశంపైన వారు వస్తామంటే మేమేమి చేయాలి, చేర్చుకోవద్దా అంటున్నారు. రాజకీయ ఫిరాయంపులపై అలా ఒక ముఖ్యమంత్రి మాట్లాడితే ఇక రాజకీయాలకు ఏమి విలువ ఉంటుంది,



ఆర్‌బీఐ నిధులు వద్దు: ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ స్పష్టీకరణ


న్యూఢిల్లీ: ఆర్బీఐ రిజర్వ్ నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం చూస్తోందంటూ వస్తున్న విమర్శలను ఆర్థిక శాఖా మంత్రి అరుణ్ జైట్లీ మరోసారి ఖండించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అదనపు వ్యయంగా అవసరమైన రూ. 85,948.86 కోట్లకు సంబంధించిన బిల్లును ఈరోజు లోక్ సభలో ఆమోదించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో భాగంగా జైట్లీ మాట్లాడుతూ, ద్రవ్యలోటు కట్టడికి కేంద్రానికి ఆర్బీఐ నిధులు అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ నిధులను పేదరిక నిర్మూలన కార్యక్రమాలను చేపట్టడానికి, ప్రభుత్వ రంగ బ్యాంకులకు నిధులు సమకూర్చడానికి వినియోగించాలనుకున్నామని చెప్పారు. ద్రవ్యలోటును అదుపులో ఉంచడంలో కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా పని చేసిన రికార్డు ఉందని గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో కేంద్ర బ్యాంకులకు 8 శాతం రిజర్వ్ నిధులు ఉండగా, సంప్రదాయ దేశాల్లో మాత్రం అది 14 శాతంగా ఉందని చెప్పారు. కానీ, ఆర్బీఐ మాత్రం 28 శాతం రిజర్వ్ నిధులు కలిగి ఉందని, ఆ పరిమితిని నిపుణుల సంఘం త్వరలో నిర్ణయిస్తుందని అరుణ్ జైట్లీ స్పష్టం చేశారు.



1-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		నిఫ్టీ	
ఆరంభం	35,694.25	ఆరంభం	10,881.70
గరిష్ఠం	35,707.23	గరిష్ఠం	10,920.60
కనిష్ఠం	35,266.76	కనిష్ఠం	10,808.30
ముగింపు	**36,254.57**	ముగింపు	**10,910.10**
మార్పు (పా)	186.24	మార్పు (పా)	47.55
మార్పు (శా)	0.52	మార్పు (శా)	0.44

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,415.23	+47.80	+0.42
S&P BSE SENSEX Next 50	32,982.09	-13.12	-0.04
S&P BSE 100	11,200.61	+39.59	+0.35
S&P BSE Bharat 22 Index	3,511.53	+14.89	+0.43

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
UCOBANK	22.70	+2.45	+12.10
PRESTIGE	236.40	+17.05	+7.77
QUESS	700.10	+41.80	+6.35
JKLAKSHMI	311.05	+16.55	+5.62
DENABANK	18.00	+0.90	+5.26

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
IL&FSTRANS	13.16	-0.69	-4.98
FLFL	408.80	-16.00	-3.77
M&M	773.60	-30.10	-3.75
MOTILALOFS	656.10	-21.65	-3.19
GDL	126.40	-3.15	-2.43

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
BHARTIARTL	319.55	419.72	13410066
MARUTI	7477.60	90.05	120794
SBIN	299.35	88.23	2978586
HDFC	2009.60	63.04	320697
BHARATWIRE	75.10	57.21	8520472

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	70.3455	యూరో	80.0790
యన్	62.21	పౌండ్	89.6450

2019లో ఇవి మాత్రం గ్యారెంటీ

- ఈ సంవత్సరమే భారత ఎన్నికలు
- ప్రపంచకప్ క్రికెట్ పోటీలు కూడా
- ఈ సంవత్సరం ఐదు సూర్య గ్రహణాలు
- బాధ్యతలను వారసుడికి అప్పగించనున్న జపాన్ రాజు

న్యూఢిల్లీ: మరో ఏడాది కాలగతిలో కలిసిపోయింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న వేళ అంబరాలు సంబరాన్ని అంటాయి. ఇక ఈ సంవత్సరం జరగబోయే కొన్ని ప్రధానమైన అంశాలను పరిశీలిస్తే... ముందుగా చెప్పుకోవాల్సింది, ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలు. ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్న భారతావనిలో ఈ సంవత్సరం ప్రజలు తమ కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోనున్నారు. మార్చి నుంచి మే మధ్య లోక్ సభకు ఎన్నికలు జరగనున్నాయి.

ఇక వీటి తరువాత అత్యధికులు ఆసక్తిగా ఎదురుచూసేది వరల్డ్ కప్ క్రికెట్ గురించేననడంలో ఆశ్చర్యం లేదు. కోహ్లీ సేన ఈ సంవత్సరం ప్రపంచకప్ ను ముద్దాడుతుందని, ఇండియాకు ప్రపంచ కప్ ను అందించిన కపిల్ దేవ్, మహేంద్ర సింగ్ ధోనీల సరసన కోహ్లీ కూడా నిలవాలని కోట్లాది మంది అభిమానులు కోరుకుంటున్నారు. ఈ సంవత్సరం ఐసీసీ వరల్డ్ కప్ లో 10 దేశాలు పాల్గొంటున్నాయి. అన్నీ ఒకే గ్రూప్ లో ఉండి ప్రతి దేశమూ, మిగతా 9 దేశాలతో ఆడుతుంది. టాప్-4 జట్లు సెమీస్ కు చేరుతాయి. మొత్తం 46 రోజుల పాటు ఈ వేడుక జరగనుండగా, 48 మ్యాచ్ లు జరుగుతాయి.

ఎన్నికలు, క్రికెట్ లను పక్కన పెడితే, 2018లో జరిగిన అతిపెద్ద మార్పుల్లో ఒకటి సెల్ ఫోన్ లో మొబైల్ డేటా ధర గణనీయంగా తగ్గడం. 2014లో 1 జీబీ డేటాకు దాదాపు 269 రూపాయల ధర ఉండగా, 2018లో అది 16 రూపాయలకు దిగింది. ఈ సంవత్సరం డేటా ఖరీదు జీబీలకు బదులు టీబీల్లో లెక్కించాల్సి రావచ్చు.

ఇక ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారతావని 2018 సంవత్సరం 2.6 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగి అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న దేశాల జాబితాలో 9



నుంచి 6వ స్థానానికి చేరింది. ఈ సంవత్సరం మరో స్థానాన్ని పెరిగి టాప్ 5లో చోటు దక్కించుకునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

ఒక్కసారి ప్రపంచ రాజకీయాలను పరిశీలిస్తే, నేటి నుంచి బ్రెజిల్ కొత్త అధ్యక్షుడు జైర్ బోల్సానోరో, తన నాలుగేళ్ల పదవీ కాలాన్ని ప్రారంభించనున్నారు. ఫిబ్రవరి 16న ఆఫ్రికాలో అత్యధిక జనాభా ఉన్న నైజీరియాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 29న యూరోపియన్ యూనియన్ నుంచి బ్రెజిల్ వైదొలగనుంది.

అయితే, బ్రెగ్జిట్ ప్రక్రియ ఆలస్యం కాకుండా ఉండాలి. ఏప్రిల్ 17న అత్యధిక ముస్లిం జనాభా ఉన్న ఇండొనేషియాలో ఎన్నికలు జరగనున్నాయి. మేలో యూరోపియన్ పార్లమెంట్ కు ఎన్నికలు జరుగుతాయి. (బ్రెగ్జిట్ సంభవమైతే). జూన్ 28న జపాన్ తొలిసారిగా జీ-20 సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వనుంది. జూలైలో ఆఫ్గనిస్థాన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 21న కెనడా ప్రజలు తమ కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. డిసెంబర్ లో నోబెల్ బహుమతుల ప్రధానం ఉంటుంది.

2019లో మొత్తం ఐదు గ్రహణాలు ఏర్పడనున్నాయి. జనవరి 6న పాక్షిక సూర్య గ్రహణం, జనవరి 20న సంపూర్ణ చంద్రగ్రహణం, ఆపై జూలై 2న సంపూర్ణ సూర్య గ్రహణం, జూలై 16న పాక్షిక చంద్రగ్రహణం, డిసెంబర్ 26న సంపూర్ణ సూర్య గ్రహణం ఏర్పడనున్నాయి. డిసెంబర్ 26న ఏర్పడే సంపూర్ణ సూర్య గ్రహణాన్ని దక్షిణ భారత ప్రజలతో పాటు శ్రీలంక, సౌదీ ప్రజలు తిలకించవచ్చు. ఇది 3.30 గంటలపాటు కనువిందు చేస్తుంది.

జపాన్ రాజు అకిహితో ఏప్రిల్ 30న తన బాధ్యతల నుంచి తప్పుకోనున్నారు. జపాన్ రాచరికంలో రాజు తనంతట తానుగా పదవీ బాధ్యతల నుంచి తప్పుకోవడం అన్నది దాదాపు రెండు శతాబ్దాల తరువాత ఇదే తొలిసారి. రాజు మరణించిన తరువాతనే కొత్త వారసుడిని ప్రకటించే జపాన్‌లో 1817లో చక్రవర్తి కొకారు తన బాధ్యతలను వీడగా, ఆపై స్వయంగా బాధ్యతలను వారసుడికి అప్పగించనున్న చక్రవర్తికి అకిహితో నిలవనున్నారు. ప్రస్తుతం 85 సంవత్సరాల వయసున్న ఆయన, వృాఎద్ధాప్య కారణాల వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఆయన తన కుమారుడు నారుహితోకు జపాన్ 126 చక్రవర్తిగా బాధ్యతలు అప్పగించనున్నారు.

తగ్గిన జీఎస్టీతో చౌకగా లభించే ఉత్పత్తులివి

- 23 రకాల వస్తు సేవలపై తగ్గిన జీఎస్టీ
- 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు
- పలు వస్తువులపై జీఎస్టీ 5 శాతానికి



న్యూఢిల్లీ: మంగళవారం నుంచి నుంచి 23 రకాల వస్తు సేవలపై తగ్గించిన జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చాయి. డిసెంబర్ 22న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో జీఎస్టీ శ్లాబులను తగ్గిస్తూ నిర్ణయం వెలువరించిన సంగతి తెలిసిందే. పన్ను తగ్గింపు తరువాత సినిమా టికెట్లు, టీవీలు, మానిటర్లు, పవర్ బ్యాంకులు, నిల్వచేసిన కూరగాయలు తదితరాలు చౌకగా లభించనున్నాయి. ఈ ఉత్పత్తులపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు.


ట్రాన్స్ మిషన్ షాఫ్ట్, పునర్వినియోగ టైర్లు, లిథియం అయాన్ ఉత్పత్తులు, డిజిటల్ కెమెరాలు, వీడియో కెమెరా రికార్డర్, వీడియో గేమ్ తదితరాల ధరలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో దివ్యాంగులకు అవసరమయ్యే ఉపకరణాలపై ప్రస్తుతం 28 శాతం పన్నును వసూలు చేస్తుండగా, దాన్ని 5 శాతానికి తగ్గించారు. రవాణా వాహనాల థర్డ్ పార్టీ బీమా ప్రీమియంను 18 నుంచి 12 శాతానికి తగ్గించారు.

తాజాగా, 5 శాతం శ్లాబులోకి ఊత కర్ర, ఫ్లైయాష్ ఇటుకలు, సహజ బెరడు, చలువరాళ్లు తదితరాలను చేర్చారు. పుణ్యక్షేత్రాలకు ప్రభుత్వం సమకూర్చే చిన్న విమాన సర్వీసులపైనా 5 శాతం జీఎస్టీ మాత్రమే వసూలు కానుంది. శీతలీకరించిన, ప్యాక్ చేసిన కూరగాయలు, తక్షణం తినడానికి సిద్ధంగా లేని కూరగాయలను కూడా తక్కువ పన్ను శ్లాబ్ లోకి మార్చారు.

తగ్గిన సినిమా టికెట్ ధరలు

కొత్త సంవత్సరం వస్తూవస్తూ సినీ ప్రేమికులకు శుభవార్త తీసుకొచ్చింది. ప్రభుత్వం ఇటీవల తగ్గించిన జీఎస్టీ ధరలు నేటి నుంచి అమలు కానున్నాయి. పలు వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలో గత నెల 22న జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సినిమా టికెట్లు, టీవీల ధరలు నేటి నుంచి తగ్గనున్నాయి. ఇప్పటి వరకు వంద రూపాయలకు పైన ఉన్న టికెట్‌పై 28 శాతం పన్ను ఉండగా నేటి నుంచి అది 18 శాతంగా ఉండనుంది. వంద రూపాయల లోపు టికెట్‌పై ఇప్పటి వరకు 18 శాతం జీఎస్టీ వసూలు చేయగా, నేటి నుంచి 12 శాతం మాత్రమే వసూలు చేయనున్నారు. సో.. వినోదం నేటి నుంచి మరింత చవక కానున్నందన్నమాటే. అలాగే, కంప్యూటర్ మానిటర్లు, 32 అంగుళాల టీవీ స్క్రీన్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు.

నోబెల్ గ్రహీతలతో మోదీ చాయ్ పే చర్చా



ఫగ్వారా: వివిధ విభాగాల్లో నోబెల్ బహుమతి సాధించిన వ్యక్తులతో కలిసి ప్రధాని చాయ్ పే చర్చా కార్యక్రమంలో పాల్గొననున్నారు. జనవరి 3న 106వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీలో జరుగనుండగా, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని రానున్నారు. ఇందులో భాగంగా 2013లో మెడిసిన్ విజేత థామ్ సీ సుడాఫ్, 2004లో కెమిస్ట్రీలో బహుమతి గెలుచుకున్న అవ్రామ్ హర్ష్కో, 2016లో ఫిజిక్స్‌లో బహుమతి అందుకున్న డండన్ ఎం హల్డానేలతో ఆయన చర్చిస్తారని వర్శిటీ పేర్కొంది.

'మీట్ షీన్' పోటీని ప్రారంభించిన షీన్

హైదరాబాద్: దక్షిణాసియాలో అతిపెద్ద ఎలక్ట్రానిక్ డ్యాన్స్ ఫెస్టివల్‌గా పేరున్న ''సన్‌బర్న్''కు ఫ్యాషన్ భాగస్వామిగా ఉన్న షీన్, అంతర్జాతీయ తారలైన అలెన్ వాకర్, క్రీవెల్లా వంటి వారిని కలుసుకునే అవకాశాన్ని కల్పించనుంది. ఇందుకోసం మీట్ షీన్ పేరిట పోటీని నిర్వహిస్తున్నామని, విజేతలు సన్‌బర్న్‌లో తారలను కలుసుకోవచ్చని తెలిపింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా ఈ పోటీలో పాల్గొనవచ్చని, 16 మంది విజేతలను ప్రకటిస్తామని వెల్లడించింది. సన్‌బర్న్ కోసం సరికొత్త దుస్తుల కలెక్షన్స్‌ను విడుదల చేశామని పేర్కొంది.

టయోటా కిర్లోస్కర్‌కు సీఎస్ఆర్ అవార్డు



బెంగళూరు: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో అత్యుత్తమంగా ఉన్నందున టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం)కు ఫోర్ వీలర్ విభాగంలో సీఎస్ఆర్ అవార్డు లభించింది. ముంబైలో అటోకార్ అవార్డుల ప్రదానోత్సవం జరుగగా, సంస్థ వైస్ ప్రెసిడెంట్ నవీన్ సోనీ, ఆటోకార్ ఎడిటర్ హోర్మజ్డ్ సొరాబ్జీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన అవార్డు లభించడం తమకు ఎంతో గర్వకారణమని, ఈ అవార్డు ఇచ్చిన ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా సమాజాభివృద్ధికి తమవంతు తోడ్పాటును అందిస్తామని అన్నారు.


పేటీఎంకు ఆర్‌బీఐ నుంచి ఊరట



న్యూఢిల్లీ: 2019 కొత్త ఏడాది ఆరంభంలో పేమెంట్ సేవల సంస్థ పేటీఎం పేమెంట్స్ బ్యాంకుకు భారీ ఊరట లభించింది. గత ఏడాది నిలిచిపోయిన బిజినెస్‌ను పునఃప్రారంభించుకునేందుకు రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈవాలెట్లను తెరుచుకునేందుకు, కొత్త కొస్టమర్ల నమోదుకు అనుతినిచ్చింది. దీంతో తన బ్యాంకింగ్ సేవలను మరింత మెరుగుపరచడానికి సంబంధిత వినియోగదారుల కేవైసీ ప్రాసెస్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది.

వన్97 కమ్యూనికేషన్స్, విజయ్శేఖర్ శర్మ సహ యాజమాన్యంలోని పేటీఎం బ్యాంకులో కెవైసీ నిబంధనలు ఉల్లంఘనల ఆరోపణలతో గత ఏడాది జూన్‌లో కొత్త కస్టమర్లను నమోదును ఆర్‌బీఐ నిలిపివేసింది. అలాగే బ్యాంక్ సీఈవో రేణు సత్తిని తొలగించి, కొత్త సీఈవో, ఎండీగా సతీష్ గుప్తాను నియమించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దాదాపు 32 సంవత్సరాల అనుభవం కలిగిన సతీష్ గుప్తా ఒక అనుభవజ్ఞుడైన బ్యాంకరు. నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా () తో చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం కూడా ఉంది.


ఎన్ఎండీసీ సైంటిస్టుకు డాక్టరేట్




హైదరాబాద్: ప్రభుత్వ రంగ ఖనిజ సంస్థ ఎన్ఎండీసీలో మినరల్ ప్రాసెసింగ్ విభాగంలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న జీ వెంకటేశ్వరరావుకు జేఎన్‌టీయూ కాలేజ్ డాక్టరేట్‌ను ప్రకటించింది. సబ్ గ్రేడ్ ఇనుప ఖనిజం నుంచి పిల్లెట్ గ్రేడ్ కాన్సన్‌ట్రేట్‌ను ఉత్పత్తి చేయడంపై సాధ్యాసాధ్యాలను ఆయన అధ్యయనం చేయగా ఈ గుర్తింపు లభించింది. కరీంనగర్ జిల్లాలోని జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్ మర్కండేయ పర్యవేక్షణలో తాను ఈ అధ్యయం చేసినట్టు వెంకటేశ్వరరావు తెలిపారు.

2019లో సెలవులు ఇవి!

- జనవరి 15న సంక్రాంతి
- ఏప్రిల్ 6న ఉగాది
- సెప్టెంబర్ 2న వినాయక చవితి
- అక్టోబర్ 8న దసరా, 27న దీపావళి



న్యూఢిల్లీ: కొత్త సంవత్సరం వచ్చేసింది. ప్రపంచమంతా నూతన సంవత్సర వేడుకలను వైభవంగా జరుపుకుంటోంది. ఈ నేపథ్యంలో 2019లో వచ్చే సెలవులను ఓ సారి పరిశీలిస్తే...



జనవరి 1, మంగళవారం - నూతన సంవత్సరం
జనవరి 14, సోమవారం - భోగి
జనవరి 15, మంగళవారం - సంక్రాంతి
జనవరి 26, శనివారం - గణతంత్ర దినోత్సవం
మార్చి 4, సోమవారం - మహా శివరాత్రి
మార్చి 21, గురువారం - హోలీ
ఏప్రిల్ 5, సోమవారం - బాబూ జగ్జీవన్ రామ్ జయంతి (తెలంగాణకు మాత్రమే)
ఏప్రిల్ 6, శనివారం - ఉగాది
ఏప్రిల్ 14, ఆదివారం - శ్రీరామనవమి, డాక్టర్ అంబేద్కర్ జయంతి
ఏప్రిల్ 19, శుక్రవారం - గుడ్ ఫ్రైడే
జూన్ 5, బుధవారం - రంజాన్
జూన్ 6, గురువారం - రంజాన్ మరుసటి రోజు (తెలంగాణలో మాత్రమే)
జూలై 29, సోమవారం - బోనాలు (తెలంగాణలో మాత్రమే)
ఆగస్ట్ 12, సోమవారం - బక్రీద్
ఆగస్ట్ 15, గురువారం - స్వాతంత్ర్య దినోత్సవం
ఆగస్ట్ 24, శనివారం - కృష్ణాష్టమి
సెప్టెంబర్ 2, సోమవారం - వినాయక చవితి
సెప్టెంబర్ 10, మంగళవారం - మొహర్రం
సెప్టెంబర్ 28, శనివారం - బతుకమ్మ సంబురాలు మొదలు (తెలంగాణలో మాత్రమే)
అక్టోబర్ 2, బుధవారం - మహాత్మాగాంధీ జయంతి
అక్టోబర్ 6, ఆదివారం - దుర్గాష్టమి
అక్టోబర్ 8, మంగళవారం - దసరా
అక్టోబర్ 27, ఆదివారం - దీపావళి
నవంబర్ 10, ఆదివారం - మిలాద్
నవంబర్ 11, సోమవారం - గురునానక్ జయంతి
డిసెంబర్ 25, బుధవారం - క్రిస్మస్





కొత్త ఏడాదిని లాభాలతో ఆరంభించిన మార్కెట్లు

- చివరి సెషన్‌లో లాభాల్లోకి వెళ్లిన మార్కెట్లు
- 186 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 48 పాయింట్లు పెరిగిన నిఫ్టీ



ముంబై: కొత్త ఏడాది తొలి రోజున దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలను మూటగట్టుకున్నాయి. మంగళవారం నాటి ట్రేడింగ్ ఆరంభంలో తడబాటుకు గురైనా, చివరి సెషన్‌లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో లాభాల్లోకి వెళ్లాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 186 పాయింట్లు లాభపడి 36,254కు పెరిగింది. నిఫ్టీ 48 పాయింట్ల లాభంతో 10,910 వద్ద స్థిరపడింది. భారతీ ఎయిర్ టెల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారత్ పెట్రోలియం, ఇన్ఫ్రాటెల్, యస్ బ్యాంక్, ఐసీసీఐసీ బ్యాంక్, హీరో మోటో కార్ప్, బజాజ్ ఆటో, కోల్ ఇండియా తదితర కంపెనీలు లాభాలను మూటగట్టుకున్నాయి. టాటా స్టీల్, ఓఎన్జీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్టీపీసీ, ఏసియన్ పెయింట్స్, వేదాంత, హెచ్సీఎల్ తదితర కంపెనీలు నష్టపోయాయి.

రూ. 200 పెరిగిన బంగారం ధర

న్యూఢిల్లీ: కొత్త ఏడాది మొదటి రోజున బంగారం, వెండి ధరలు పైకి ఎగబాకాయి. వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడంతో ఈరోజు బులియన్ మార్కెట్లో పది గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర రూ.200 పెరిగి రూ.32,470కి చేరింది. అదే బాటలో వెండి ధర కూడా పెరిగింది. కేజీ వెండి ధర రూ.150 పెరిగి రూ.39,250గా ఉంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి వెండికి డిమాండ్ పెరిగినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. 2018లో బంగారం ధరలు పెరిగాయి. ఏడాది మొత్తంలో పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధరపై రూ.1870 దాకా పెరిగింది. దాదాపు 6.15శాతం పెరిగినట్లు. 2017 డిసెంబరు 30వ తేదీన పది గ్రాముల బంగారం ధర రూ.30,400గా ఉండగా 2018 చివరకు అది రూ.32,270కి చేరింది. అలాగే 2018లో కేజీ వెండి ధరపై రూ.880 దాకా తగ్గింది. అంటే దాదాపు 2.2శాతం తగ్గినట్లు.

మరింత తగ్గిన జీఎస్టీ వసూళ్లు

న్యూఢిల్లీ: అంత క్రితం నెలతో పోల్చుకుంటే డిసెంబరు నెల వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) వసూళ్లు మరింత తగ్గాయ్. నవంబరు నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.97,637కోట్లు రాగా.. డిసెంబరు నెలలో కేవలం రూ.94,726 కోట్లు మాత్రమే వచ్చాయి. డిసెంబరు 30, 2018 నాటికి దాఖలయిన మొత్తం జీఎస్టీఆర్-3బీ రిటర్న్‌ల సంఖ్య 72.44 లక్షలుగా ఉన్నట్లు కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది. కేంద్ర జీఎస్టీ కింద రూ.16,442కోట్లు వసూలు కాగా రాష్ట్ర జీఎస్టీ కింద రూ.22, 459 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ(ఐజీఎస్టీ) రూ.47,936కోట్లు, సెస్ కింద రూ.7,888కోట్లు వసూలు అయ్యాయి. ఐజీఎస్టీ నుంచి సీజీఎస్టీకి రూ.18,409కోట్లు, ఎస్‌జీఎస్టీకి రూ.14,793కోట్లను ప్రభుత్వం కేటాయించింది. డిసెంబరు 2018లో వసూలైన రెవన్యూ మొత్తం మదింపు తర్వాత సెంట్రల్ జీఎస్టీ రూ.43,851 కోట్లు కాగా.. రాష్ట్ర జీఎస్టీ రూ.46,252కోట్లుగా ఉంది. గతేడాది రెండు సార్లు జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల మార్క్‌ను దాటాయి. ఏప్రిల్‌లో రూ.1.03 లక్ష కోట్లు, మేలో రూ.94,016 కోట్లు, జూన్‌లో రూ.95,610 కోట్లు, జులైలో రూ.96,483 కోట్లు, ఆగస్టులో రూ.93,960 కోట్లు, సెప్టెంబరులో రూ.94,442 కోట్లు, అక్టోబరులో రూ.1,00,710 కోట్లు, నవంబరులో రూ.97,637 కోట్లు వచ్చాయి.

విస్తరణ ప్రణాళికల్లో రియల్ మీ

హైదరాబాద్: ప్రముఖ స్మార్ట్‌బ్రాండ్ రియల్ మీ 2019లో ఇండియాలో విస్తరణ ప్రణాళికలే లక్ష్యంగా 150 నగరాలు, పట్టణాలకు విస్తరించనుంది. యంగ్ బ్రాండ్‌గా ఉన్న సంస్థ ఆఫ్‌లైన్ రిటెయిలర్లతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా కొత్త సంవత్సరంలో 20 వేల ఔట్‌లెట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్టు సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మాధవ్ వెల్లడించారు. వినియోగదారులకు అత్యుత్తమ అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని అన్నారు. నూతన కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా కస్టమర్లకు తగిన మొబైల్స్ అందించడమే తమ లక్ష్యమని అన్నారు.

నెల్లూరులో మిత్సుబిషి ఎంఈక్యూ కూలింగ్ ప్లానెట్



నెల్లూరు: గృహ, ఎలక్ట్రానిక్ ఉపకరణాల సంస్థ మిత్సుబిషి ఎలక్ట్రిక్, నెల్లూరుతో తమ ఎంఈక్యూ కూలింగ్ ప్లానెట్‌ను ప్రారంభించింది. చానల్ భాగస్వామి సాయి ప్రతాప్ ఎయిర్ కండిషనర్స్ ద్వారా, నగరంలోని మాగుంట లే అవుట్‌లో ఈ ప్లానెట్‌ను సంస్థ డైరెక్టర్ యోజో ఇటు ప్రారంభించారు. ఈ ప్రాంత వాసులకు విస్తృత పరిధిలోని ప్రొడక్టులను అందించడమే లక్ష్యంగా ఈ సెంటర్‌ను ప్రారంభించామని ఆయన అన్నారు. ఇక్కడ కస్టమర్లు తమ ఉత్పత్తులను వాడి పరిశీలించి, అనుభూతిని చెందవచ్చని తెలిపారు.

మాయావతి ఒత్తిడికి తలొగ్గిన కాంగ్రెస్

- భారత్ బంద్ సందర్భంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలన్న మాయావతి
- లేని పక్షంలో మద్దతుపై పునరాలోచిస్తామంటూ హెచ్చరిక
- కేసులను ఉపసంహరించేందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుముఖత

న్యూఢిల్లీ: గత ఏప్రిల్ లో జరిగిన భారత్ బంద్ సందర్భంగా నమోదు చేసిన కేసులను ఉపసంహరించేందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. కేసుల ఉపసంహరణకు సిఫారసు చేస్తామని తెలిపింది. మధ్యప్రదేశ్ న్యాయశాఖ మంత్రి పీసీ శర్మ మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా రాజకీయ దురుద్దేశంతో బీజేపీ నమోదు చేసిన కేసులన్నింటినీ ఉపసంహరించనున్నామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగారుస్తున్నరనే ఆరోపణలతో ఏప్రిల్ 2న భారత్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలువురిపై కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, కేసులను ఎత్తివేయాలని మధ్యప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలను బీఎస్పీ అధినేత్రి మాయావతి కోరారు. కేసులు ఎత్తివేయని పక్షంలో మద్దతు కొనసాగింపుపై పునరాలోచిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, కేసులను ఎత్తివేసేందుకు కమల్ నాథ్ సర్కారు సిద్ధమైంది.

షాకింగ్ కామెంట్స్ చేసిన మాయావతి: గత ఏప్రిల్ నెలలో నిర్వహించిన భారత్ బంద్ సందర్భంగా రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో దళితులపై నమోదైన కేసులను ఎత్తి వేయాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని... కేసులను ఎత్తి వేయకపోతే, మద్దతుపై తాము పునరాలోచిస్తామని హెచ్చరించారు. ఏ ఒక్క హామీని బీజేపీ నిలబెట్టుకోలేదని... బీజేపీ మాదిరే కాంగ్రెస్ వ్యవహరించరాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ప్రకటనలకే పరిమితం కాకూడదని మాయావతి చెప్పారు. హామీలను ఇవ్వడంలో కాంగ్రెస్, బీజేపీలను ఒకే నాణేనికి రెండు వైపులుగా ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ మరకను తొలగించుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పైనే ఉందని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

జీడి కార్మికులకు చేయూత



అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు. పార్టీ పతాకావిష్కరణ : పాదయాత్ర ప్రారంభానికి ముందు దెప్పూరు శివారులోని శిబిరం వైఎస్సార్ కాంగ్రెస్ పతాకాన్ని జననేత ఆవిష్కరించారు.

కేక్ కటింగ్ : 2019 సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని పార్టీ అభిమానులు, కార్యకర్తలు తీసుకువచ్చిన భారీ కేక్‌ను యాత్ర ప్రారంభంలో శిబిరం బయట వైఎస్ జగన్ కేక్ కట్ చేశారు. మరిన్ని పతాకావిష్కరణలు : ఆ తర్వాత వంకులూరు క్రాస్, చిన్నవంకులూరు, అనకాపల్లి క్రాస్ మీదుగా రంగోయి క్రాస్ చేరుకున్న జననేతకు స్థానికులు స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేస్తూ ముందుకు కదిలిన ఆయన గ్రామంలో పతాకాన్ని ఆవిష్కరించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు ఈకార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం రామ్‌నగర్‌తోపాటు, తిమ్మలబిడిలో జననేత పార్టీ పతాకాలను ఆవిష్కరించారు.

'తిత్లీ' సహాయం లేదు : కాగా శ్రీరాంనగర్‌లో జననేతను కలిసిన స్థానిక మహిళలు పలు సమస్యలు ప్రస్తావించారు. తిత్లి తుపాను వల్ల ఎంతో నష్టపోయినా ప్రభుత్వం ఆదుకోలేదని, ఇప్పటికీ మంచినీరు సరఫరా కావడంలేదని వారు తెలిపారు. మరోవైపు పరిహారంగా ఇచ్చిన చెక్కులు చెల్లలేదని, ఒక్క రూపాయి కూడా ఖాతాల్లో జమకాలేదని శ్రీరాంనగర్ మహిళలు వివరించారు.

ఘనస్వాగతం : ఆ తరువాత బహాడపల్లి చేరుకున్న జగన్‌కు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఆయనను చూసేందుకు ఊరూ వాడా కదలివచ్చింది. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు, వృద్ధులు రహదారులపై బారులు తీరి రాజన్నబిడ్డను స్వాగతించారు.

ప్రజాసంఘాలతో భేటీ : గ్రామంలో పాదయాత్ర సందర్భంగా ప్రజా సంఘాల నాయకులతో జగన్ భేటీ అయ్యారు. తిత్లి తుపాన్‌లో నష్టపోయిన వారిని ఆదుకోని ప్రభుత్వం పరిహా పేరుతో పరిహాసం చేస్తుందని వారు ఆక్షేపించారు. తుపాను బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారితో పాటు, సహాయం అందలేదని ప్రశ్నించిన వారిపైనా కేసులు నమోదు చేశారని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. తుపాను సహాయం, పరిహారం టీడీపీ వారికి తప్ప మరెవరికీ అందలేదని వారు ఆరోపించారు. మహేంద్రతనయ నది ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నీటిని ఎలాగైనా జంతిబంద వరకు తరలిస్తే, ఉద్దానం ప్రాంతంలో నీటి సమస్య పరిష్కారమవుతుందని, ఇంకా కిడ్నీ వ్యాధులను కూడా అరికట్టవచ్చని ప్రజా సంఘాల నాయకులు సూచించారు.

పార్టీ అధికారం చేపడితే ఆ కేసులు ఎత్తివేయడంతో పాటు, తిత్లి తుపానులో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ మేలు చేస్తామని, సహాయం అందిస్తామని ఈసందర్భంగా జననేత హామీ ఇచ్చారు.

కేటగిరీ మార్చండి : మరోవైపు యాదవ సంఘం ప్రతినిధులు కూడా పాదయాత్రలో వైఎస్ జగన్‌ను కలిసి సమస్యలు వివరించారు. తమను బీసీ–డీ కేటగిరీ బీసీ –ఏ లోకి మార్చాలని, తెలంగాణలో యాదవులకు అమలు చేస్తున్న పథకాలను ఏపీలో కూడా అమలు చేయాలని వారు వినతిపత్రం ఇచ్చారు.

జీడి పిక్కల కార్మికులు : బహాడపల్లిలో పాదయాత్ర సందర్భంగా జీడిపిక్కల కార్మికులు పల్వింగ్ కేంద్రంలో పని చేస్తున్న కార్మికులను కలిసిన జగన్ కాసేపు వారితో గడిపి యోగక్షేమాలు విచారించారు. సమస్యలు తెలుసుకున్నారు. రోజంతా నిలబడి పని చేస్తూ ఎంతో కష్టపడినా కనీసం రూ.200 కూడా గిట్టుబాటు కావడం లేదని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఈసందర్భంగా మహిళా కార్మికులు వెల్లడించారు. అంతే కాకుండా నిలబడి పని చేయడం అనారోగ్యం పాలవుతున్నామని వారు ఆవేదన చెందారు. అంతే కాకుండా చేతివేళ్లు నలిగిపోవడంతో రేషన్‌షాపుల్లో వేలిముద్రలు (బయోమెట్రిక్) సరిగా రావడంలేదని, దీంతో బియ్యం రావడంలేదని వారు ఆయనకు మొరపెట్టుకున్నారు. ఎలాగైనా ఆదుకోవాలని వారు వేడుకున్నారు. జీడిపిక్కలు సేకరించి చే స్తున్న పల్వింగ్‌లో తమకు కూడా ఏమాత్రం లాభం రావడంలేదని అందుకే కూలీలకు ఎక్కువ మొత్తం ఇవ్వలేకపోతున్నామని కేంద్రం నిర్వాహకులు తెలిపారు. జీడిపిక్కల పల్వింగ్‌కు ఇటీవలే అధునాతన యంత్రాలు వచ్చాయని వాటిని సబ్సిడీతో ఇప్పిస్తే కూలీలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా కూలీలతో మాట్లాడిన విపక్షనేత వారికి నవరత్నాల పథకం గురించి చెప్పారు. పార్టీ అధికారం చేపడితే 45 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు వైఎస్సార్ చేయూత పథకంలో నాలుగేళ్లలో రూ.75 వేల సహాయం చేస్తామని తెలిపారు. అలాగే నిర్వాహకుల సమస్యలు కూడా పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం నల్లబొడ్లూరు శివారు శిబిరం చేరుకున్న జగన్ అక్కడ భోజన విరామం కోసం ఆగారు. విరామం తరువాత తిరిగి బయలుదేరిన జననేతకు ప్రజలు నీరాజనం పలికారు.

ఒరియా బ్రాహ్మణుల భేటీ : మరో వైపు ఒరియా బ్రాహ్మణ సంఘం నాయకులు కూడా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కలసి సమస్యలు చెప్పుకునానరు. ఉపాధి కోసం ఇక్కడికి వచ్చామని ప్రభుత్వం నుంచి ఏవిధమైన చేయూతలేదని వారు తెలిపారు.

ఖరీఫ్ నాటికి కాళేశ్వరం



కరీంనగర్–సూర్యప్రధానప్రతినిధి : రెండోసారి ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తొలి అధికార పర్యటనలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను సంద ర్శించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం మేడిగడ్డకు చేరుకున్న కేసిఆర్ ప్రాజెక్టు పనుల పురోగతిని ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని ఆరా తీశారు. బ్యారేజి పనులుసకాలంలో పూర్తి చేసేలా అధికారులకు పలు సూచనలు చేశారు. మేడిగడ్డ పంపుహౌస్ నిర్మాణ పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతు రాష్టానికి వరప్రదాయినిగా ఉన్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా ఎట్టి పరిస్థితుల్లోను వచ్చే ఖరీఫ్ ఆయకట్టుకు నీళ్లిచ్చేలా కృషి చేస్తానన్నారు. జూన్‌లో వర్షాలు మొదలై గోదావరిలో నీటి ప్రవాహాలు ఉదృతం అయ్యే నాటికి ప్రధాన పనులన్నింటిని పూర్తి చేసి మిడ్‌మానేరు వరకు నీటిని తరలించే లక్ష్యంతో ముందుకెళ్తామన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లబ్యారేజిలు పంపుహౌజ్‌లను పూర్తి చేసి కనిష్టంగా 90టీఎంసిల నీటిని ఎల్లంపల్లికి అటు నుంచి మిడ్‌మానేరుకు తరలించే ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరు వరకు ఉన్న మూడు ప్యాకేజిల పనులు ఆశాజనకంగా ఉన్నా, ఎగువనా బ్యారేజి, పంపుహౌజ్‌పనులపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కేసిఆర్ హెచ్చరించారు. పనులన్నింటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటిని పరిశీలించి అక్కడ ఉన్న అధికారులకు మార్గదర్శనం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా 13 జిల్లాలో 18.25 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజి నుంచి 195 టీఎంసిల గోదావరి నీటిని ఎత్తిపోసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని, ఇందులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలతో పాటు పంపుహౌజుల నిర్మాణాలు ఇంకా పూర్తి కావల్సి ఉందన్నారు. మేడిగడ్డ బ్యారేజి పరిధిలో తొలి నుంచి పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ 85 గేట్లు అమర్చవలసి ఉండగా ప్రస్తుతం 6గేట్లే అమర్చారని మిగితా గేట్లు అమర్చే పక్రియ యుద్ధప్రాతిపదికన చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో జూన్‌కు ముందే ఈ పనులన్నింటిని పూర్తి చేసి ఎల్లంపల్లికి నీటిని తరలించాలని కేసిఆర్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఏరియల్ వ్యూ ద్వారా మేడిగడ్డ బ్యారేజి పనులను కేసిఆర్ పరిశీలించారు. కేసిఆర్ వెంట సిఎస్ ఎస్కే జోషి, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, డీజిపి మహేంధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిలు ఉన్నారు.

కన్నెపల్లి పంపుహౌస్ పనులను పరిశీలించిన సీఎం : మేడిగడ్డ బ్యారేజి పనులను పరిశీలించారు. కేసిఆర్ అక్కడి నుంచి కన్నెపల్లి పంపుహౌస్ చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించిన కేసిఆర్ అధికారులను అడిగి పనుల పురోగతిపై ఆరా తీశారు. పంపుహౌజు పనుల పురోగతిపై కేసిఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి కల్లా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడి నుంచి ఆయన అన్నారం బ్యారేజికి చేరుకొనున్నారు.

కరీంనగర్‌లో కేసిఆర బస : ప్రాజెక్టుల బాట పట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మంగళవారం రాత్రి కరీంనగర్ జిల్లాలోని తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌లో బస చేశారు. ఆయన రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ ఆహ్మద్, జిల్లా పోలిసు కమీషనర్ కమలాసన్‌రెడ్డిలతో పాటు జిల్లాలోని ప్రజాప్రతినిధులు కేసిఆర్‌కు స్వాగతం పలికారు. కేసిఆర్ బుధవారం జగిత్యాల జిల్లాలోని పలు పంపుహౌజ్‌ల నిర్మాణ పనులను పరిశీలించి, సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన సందర్భంగా ఉమ్మడి కరీంనగర్‌జిల్లాలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆయా జిల్లాల పోలీసు అధికారులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

మోగిన నగారా!



ఆయన విజ్ఞప్తి చేశారు. అదేరోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని, అనంతరం ఉప సర్పంచ్‌ను వార్డుమెంబర్లచే ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,13, 190 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ రోజే ఓట్ల లెక్కింపు పూర్తిచేసి ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.

బ్యాలెట్ పేపర్లో నోటా గుర్తు : ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పత్రాల్లో నోటా గుర్తు ఉంటుందని నాగిరెడ్డి వెల్లడించారు. తొలి విడతలో 4480 గ్రామ పంచాయతీలకు, రెండో విడతలో 4137 పంచాయతీలకు, మూడో విడతలో 4115 గ్రామ పంచాయతీలకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్‌లుగా పోటీ చేసిన అభ్యర్థులు (జనరల్) రూ.2000, రిజర్వుడు కేటగిరీ అయితే రూ.1000, వార్డు మెంబర్ (జనరల్) రూ.500, రిజర్వుడు అభ్యర్థి అయితే రూ.250 చొప్పున ధరావతుగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఖర్చుకు పరిమితి విధించినట్టు నాగిరెడ్డి స్పష్టంచేశారు. 5వేల జనాభా దాటిన పంచాయతీలైతే అభ్యర్థులు రూ.2,50,000 మించి ఖర్చు చేయరాదని, 5వేలు కంటే తక్కువ జనాభా కల్గిన గ్రామ పంచాయతీలైతే 1,50,000గా నిర్ణయించినట్టు తెలిపారు. పరిమితికి మించి ఖర్చుచేస్తే పదవి కోల్పోవాల్సి వస్తుందని నాగిరెడ్డి హెచ్చరించారు.

తొలి విడత ఎన్నికలు : తొలివిడతలో 4480 పంచాయితీలు, 39,832 వార్డులకుగాను, జనవరి 7న నోటీస్ ఇవ్వనున్న రిటర్నింగ్ అధికారులు 7 నుంచి 9 వరకు నామినేషన్ల స్వీకరణ, 10న నామినేషన్ల పరిశీలన 11న ఆర్డీవోలకు అప్పీలు చేసేందుకు అవకాశం, 12న ఆర్డీవోలచే అప్పీల పరిష్కారం, 13న నామినేషన్ల ఉపసంహరణ, 21 పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.

రెండో విడత ఎన్నికలు : తొలివిడతలో 4137పంచాయితీలు, 36620 వార్డులకుగాను జనవరి 11న నోటీస్ ఇవ్వనున్న రిటర్నింగ్ అధికారులు 11 నుంచి 13 వరకు నామినేషన్ల స్వీకరణ, 14న నామినేషన్ల పరిశీలన 15న ఆర్డీవోలకు అప్పీలు చేసేందుకు అవకాశం, 16న ఆర్డీవోలచే అప్పీల పరిష్కారం, 17న నామినేషన్ల ఉపసంహరణ, 25న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.

మూడో విడత ఎన్నికలు : తొలివిడతలో 4115పంచాయితీలు, 36718 వార్డులకుగాను, జనవరి 16న నోటీస్ ఇవ్వనున్న రిటర్నింగ్ అధికారులు 16 నుంచి 18 వరకు నామినేషన్ల స్వీకరణ, 19న నామినేషన్ల పరిశీలన 20న ఆర్డీవోలకు అప్పీలు చేసేందుకు అవకాశం, 21న ఆర్డీవోలచే అప్పీల పరిష్కారం, 22న నామినేషన్ల ఉపసంహరణ

అంధవిద్యార్థులతో కేటీఆర్ న్యూఇయర్ వేడుకలు

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు,పార్టీ నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అంధ విద్యార్థినీలతో కలిసి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేక్ కట్ చేసి వారికి తినిపించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్‌ను ఈసందర్భంగా పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసిన కేటీఆర్ అందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పుష్పగుచ్ఛాలతో కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నా కులానికే తొలి ప్రాధాన్యత.. ఆ తర్వాతే సమాజం

సంచలన వ్యాఖ్యలు చేసిన మమతా భూపేష్



న్యూఢిల్లీ: రాజస్థాన్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మమతా భూపేష్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. తన కులం అభివృద్ధి కోసం కృషి చేయడమే తన తొలి ప్రాధాన్యత అని అన్నారు. అందరి సంక్షేమం కోసం పని చేస్తానని... అయితే తన కులానికే తన తొలి ప్రాధాన్యత అని, ఆ తర్వాతే సమాజమని చెప్పారు. అల్వార్ జిల్లాలోని రేణి పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.








మన హైకోర్టు మనదే


న్యాయమూర్తి తెలంగాణకు కేటాయించిన ఇతర న్యాయమూర్తుల తో హైకోర్టు ఆవరణలో ప్రమాణ స్వీకారం చేయించారు. హైకోర్టు విభజన అనంతరం ప్రధాన న్యాయమూర్తితో సహ 13 మంది న్యాయమూర్తులను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు. జస్టిస్ రాఘవేంద్ర చౌహన్ , జస్టిస్ రామసుబ్రమణ్యం, జస్టిస్ వెంకట సంజయ్ కుమార్ , జస్టిస్ రామచంద్రరావు, జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, జస్టిస్ నవీన్ రావు, జస్టిస్ కోదండరాం చౌదరి, జస్టిస్ శివశంకర్ రావు, జస్టిస్ షమీమ్ అక్తర్, జస్టీస్ కేశవరావు, జస్టిస్ అభినంద్ షావలి, జస్టిస్ అమర్ నాథ్ గౌడ్ లు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యామూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు, మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, డిజిపి మహేందర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు అంజనీ కుమార్ , మహేష్ భగవత్ , తేజ్ దీప్ కౌర్ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఎం.రఘునందన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, హైకోర్టు ఉద్యోగులు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన న్యాయమూర్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ప్రమాణస్వీకారం అనంతరం రాధాకృష్ణన్ కు సీఎం కేసీఆర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అత్యంత ఘనంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిల ప్రమాణస్వీకారోత్సవం : విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిల ప్రమాణ స్వీకార వేడుకలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా సభా వేదికకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేరుకుని గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌కు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మరియు 13 మంది జడ్జిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్ మొదట ప్రమాణస్వీకారం చేయగా తదనంతరం న్యాయమూర్తులుగా జస్టిస్ ఎస్వీ భట్, జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ ఎం.సీతారామ మూర్తి, జస్టిస్ యూ.దుర్గాప్రసాదరావు, జస్టిస్ టి.సునీల్ చౌదరి, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి, జస్టిస్ జి.శ్యాంప్రసాద్, జస్టిస్ జె.ఉమాదేవి, జస్టిస్ ఎన్. బాలయోగి, జస్టిస్ టి.రజని, జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, జస్టిస్ కె.విజయలకీ, జస్టిస్ ఎం. గంగారావులు ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సి.మానవేంద్రనాథ్‌రాయ్ రాష్ట్రపతి నోటిఫికేషన్ ప్రొసీడింగ్స్‌ను వేదిక పై చదివి వినిపించారు. తదనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించిన తదుపరి గవర్నర్ చేతులమీదుగా న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం కార్యక్రమాన్ని ముగించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీత తెలియజేశారు. హైకోర్టు జడ్జిల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, నక్కా ఆనంద్ బాబు, జిల్లా కలెక్టర్ బి.లకీకాంతం, పలువురు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





ఇదో చారిత్రాత్మక ఘటన...



కొత్త చరిత్ర మొదలైంది:చీఫ్ జస్టిస్ ప్రవీణ్ కుమార్

అమరావతి,సూర్యబ్యూరో: సీఎం క్యాంప్ ఆఫీస్‌లో నవ్యాంధ్ర తాత్కాలిక హైకోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. హైకోర్టు ప్రారంభోత్సవానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్వీ రమణ, చీఫ్ జస్టిస్ ప్రవీణ్‌కుమార్, సీఎం చంద్రబాబు, మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమ హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇదో చరిత్రాత్మక ఘటన కొత్త చరిత్ర మొదలైందని తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జిల మార్గదర్శకత్వంలో పనిచేస్తా నన్నారు. అద్భుతమైన రాజధాని నిర్మాణం జరుగుతోందని అన్ని వర్గాల అభ్యు న్నతికి కృషి చేయడం బాధ్యతగా భావిస్తున్నానని ప్రవీణ్‌కుమార్ చెప్పుకొచ్చారు.



సిద్దిపేట ప్రజలే నా కుటుంబ సభ్యులు :హరీష్‌రావు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిద్దిపేట నియోజకవర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులని రాష్ట్ర భారీనీటిపారుదలశాఖ మాజీమంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటలోని సంక్షేమ హాస్టల్ లో హరీశ్ రావు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల మధ్య వేడుకలు జరుపుకోవడం గొప్ప ఆనందాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్థులను తన కుటుంబ సభ్యులుగా భావించి వారి దగ్గరికి వచ్చానన్నారు. ఈ హాస్టల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఇది 14 వ సంవత్సరం ఆయన పేర్కొన్నారు. ఆరోజు వాళ్ళ కష్టాలను కళ్లారా చూశానని, కొద్ది కొద్దిగా హాస్టల్ ను భాగు చేసుకున్నామని తెలిపారు. పూర్వ విద్యార్థుల నుంచి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ప్రేరణ పొందాలని సూచించారు. సిద్దిపేట లో ఎస్సీ, ఎస్టీ, బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసుకున్నామన్న ఆయన, తన నెల జీతం మీకు ఇస్తానని చెప్పారు. కావాల్సిన కంప్యూటర్లు తెచ్చుకోవాలని సూచించారు. దేశంలోనే సన్న బియ్యం తో అన్నం పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు 40 లక్షల రూపాయల గ్రాంట్ ఇస్తున్న రాష్ట్రం కూడా తెలంగాణ ఒక్కటేనన్నారు. పట్టుదలతో చదివితే ఏదైనా సాధించగలమన్న హరీష్‌రావు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, జన్మనిచ్చిన తెలంగాణ నేల గర్వపడేలా విద్యార్థులు చదవాలన్నారు. మీకు ఉద్యోగాలు వస్తే కుటుంబ సభ్యుడిలా గర్విస్తానని చెప్పారు. ప్రతి సంవత్సరం కుటుంబంతో గడపకున్నా మీతో గడుపుతానని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సాధించే క్రమంలో కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో పని చేశారన్నారు. అదే పట్టుదలతో నేను లక్ష మెజారిటీ సాధించానని తెలిపారు. 2019 సంవత్సరం మీ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాని హరీష్‌రావు తెలిపారు.

నేటి నుంచి జన్మభూమి-మాఊరు

- నాలుగున్నరేళ్ల అభివృద్ధిపై పదిరోజుల పాటు చర్చ
- జనవరి 2 నుంచి 11 వరకు ఆరో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం
- శ్వేతపత్రాలపై చర్చతో పాటు, ఆయా గ్రామాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన వ్యూహ ప్రణాళిక
- పదిరోజుల పాటు ప్రజలకు అవగాహన



అమరావతి, సూర్యప్రధానప్రతినిధి : రెండు దశాబ్దాల క్రితమే ప్రజలకు వద్దకు పాలన తీసుకువెళ్లిన తెలుగుదేశం ప్రభుత్వం మరో దఫా అదే మార్గంలో పయనిస్తోంది. జనవరి 2 నుంచి 11 వరకు ఆరో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ పదిరోజులు వివిధ అంశాలపై ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన శ్వేతపత్రాలపై చర్చతో పాటు, ఆయా గ్రామాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన వ్యూహ ప్రణాళికను జన్మభూమి కార్యక్రమం చివరిరోజు వెల్లడిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామ సభల్లో ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అందిస్తున్న ఇతర సేవలపై పదిరోజుల పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తారు. సీఎం సందేశాన్ని సభలలో వినిపిస్తారు. గ్రామస్థాయిలో వివిధ పోటీలు నిర్వహించి, పురస్కారాలు అందిస్తారు. ఫుడ్ ఫెస్టివల్, 5కే రన్, సాంస్కృతిక కార్యక్రమాలు జన్మభూమి-మాఊరుకు అదనపు ఆకర్షణ. హెల్త్ క్యాంపులు, వెటర్నరీ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం సక్రమ నిర్వహణకు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.మొత్తం 13 జిల్లాల్లోని 51 రెవెన్యూ డివిజన్లలో 31 మంది ఐఏఎస్ అధికారులను కేంద్ర సర్వీసులకు చెందిన మరికొందరని నోడల్ అధికారులుగా నియమించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాల సమగ్ర ప్రణాళికల కోసం వివిధ శాఖలతో రాష్ట్ర ప్రణాళిక శాఖ సమన్వయం చేసుకుని, పర్యవేక్షిస్తుంది.

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో చర్చించే అంశాలు...

జనవరి 2: వయాడక్ట్ కరపత్రాల ఆవిష్కరణ. రాష్ట్ర పునర్విభజన అంశాలపై చర్చ.

జనవరి 3: రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, వృద్ధి రేటుపై చర్చ.

జనవరి 4: 100% రేషన్, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లికానుక, గృహ నిర్మాణం, ఉపకార వేతనాలు, వసతిగృహాలు, జ్ఞానభూమి, ఆదరణ, అన్న క్యాంటీన్లు, మధ్యాహ్న భోజన పథకం, పేదరికంపై గెలుపు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై చర్చ.

జనవరి 5:రైతు సంక్షేమం, పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ, అనుబంధ రంగాలు, ఆహార శుద్ధి రంగంపై చర్చ.

జనవరి 6:భూగర్భ జలాలు సహా జల వనరుల నిర్వహణ, పచ్చదనం, పునరుత్పాదక విద్యుత్, కాలుష్య నియంత్రణ,వాతావరణ మార్పులు, పర్యావరణ హిత కార్యక్రమాలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, విద్యారంగం, వైద్యం-ఆరోగ్యం, సూక్ష్మ పోషకాల పంపిణీ, ఐఎంఆర్, ఎంఎంఆర్‌పై చర్చ.

జనవరి 7: మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల వినియోగం, విద్య, వైద్యం, పోషకాహారం, తల్లీబిడ్డలు, చిన్నారుల సంరక్షణ కార్యక్రమాలపై చర్చ, ప్రోత్సాహకాల పంపిణీ.

జనవరి 8:గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన,గ్రామాల వారీగా స్టార్ రేటింగ్, వ్యర్థాలు-మురుగునీటి నిర్వహణ, సుస్థిర అభివృద్ధి సాధన, ఎల్‌ఈడీ వీధి దీపాలు, ఫైబర్ గ్రిడ్, రహదారుల అనుసంధానం, తాగునీరు, గ్యాస్ కనెక్షన్లు, ఓడీఎఫ్, విద్యాపరమైన వసతులపై చర్చ.


జనవరి 9:విద్యుత్, వనరుల అభివృద్ధి, ఓడరేవులు, జలరవాణా, విమానాశ్రయాలు, అమరావతి నిర్మాణం, రహదారుల అభివృద్ధిపై చర్చ.

జనవరి 10:పరిశ్రమలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, తయారీ పరిశ్రమ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక నగరాలు, నైపుణాభివృద్ధి, ముఖ్యమంత్రి యువనేస్తం, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, ఐటీ, ఐటీఈఎస్, ఫిన్‌టెక్, ఏవీజీసీ, పర్యాటకం అభివృద్ధిపై చర్చ.

జనవరి 11:సుపరిపాలన, ఆర్టీజీ, ఈ-ప్రగతి, ఈ-గవర్నెన్స్, శాంతి భద్రతలు, ఎక్సైజ్‌పై చర్చ.

ఈ కార్యక్రమం పదిరోజులు ముఖ్యమంత్రి 13 జిల్లాల్లోనూ పర్యటించి పలు గ్రామ సభల్లో పాల్గొంటారు. మొదటి రోజు చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు.

చంద్రబాబుకు పలువురు అధికారులు నాయకులు శుభాకాంక్షలు



అమరావతి, సూర్యప్రధానప్రతినిధి :అమరావతి సూర్య ప్రతినిధి: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడును మంగళవారం ఉండవల్లి ఆయన నివాసంలో క్లిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియేజేస్తున్న ఏపీఎన్జీవో నేతలుఅశోక్‌బాబు, రాష్ట్ర డీజీపీ ఆర్పీ ఠాకూర్,పలువురుప్రజ నిధులు, ఉన్నాతాధికారులు, నున్న గ్రామంలోని 'మానస మానసిక వికలాంగుల సంఘం'లో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులు.తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

కార్మికుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు



అమరావతి, సూర్యప్రధానప్రతినిధి :ఏపీసీఆర్ డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ సెక్రెటరియట్ అండ్ హెచ్ ఓ డి టవర్స్ దగ్గర మంగళవారం కార్మికుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. నూతన సంవత్సరంలో పనులను ప్రణాళిక ప్రకారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంతో కష్టపడి పనులు చేస్తున్న కార్మికులను అభినందించారు. ఎల్ అండ్ టి చేపట్టిన టవర్ 3 రాఫ్ట్ ఫౌండేషన్ కాంక్రీట్ పనులు పరిశీలించారు. ఎన్ సీ సీ చేపట్టిన జీఎడి టవర్ రాఫ్ట్ ఫౌండేషన్ కు సం బందించిన రాడ్స్ అమర్చే పనులు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఆర్ డీ ఏ సీ ఈ ఎంవీ రావు, ఎస్ ఈ జానీ బాషా తదితరులు పాల్గొన్నారు.

నిన్నటి ప్రగతి.. రేపటి విజన్ ను ఆవిష్కరించనున్న జన్మభూమి


- పదిరోజుల పండగకు సర్వం సిద్ధం
- పర్యవేక్షణకు డివిజన్ వారీగా నోడల్ అధికారులు
- శ్వేతపత్రాలపై ప్రజలకు అవగాహన
- తొలి రోజు కుప్పం గ్రామ సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

అమరావతి, సూర్యప్రధానప్రతినిధి :రాష్ట్రంలోని అట్టడగు స్థాయి వరకు సమగ్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి మా ఊరు ఆరవ విడత కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గడచిన నాలుగేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి ఫలాలను పొందిన లబ్దిదారుల వివరాలు , రాబోయే 5 ఏళ్లలో చేపట్టబోయే ప్రణాళిక రూపకల్పనకు ఈసారి జన్మభూమి మాఊరు కార్యక్రమం వేదిక కాబోతుంది. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా జరగని విధంగా ఒక వినూత్న పంథాలో 10 రోజుల పాటు జరిగే ఈ బృహత్ కార్యక్రమం పండగ వాతావరణం తలపించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు మార్గదర్శనం చేశారు. కుటుంబ వికాసం, సమాజ వికాసం అనే రెండు ప్రధాన సూత్రాల ఆధారంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా గడచిన 5 జన్మభూమి కార్యక్రమాల్లో చేపట్టిన అంశాలకు ఈసారి ఒక తుది రూపు ఇచ్చి రాబోయే రోజులకు ఇది మార్గదర్శనం కావాలనేదే ప్రభుత్వ సంకల్పం. మొత్తం మీద ప్రతి కుటుంబంలో ఆనందకరమైన వాతావరణం ఏర్పడలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. వ్యూహాత్మకమైన ప్రణాళికను ఖరారు చేసి, ఈ పది రోజుల పాటు అధికారులు, ప్రజాప్రతినిథులు అనుసరించాల్సిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇప్పటికే అన్ని స్థాయిలకు చేరవేసింది.

అభివృద్ధి, ప్రగతికి ఆధారం వయాడక్ట్ (వీ.ఐఏడీయూసీటీ) పద్దతి కింద దార్శనికత, కొత్త ఆవిష్కరణలు, పారదర్శకత, డిజటలీకరణ, ఊబరైజేషన్, సమ్మిళిత, సాంకేతిక సమాహారంతో ప్రజలలో అవగాహన పెంచుతారు. 2014 నుంచి సాధించిన విజయాలను లబ్దిదారుల పూర్తి వివరాలతో సహా ఆయా శాఖలు విస్తృతంగా ప్రచారం చేస్తాయి. సమాజ వికాసం, కుటుంబ వికాసమే లక్ష్యంగా ఈ నాలుగేళ్ల పనితీరును గ్రామసభలలో వివరిస్తారు. 2019 24 కు గానూ గ్రామ, వార్డు సభలలో ప్రణాళికలను చర్చిస్తారు. వీటిపై చివరి రోజైనా జనవరి 11 న ఒక తీర్మానాన్ని ఆమోదించి ప్రణాళికను ప్రకటిస్తారు.వీటన్నింటిని సమన్వయం చేసుకునేందుకు మండల/ మున్సిపల్ అధికారుల బృందాలు గ్రామ పంచాయితీ / వార్డులలో పర్యటిస్తూ ఒక క్రమ పద్ధతిలో గ్రామ సభలు నిర్వహిస్తారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో మండల, గ్రామ స్థాయి బృందాలు గత నాలుగేళ్లలో అమలు చేసిన పథకాల లబ్దిదారుల వివరాలను గ్రామ సభలకు సమర్పించి వాటిపై చర్చిస్తారు. సంతృప్తి ఏ మేరకు ఆయా పథకాల పట్ల ఉందన్న విషయాన్ని ఆర్టీజీఎస్ సమకూర్చిన వివరాలను సభలలో చర్చిస్తారు.

2014 నుంచి సాధించిన ప్రగతిని గ్రామ సభల సందర్భంగా ప్రదర్శించాల్సి ఉంటుంది. జన్మభూమి జరిగే 10 రోజులు అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలతో పాటు విజ్ఞాన, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.ప్రతి రోజూ ప్రార్ధనతో ప్రారంభమయ్యే జన్మభూమి కార్యక్రమంలో.. ముఖ్యమంత్రిగారి సందేశాన్ని ముందుగా వినిపిస్తాం. దీన్ని ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా అందరు వీక్షించే అవకాశం ఉంది.

శ్వేతపత్రాలపై చర్చ :జన్మభూమి సభల్లో ముఖ్యమంత్రి గారి సందేశం తర్వాత శ్వేత పత్రాలపై చర్చ ఉంటుంది. ఇప్పటికే ప్రభుత్వం గడచిన 10 రోజులు 10 శ్వేత పత్రాలను విడుదల చేసింది. ఈ 10 అంశాలను క్లుప్తంగా గ్రామ సభల్లో వివరించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు.గ్రామాలు, వార్డుల ప్రగతి ప్రణాళికలపై సమాలోచనలు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే వినతులను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేస్తారు.ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నారు. అదే సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాత్రం ఆరోగ్య సేవల యథావిధిగా కొనసాగుతాయి. చంద్రన్న సంచార చికిత్స బృందాలను, ఆయుష్ వైద్య బృందాల సేవలను జన్మభూమిలో విస్తృతంగా వినియోగించనున్నారు.జన్మభూమి-మాఊరు గ్రామసభలలో ఉన్న వాస్తవాలను, ఇబ్బందులను ప్రజలకు చెబుతూనే ప్రభుత్వం సాధించిన ప్రగతిని కూడా వివరిస్తారు. ప్రతి జిల్లాలో బాగా జరిగిన కార్యక్రమాలను టాప్ టెన్ అభివృద్ధి కార్యక్రమాలుగా ప్రచారం చేస్తారు.నాలుగున్నర ఏళ్ల పాటు చేసిన అభివృద్ధి సమాహారంగా ఈ జన్మభూమి ఉండబోతుంది.ప్రభుత్వం ఏం చేసిందో చెప్పడమే కాకుండా.. సభల్లో వచ్చే సలహాలను రాబోయే రోజుల్లో ఎలా అమలు చేయాలనే అంశాలను చర్చిస్తారు.ఈ జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో లబ్ధిదారులకు స్ప్లిట్ రేషన్ కార్డులు అందజేయనున్నారు. జన్మభూమి గ్రామ సభలలో పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం అవగాహన కల్పించనున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తృత్వం/ వ్యాసరచన/ చిత్రలేఖనం/ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు.పోటీల్లో విజేతలకు చివరి రోజున పర్యాటక, సాంస్కృతిక శాఖ బహుమతులు అందజేస్తుంది.ఈ 10 రోజుల చర్చించిన మేరకు గ్రామ అభివృద్ధి ప్రణాళికను ఆమోదించి గ్రామ దార్శనిక పత్రాన్ని ఖరారు చేస్తారు.ప్రతి మండల కేంద్రంలో, మున్సిపాలిటీలో ఈ నెల 6 వ తేదీన ఉదయం 6.30 నుంచి 7.30 వరకు 5 కె రన్ నిర్వహిస్తారు.నోడల్ అధికారులు : ఈ జన్మభూమి మా ఊరు 6 వ విడత కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ ల వారీగా నోడల్ అధికారులను ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రపునేటా ఉత్తర్వులు జారీచేశారు. మొత్తం 13 జిల్లాల్లోని 51 రెవెన్యూ డివిజన్ లలో 31 మంది ఐఏఎస్ అధికారులు, 12 మంది ఐఎఫ్ ఎస్ అధికారులతో పాటు మరో 8 మంది ఇతర కేంద్ర సర్వీసులకు చెందిన అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమం సజావుగా నిర్వహించడానికి నోడల్ అధికారులను నియమించారు. రోజూ వారీ నివేదికను వారు ఉన్నతాధికారులకు పంపిస్తారు. రియల్ టైమ్ గవర్నన్స్ వీరందరిని సమన్వయం చేస్తోంది.మొత్తం 10 రోజుల జన్మభూమి మా ఊరు కార్యక్రమాల సమగ్ర ప్రణాళికను ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రణాళిక శాఖ పర్యవేక్షణ చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాలలో పాల్గొనున్నారు. మొదటి రోజు చిత్తూరు జిల్లా కుప్పంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు.




సమగ్ర శిక్షా అభియాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి



అమరావతి, సూర్యప్రధాన ప్రతినిధి : సమగ్ర శిక్షా అభియాన్ మండల వనరుల కేంద్రంలో ఎం.ఐ. ఎస్ కో ఆర్డినేటర్లు అందిస్తున్న సేవలను పాఠ శాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి కొనియా డారు. సమగ్ర శిక్షా అభియాన్ నూతన సంవత్స ర క్యాలెండర్‌ను సచివాలయంలో ఆమె ఆవిష్క రించారు. ప్రభుత్వ పాఠశాల్లో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ అమలు చేయటం తోపాటు, మండల వనరుల కేంద్రాల నిర్వహణలో కో ఆర్డినేటర్లు అందిస్తున్న సేవలను కమిషనర్ కొనియాడారు. ప్రయాణ భత్యం మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆమె కో ఆర్డినేటర్లకు హామీ ఇచ్చారు. డిజిటల్ తరగతులు, ఈ హాజరు, చైల్డ్ ఇన్ఫో విషయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని కో ఆర్డినేటర్లను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సమగ్ర శిక్షా అభియాన్ ఎం.ఐ.ఎస్ కో ఆర్డినేటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోళ్ల ఎరకయ్యనాయుడు, కార్యదర్శి గోపాలకృష్ణయ్య, ట్రెజరర్ శ్రీహరిబాబు, భవానీ శంకర్, జమున, దివ్య పాల్గొన్నారు. కో ఆర్డినేటర్లు సమగ్ర శిక్షా అభియాన్ కార్యాలయంలో పలువురు ఉన్నత అధికారులను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ఎప్పుడూ సిద్ధం: గద్దె అనురాధ



అమరావతి, సూర్యప్రధాన ప్రతినిధి : మంగళవారంనాడు నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పరిషత్తు ఛైర్ పర్సన్ శ్రీమతి గద్దె అనురాధ గార్ని జిల్లా పరి షత్తు ముఖ్యకార్య నిర్వహ ణాధికారి, ఉప ముఖ్యకార్య నిర్వహణాధికారి, గణాంక అధికారి మరియు జడ్పీ సిబ్బంది విజయవాడలోని క్యాంపు కార్యాలయమునందు ఛైర్ పర్సన్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్షేమ కార్యక్రమాల అమలులోను, వినూత్న కార్యక్రమాలు చేపట్టే విషయంలోను, సిబ్బంది అవసరాలను తక్షణం పరిష్కరించే విషయంలోను ముందున్న ఛైర్ పర్సన్ గారు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని అందరూ ఆకాక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ఎల్లవుడు సిద్ధంగా ఉన్నట్లు ఛైర్ పర్సన్ గద్దె అనురాధ తెలియజేశారు. జనవరి 1, 2019 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అనేక మంది ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు విజయవాడలోని క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి అనూరాధగారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

శిద్ధా ఇంట అట్టహాసంగా న్యూ ఇయర్ వేడుకలు

- అభిమానులతో కోలాహాలంగా మారిన మంత్రి నివాసం
- మంత్రికి ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- ఉదయం నుంచే జన రద్దీతో కిక్కిరిసిన నివాస పరిసర ప్రాంతం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో మంగళవారం 2019 నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ అ దేవదేవుడు ఆశీస్సులు ఉండాలని అదే విధంగా ప్రజలకు ఆయు ఆరోగ్యాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం కార్యక్రమాలను వేగవంతం అమలు చేయడానికి ముఖ్యమంత్రికి అదేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి లక్ష్మీపద్మావతి, కుమారుడు శిద్దా సుధీర్ కుమార్, కోడలు శిద్దా లక్ష్మీ శతీ, నూతన సంవత్సర సందర్భముగా కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎస్.సి కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకర్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు,ఎస్.ఎన్. పాదు మాజీ ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్,జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ 2 డి.మార్కండేయులు, నీటిపారుదల శాఖ ఎస్.సి రవి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.సి సంజీవరెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ. ఓ కైలాష్ గిరీశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు, సర్వ శిక్షా అభియాన్ పి.ఓ వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజ్యలక్ష్మి, సాంఘీక సంక్షేమ శాఖ డి.డి.లక్ష్మి సుధ,ఐసీడీస్ పి.డి.విశాలాక్షి, బి.సి.సంక్షేమ శాఖ ఇ. డి లక్ష్మి దుర్గా,ముఖ్య ప్రణాళికా అధికారి వేంకటేశ్వర్లు,ఒంగోలు డి.ఎఫ్.ఓ మహబూబ్ బాషా,మార్కాపురం డి.ఎఫ్.ఓ శ్రీ ఖాదర్ బాషా, గిద్దలూరు డి.ఎఫ్.ఓ సతీష్, వ్యవసాయ శాఖ జే.డి.శ్రీరామ మూర్తి, ఏ. పి.ఎం. ఐ.పి.ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్ర, ఉద్యానవన శాఖ ఏ.డి. హరిప్రసాద్, రవాణా శాఖ డి.టి.సి సుబ్బారావు, ట్రాన్స్ కో ఎస్.సి సుబ్బరాజు,దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి తహసిల్దార్ విజయ్ కుమారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మాన్, తాళ్లూరు, మండల పార్టీ నాయకులు శాగం కొండా రెడ్డి,ఇంద్రసేనా రెడ్డి,బడే, రమేష్, ముండ్లమూరు, ఎంపీపీ మండలపు వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, కురిచేడు, మండల పార్టీ నాయకులు కట్రాజు నాగరాజు,గడ్డము బాలయ్య, దొనకొండ మండల ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, మండల పార్టీ నాయకులు నాగులపాటి శివకోటేశ్వర రావు, చీమకుర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కాట్రగడ్డ రమణయ్య, మన్నం శ్రీ ధర్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎన్‌జివో నేతలు



విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి : అభివృద్ధిలో నవ్యాంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగ్రామిగా నిలువుతూ మెరుగైన పాలనను పారదర్శకతతో అందిస్తున్న రాష్ట్ర మ్యుమంత్రి నారా చంద్రబాబునాయుడు సేవలు రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తులో కూడా అందించాలని కోరుతూ ఎపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర ఆధ్యక్షులు పి.ఆశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్‌రెడ్డిలు ముఖ్యమంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారుమంగళవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద ఎపిఎన్‌జివో నేతలు ముఖ్యమంత్రిని కలసి బోకేను అందజేశారు. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆశోక్‌బాబు, చంద్రశేఖరరెడ్డిలతో పాటు ఎపిఎన్‌జివో నేతలు జి.గంగిరెడ్డి, కె.జగదీష్, వసంతరావు, బాబుజీ, కృపావరం, ఎ.విద్యాసాగర్, కె.శ్రీనివాసకుమార్, కోనేరు రవి, వి.వి ప్రసాద్, మహిళా ప్రతినిధులు రాజ్యలకీ, తులసి రత్నం, శివలీల, పెన్షనర్ల సంఘం ప్రతినిధి కె.వి. భాస్కరరావు తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నున్నలోని 'మానస మానసిక వికలాంగుల సంఘం'లో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులను చూసిన వెంటనే దగ్గరకు వెళ్ళి ఆప్యా యంగా పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందుకున్న ముఖ్య మంత్రి మానసిక వికలాంగుల యోగక్షేమాలను సంఘ నిర్వాహకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి:

సీఎంఆర్‌ఎఫ్ ఫైలుపై సిఎం తొలి సంతకం



విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి : నూతన సంవత్సరం తొలి రోజు సీఎంఆర్ ఎఫ్ ఫైలుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం వైద్య చికిత్సల సాయం కోసం వచ్చిన రీఇంబర్స్‌మెంట్ దరఖాస్తులు 7,386 రీఇంబర్స్‌మెంట్ ఇస్తున్న కేసుల సంఖ్య 6,207ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదల చేసిన రీ ఇంబర్స్‌మెంట్ సొమ్ము మొత్తం రూ.34,50,59,383 ఎల్ ఓ సీలకు వచ్చిన దరఖాస్తులు 1179, విడుదల చేసిన సొమ్ము మొత్తం రూ. 19, 13, 41,055రీఇంబర్స్ మెంట్, ఎల్.ఓ.సీలు కలపి విడుదల చేసిన సొమ్ము మొత్తం 53,64,00,438 2014 నుంచి నేటిదాకా సీఎం ఆర్ ఎఫ్ నుంచి విడుదల చేసిన సొమ్ము మొత్తం రూ.1249.56 కోట్లు విడుదల చేసారు.

గాంధీజీ 150వ జయంతి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వ సహకారం : మంత్రి దేవినేని ఉమా

విజయవాడ, సూర్య బ్యూరో : జాతిపిత మహాత్మాగాంధీ 150 జయంతి ఉత్సవాల కార్యక్రమాలకు ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామని రాష్ట్ర జల వనరులశాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పారు. మంగళవారం పాలఫ్యాక్టరీ సమీపంలోని గాంధీ దేవాలయం కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ల జయప్రకాష్, గౌరవాధ్యక్షులు ఉప్పులూరి మల్లికార్జునశర్మ, స్వాతంత్ర్య సమరయోధులు యెర్నేని నాగేశ్వరరావు తదితరులు నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుని ఆయన కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా న్యూఇయర్ కేక్‌ను కట్ చేసిన అనంతరం మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతు గాంధీ దేవాలయం తరుపున గాంధీజీ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల, వారి వారసుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మరో రెండు మూడు రోజుల్లో మరోసారి సమావేశం అవుదామని చెప్పారు. గాంధీ దేవాలయం కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతు గాంధీ దేవాలయం విశేషాలను మంత్రికి వివరించారు. గాంధీ దేవాలయం తరుఫున జనవరి 26న రిపబ్లిక్‌డే ఉత్సవాలు, 30వ తేదీన గాంధీ వర్ధంతి కార్య క్రమాలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులకు, వారి వారసులకు ప్రభు త్వ పరంగా కొన్ని సదుపాయాలను కల్పించాలని మంత్రిని కోరా రు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అప్పల స్వామి కళాశాల డైరక్టర్ పి. డే విడ్ రాజు, కాలేజీ కమిటీ సభ్యులు రామ్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ ఫోర్స్‌గా కాకుండా, ఫ్యామిలీగా ఉండాలి


• కానిస్టేబుల్స్ లో ఒక ఆత్మవిశ్వాసం పెరిగి బాగా పనిచేస్తామనే నమ్మకం కలిగింది • ఎఆర్ కానిస్టేబుల్స్‌కు, మహిళా పోలీసులకు ప్రమోషన్ ఇచ్చే బాధ్యత, సొంతింటి కలను నేరవేర్చుతాం • ఏపీ పోలీస్ కానిస్టేబుల్స్‌కు గుర్తింపు వచ్చేవిధంగా ఇంకా పటిష్టంగా సౌకర్యాలు కల్పిస్తాం • ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



విజయవాడ, సూర్య బ్యూరో : సమాజంలో పోలీసుల త్యాగ ఫలితమే ప్రజలు సురక్షితంగా, నిశ్చింతగా, ఆనందంగా గడపగలుగుతారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో పోలీసుల ఆత్మీయ అభినందన సమావేశంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పోలీసులను ఉద్దేశించి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 25 నుంచి 36 సంవత్సరాలుగా కానిస్టేబుళ్లుగా ఉద్యోగం పొంది అదే పదవిలో రిటైర్డ్ అవుతున్నారన్నారు. నేను పెట్టిన స్కూల్‌లో చదివి నేడు కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందిన వ్యక్తి కానిస్టే బుల్‌గానే రిటైర్ అవుతున్నారన్నారు. అందుకే రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేలాది మంది పోలీస్ కానిస్టేబుల్స్‌కు హెడ్గకానిస్టే బుల్స్‌గా, ఏఎస్ఐలుగా మొత్తం 3,151 మందికి పదోన్నతులు కల్పించా మన్నారు. ప్రమోషన్స్ పొందటంతో కానిస్టేబుల్స్ లో ఒక ఆత్మవిశ్వాసం పెరిగి బాగా పనిచేస్తామనే నమ్మకం కలిగిందన్నారు. ఎవరి సామర్ధ్యాలను అయినా సరిగ్గా గుర్తించకపోతే కుంగిపోతారన్నారు. ఎఆర్ కానిస్టేబుల్స్‌కు, మహిళా పోలీసులకు ప్రమోషన్ ఇచ్చే బాధ్యత, సొంతింటి కలను నేరవేర్చుతామన్నారు. అందరికీ సమాజంలో భద్రతా, గౌరవం ఉండాలని, సెల్ఫ్ రెస్పెక్ట్ ఉండా లన్నారు. ప్రమోషన్స్ రావడానికి రాష్ట్ర డీజీపీ, హోం శాఖ కార్యదర్శి ఎంతో నిర్మాణాత్మక పాత్ర పోషించారన్నరు. వీరిలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ వీరు వేసుకునే నిక్కర్ల స్థానంలో ఫ్యాంటులను ధరించే విధం గా చేసి వీరికి గౌరవం పెరిగేలా చేశారన్నారు. కానిస్టేబుల్స్ కూడా సమాజంలో గౌరవంగా జీవించేలా ఉండాలని ఆలోచించిన వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. డీజీపీగా ఎంపికైన ఆర్పీ ఠాగూర్ మొదటిగా కానిస్టేబుల్స్ ఉండే క్వార్టర్స్‌కు వెళ్లి మనమంతా పోలీస్ కుటుంబం అని చెప్పి వారి గౌరవాన్ని మరింత పెంచా రన్నారు. భవిష్యత్‌లో ఏపీ పోలీస్ కానిస్టేబుల్స్‌కు భారతదేశంలో ఒక గుర్తింపు వచ్చేవిధంగా ఇంకా పటిష్టంగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వారి మనసులో మాట చూస్తే జీవితంలో కనీసం ఒక ప్రమోషన్ వస్తుందనే నమ్మకం కానిస్టే బుల్స్ లో వచ్చిందన్నారు. పోలీస్ శాఖను పటిష్టం చేసేందుకు 179 డీఎస్పీ పోస్టులను సూపర్ న్యూమరరీ పోస్టులుగా సృష్టించనున్నామన్నారు. ఏఈఆర్, మహిళా పోలీసులకు కూడా ప్రమోషన్‌లో న్యాయం జరిగే విధంగా ఆలోచి స్తున్నామన్నారు. తిరుపతి లో కిడ్నాప్ కు గురైన వీరేష్ బాలుడుని 24 గంటల్లో పట్టుకుని రాష్ట్ర పోలీసులు టెక్నాలజీతో సమర్ధతను మరోసారి చాటు కున్నారన్నారు. అన్ని ఉద్యోగాలకంటే పోలీసు ఉద్యోగం కష్టమని అందరూ పండగలు చేసుకుంటే వీరు 24 గంటలు రోడ్లపై విధినిర్వహణలో ఉంటారన్నారు. పండగలు, పబ్లిక్ మీటింగ్‌లు, సమ్మెలు, ఎన్నికలు జరిగినా వీరు ఉద్యోగాలు చేస్తారన్నారు. అందరూ కొత్త సంవత్సరం ఉత్సవాలు జరుపుకుం టుంటే వీరు ఉద్యోగ బాధ్యతలో కంట్రోల్ చేస్తారన్నారు. ఎంత సంపద ఉన్నా పోలీసులు ఉంటేనే క్షేమం, ఆస్తులకు రక్షణ ఉం టుందన్నారు. ఇలాంటి పోలీసు లకు న్యాయం చేయడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని వారికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతుందన్నారు. అదే విధంగా పోలీసులు కూడా ప్రజల ఆస్తులను సమాజంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. 40 సంవత్సరాల క్రితం శాసనసభ్యునిగా జీవితం ప్రారం భించి ఎన్నో పదవులు నిర్వహించి ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో చేపట్టానన్నారు. విభజనతో రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఎదురయ్యాయని రాజీపడితే రాష్ట్రం నష్టపోతుందని కష్టపడి పనిచేశానన్నారు. 40 సంవత్సరాలలో రాష్ట్ర అభివృద్ధి కోసం చేయని పనులను ఈ నాలుగు సంవత్సరాలలో చేసి చూపించానన్నారు. ఉద్యోగులకు 42 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వడం, ఉద్యోగుల వయోపరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచామన్నారు. పోలీసుల సంక్షేమం కోసం 55 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనకు వయా డక్ట్‌ను ఇచ్చామని, దీనిద్వారా పాలనలో అవరోధాలు లేకుండా చేయడా నికేనన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా అమరావతి నుంచి వచ్చా మనే గర్వంతో ప్రజలు చెపకునే విధంగా రాజధానిని నిర్మిస్తామన్నారు. ప్రపంచంలోని ఐదు దేశాలలో మన రాజధాని ఒక్కటిగా ఉండే విధంగా నిర్మిస్తా మన్నారు. ఉపముఖ్యమంత్రి మరియు ంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ కానిస్టేబుల్స్ ప్రమోషన్లతో పండుగ వచ్చినట్లైందన్నారు. కానిస్టేబుల్స్ ఎన్నడూ తమకు పదోన్నతులు వస్తాయని ఊహించలేదన్నారు. పోలీస్ సిబ్బంది ఆత్మీయ అభినందన సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, నగర మేయర్ కోనేరు శ్రీధర్, నగర పోలీస్ కమీషనర్ ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ చైర్మన్ నాగూల్ మీరా, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, ఇతర సీనియర్ పోలీస్ అధికారులు, రాష్ట్రంలో ఉన్న వేలాది మంది పోలీస్ కానిస్టేబుల్స్, హెడ్గ కానిస్టేబుల్స్, ఎఎస్ఐలు హాజరయ్యారు.



కేంద్రానికి సీఎం లేఖ




అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. నవంబర్ 29న పాకిస్తాన్‌లో బందీలైన శ్రీకాకుళం జిల్లాకు చెందిన మత్స్యకారులను విడిపించాలని రాజ్‌నాథ్, సుష్మాస్వరాజ్‌కు చంద్రబాబు లేఖలు రాశారు. పొట్టకూటి కోసం గుజరాత్ వెళ్లి పాకిస్తాన్ చెరలో చిక్కుకున్నారని మత్స్యకారులను విడిపించాలని చంద్రబాబు లేఖలో కోరారు. 22 మంది మత్స్యకారులకు చెందిన 11 కుటుంబాలకు ప్రభుత్వ సాయం చేస్తుందని ఈ సందర్భంగా బాబు స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ ఆఫీస్‌లో నవ్యాంధ్ర హైకోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. తాత్కాలిక హైకోర్టును ప్రారంభించిన అనంతరం కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

చంద్రన్న సంక్రాంతి కానుక ప్రారంభం



విజయవాడ, సూర్య బ్యూరో : చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ నేడు ప్రారంభం కానుంది. కోటికి పైగా కుటుంబాలకు అందజేసేందుకు పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లూ పూర్తిచేసింది. దాదావు అన్ని రేషన్ దుకాణాలకు కానుకలను తరలించింది. రాష్ట్రంలో 1,46,85,241 రేషన్ కార్డులున్నాయి. అందులో సుమారు 44 లక్షల మంది క్రిస్మస్ సందర్భంగా కానుకలు తీసుకున్నారు. మిగిలిన కోటీ రెండు లక్షల మందికి సంక్రాంతి కానుక ఇవ్వనున్నారు. కానుకలు అందరికీ అందాలన్న ఉద్దేశంతో పంపిణీకి తుది గడువును నిర్దేశించలేదు. కొంత పంపిణీ జరిగిన తర్వాత పోర్టబులిటీని అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు. సంక్రాంతి, క్రిస్మస్ కానుకలకు మొత్తం రూ.320 కోట్లు ఖర్చుచేశారు. ఒక్కో కానుక విలువ రూ.208గా ఉంది. అందరికీ కానుకలు అందాలన్నదే తమ లక్ష్యమని పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ సూర్యకుమారి పేర్కొన్నారు.

2019 హజ్ యాత్రలో సేవ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానం



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ నుంచి 2019 హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు సేవ చేయడంతో పాటు వారికి అవసరమైన సమాచారం అందించడం కోసం ఎపి స్టేట్ హజ్ కమిటీ, ప్రభుత్వ ఉద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దరఖాస్తు దారుడు ఆరోగ్యంగా, ఉత్తేజవంతుడై వుండాలి. ఇందుకు సంబంధించిన హెల్త్ సర్టిఫికెట్ జత చేయాలి. విజయవాడ లబ్బీపేటలోని ఎపి స్టేట్ హజ్ కమిటీ కార్యాలయంలో ఖాదిముల్ హుజ్జాజ్ ఎంపికకు త్వరలోనే డ్రా నిర్వహించనున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఐడి కార్డు కాపీ, డిపార్ట్ మెంట్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, గతంలో హజ్, ఉమ్రా చేసి ప్రూఫ్ సంబంధిత వీసా, పాస్‌పోర్ట్‌పై స్టాంప్ చేసిన జిరాక్స్ కాపీ, పాస్ పోర్ట్ జిరాక్స్ (2019 జనవరి 14వ తేదీకి ముందు జారీ చేసిన పాస్‌పోర్ట్ వుండాలి. పాస్‌పోర్ట్ వ్యాలిడేటీ 2020 జనవరి 31 వరకు వుండాలి.) మెడికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్. కేంద్ర, లేదా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తూ జులై 1, 2019 నాటికి వయస్సు 25 ఏళ్ల నుంచి 58 సంవత్సరాలలోపు వుండి గతంలో హజ్ కానీ, ఉమ్రా కానీ చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 14, 2019. ఆ తరువాత వచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన ప్రింట్ అవుట్ కాపీతో పాటు అవసరమైన సంబంధిత పత్రాల్ని జత చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎపి స్టేట్ హజ్‌కమిటీ, లబ్బీపేట, మసీదు వీధి, విజయవాడకు 2019 జనవరి 21వ తేదీ లోపు పంపించాలి.

కార్యాలయాలు, శాఖల స్థాపన కోసం స్థల కేటాయింపు

• 13 సంస్థలకు 34.85 ఎకరాలు
• కొన్నిటికి విక్రయం, మరికొన్నిటికి లీజు
• ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
• రాజధానిలో నిర్వాసితులకు పరిహారంలో సవరణ



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :అమరావతిలో కార్యాలయాలు, శాఖల స్థాపన కోసం 13 సంస్థలకు భూములను 34.85 ఎకరాలను కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రైవేటు కంపెనీలు, విద్యాసంస్థలున్నాయి. కొన్నిటికి లీజు ప్రాతిపదికన ఈ కేటాయింపులు జరుగగా, ఇంకొన్నిటికి మాత్రం నిర్ణీత ధరలు నిర్ణయించి విక్రయిస్తారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు 7.50 ఎకరాలు ఇచ్చారు. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ (ఐసీఏడీఆర్)కు ఎకరాకు రూ.కోటి లీజు ప్రీమియంతోపాటు చదరవు అడుగుకు ఏడాదికి రూ.1 నామమాత్రవు అద్దె చెల్లించే ప్రాతిపదికన 60 ఏళ్లపాటు లీజుకు ఇచ్చారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌కు 4.23 ఎకరాలు కేటాయించారు. ప్రజా గ్రంథాలయ శాఖకు చ.మీ.కు రూ.1 చొప్పున అద్దె ప్రాతిపదికన ఎకరం కేటాయించారు. రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్గకు ఎకరా రూ.2 కోట్ల చొప్పున మూడెకరాల విక్రయించారు. రాష్ట్ర సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్గ సర్వీసెస్‌కు చ.మీ.కు రూ.1 చొప్పున 4 ఎకరాలు లీజుకు ఇచ్చారు. విజయాబ్యాంకుకు 1.55 ఎకరాలు, కెనరా బ్యాంకు అర ఎకరం... ఎకరా రూ.4 కోట్ల చొప్పున కేటాయించారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, అమరావతి ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అకాడెమీ, నైవు ణ్యాభివృద్ధి సంస్థ స్థాపన కోసం ఎల్అండ్‌టీ సంస్థకు భూములు కేటాయించారు.

రాజధానిలో నిర్వాసితులకు పరిహారంలో సవరణ:అమరావతిలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల కోసం సేకరించే గహాలు, స్థలాల యజమానులకు అందజేయాల్సిన పరిహారాన్ని సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గతంలో ప్రాజక్టుల వల్ల ప్రభావితులయ్యే చేతివత్తుల కార్మికులు, చిన్నతరహా వ్యాపా రులకు మాత్రమే నెలకు రూ.2,500 చొప్పున పింఛను ఇస్తుండగా, తాజాగా ప్రాజెక్టుల కారణంగా జీవనోపాధిని కోల్పోయే అందరికీ (ఎల్పీఎస్ పింఛన్లను తీసుకోని వారై ఉండాలి) పెన్షన్ అందజేస్తారు. ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులయ్యే వారికి తగినంత మొత్తాన్ని ఇస్తామని మాత్రమే గతంలో పేర్కొనగా.. తాజాగా నెలకు రూ.3,000 చొప్పున 12 నెలలపాటు ఇస్తామని పేర్కొన్నారు.

కొత్త ఏడాది నిరుద్యోగులకు కొలువుల పండగ

• సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :నవ్యాంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఏర్పడినంత మాత్రాన మన కర్తవ్యం తీరిపోలేదని అందుకు అర్హులమని రుజువు చేస్తూ ఒక ఆదర్శ సంస్థగా తీర్చిదిద్దేలాగా శాయశక్తులా కృషి చేయాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ నగరంలో తాత్కాలిక హైకోర్టు భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ తదితరులతో కలసి సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ భవన సముదాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్.వి రమణ మాట్లాడుతూ కోర్టులను ఒక ఆదర్శవంతమైన సంస్థగా రూపుదిద్దడంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజలు సహకరించి వ్యవహరించినపడే అది సాధ్యమౌతుందన్నారు. హైకోర్టు నిర్వహించవలసిన విధులు క్లిష్టతరముగాను అదే సమయంలో సున్నితంగాను ఉంటాయన్నారు. వ్యక్తికి వ్యక్తికి వ్యక్తికిప్రభుత్వానికి వచ్చే వ్యాజ్యాలు విచారించి న్యాయాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కర్తవ్యాన్ని నిష్పక్షగా నిర్వహించాల్సి ఉందని, ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడటమే కాకుండా రాజ్యాంగంలో నిబిడీకృతమైన అంశాలకు కూడా తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.తీర్పులు వెల్లడించే సమయంలో న్యాయమూర్తులు స్వతంత్రంగాను, నిష్పక్షగాను వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనువైన సంఘ నిర్వహణకు నిర్మించబడిన సంస్థలలో న్యాయ సంస్థ కూడా ఒకటని ప్రజల కొరకు సృష్టించబడిన ఈ ఉన్నత న్యాయ వ్యవస్థను తగిన విధంగా ఉన్నతాసనం ఇచ్చినా గాని క్లిష్టతరమైన విధులు నిర్వహించడం కష్టతరమౌతున్నాయని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ గురించి ప్రజలకు గౌరవభావం ఉండే విధంగా పనితీరు మెరుగుపరచుకోవాలని సూచించారు. న్యాయసేవా సంస్థల ప్రతిష్టను పెంపొందించేలాగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. న్యాయస్థానాల ప్రాధాన్యతను పెంపొందించేలాగా కృషి చేయాలని అందుకు ప్రజలు న్యాయస్థానాలకు సహకరిస్తారని నేను నమ్ముతున్నానని జస్టిస్ ఎన్.వి రమణ పేర్కొన్నారు. తొలుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగయ్ సందేశాన్ని జస్టిస్ ఎన్.వి రమణ చదివి వినిపించారు. ఆయన సందేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ విభాగం కార్యకలాపాలు విస్తృతం అయ్యిందని మరింత బలోపేతం అవ్వడం పట్ల ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేశంలోనే న్యాయవ్యవస్థలో అతి పిన్న వయస్సు కలిగి ఉందని ప్రధాన న్యాయమూర్తి తన సందేశం తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల న్యాయవ్యవస్థ యొక్క చట్టపరమైన వ్యవస్థ యొక్క సామర్ధ్యం పెంచుతుందన్నారు. మన న్యాయవ్యవస్థ నిస్సందేహంగా గర్వించదగినదిగా ఉండాలని ఎంతో బాధ్యత మనపై ఉందని ఆనందంతో మన విధుల్లో భాగస్వాములం అవ్వాలని తెలియజేశారు. న్యాయ వ్యవస్థలో న్యాయవాదులు జవాబుదారీగా వ్యవహరించాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ నెల 21వ తేదిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగయ్ చేతుల మీదుగా అమరావతి రాజధానిలో తాత్కాలిక హైకోర్టు భవనాలను ప్రారంభించి పూర్తి స్థాయిలో కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా నేను, తొలి గవర్నర్‌గా ఈఎస్ఎల్ నరసింహన్ బాధ్యతలను చేపట్టామన్నారు. జనవరి 1వ తేదిన నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన హైకోర్టు ప్రారంభించడం రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ వ్యవహరించడం చరిత్రాత్మకమైన ఘట్టమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, చీఫ్ సెక్రటరీ అనిల్ చంద్ పునీత, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సి.హెచ్ మానవేంద్రనాథ్ రాయ్, నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన జడ్జిలు, ఉన్నతాధికారులు, జడ్డిలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు




(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :'సంక్రాంతి' శెలవుల దృష్ట్యా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కష్ణా రీజియన్ బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేస్తోంది. రికార్డు స్థాయిలో 1500 బస్సులను జిల్లా నుంచి రాకపోకలకు నడపాలని నిర్ణయించింది. పండగకు ముందు దూర ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చే వారిని దష్టిలో ఉంచుకుని రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ముందస్తుగా ఆయా ప్రాంతాలకు బస్సులు నడపాలని నిర్ణయించింది. ఒక్క హైదరాబాద్‌కే 400 బస్సులను పండగకు వారం రోజుల ముందు పంపించాలని భావిస్తోంది. ఈ బస్సులకు రిజర్వేషన్ సదుపాయం కూడా ఉంటుంది. హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలలో పని చేసే వారు, ఇతర ఉద్యోగ, వ్యాపారాలలో స్థిరపడిన వారు సొంతూళ్లకు రావడానికి వీలుగా అక్కడికే బస్సులను పంపటం ద్వారా ప్రయాణ సదుపాయం అందు బాటులో ఉంచాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. పండగకు ముందు రోజు వరకు హైదరాబాద్ నుంచి బస్సులు నడపాలని నిర్ణయించారు. బెంగళూరు, చెన్నైలకు కూడా ముందస్తుగా బస్సులు పంపించా లని భావి స్తున్నారు. ఎన్ని బస్సులు పంపించాలన్నది మరో రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటిస్తారు. పండగ తర్వాత తిరుగు ప్రయాణాలకు విజయ వాడ నుంచి తీవ్ర రద్దీ ఉంటుంది. దీనిని దష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు 700కు పైగా బస్సులు నడపాలని నిర్ణయించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే స్థానిక ప్రయాణికులే కాకుండా, పొరుగు జిల్లాలకు వెళ్లే వారు కూడా భారీ సంఖ్యలో విజయవాడలో దిగుతారు. విజయవాడ నుంచి రాజమండ్రికి వెళ్లే వారి సంఖ్య ఎక్కువుగా ఉంటుంది. స్థానికంగా ఉన్న ప్రజలు విశాఖపట్నం కూడా ఎక్కువగా వెళతారు. దీనిని దష్టిలో ఉంచుకుని రాజమండ్రి, విశాఖలకు అదనవు బస్సు లను నడపాల్సి వస్తుంది. దీని కనుగుణంగా కిందటి ఏడాది కంటే 10శాతం అదనంగా బస్సులను నడిపే అవకాశాలు ఉన్నాయి. సంక్రాంతి పర్వదినం సం దర్భంగా విజయవాడలోని కళాశాలల విద్యార్థులు రాయలసీమ జిల్లాలకు పెద్ద సంఖ్యలో తరలి వెళతారు. వీరిని కూడా దష్టిలో ఉంచుకుని అదనవు బస్సులను నడపాల్సి వస్తుందని అంచనా వేస్తున్నారు. స్థానిక ట్రాఫిక్‌ను దష్టిలో ఉంచు కుని 400కు పైగా స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులు భావిస్తు న్నారు.

అమరావతి సందర్శకులకు ప్రభుత్వం తీపి కబురు

• ప్రత్యేక ఉచిత ప్రయాణం
జనవరి 28 నుంచి ఫిబ్రవరి 8 వరకు అవకాశం
రైతులు, విద్యార్థులు, జర్నలిస్టులకు అవకాశం

(ఏలూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) :అమరావతిని సందర్శించాలనే ఉత్సాహంతో ఉన్న వారందరికీ ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది మంది రైతులు రోజువారీ సందర్శనతో ఆ ప్రాంతం ఇసుక వేస్తే రాలనంతగా మారింది. ప్రభుత్వం వీరి రాక కోసం ఉచిత రవాణా సౌకర్యాన్ని సమకూర్చింది. దగ్గరుండి మరీ వచ్చిపోయే వారందరికీ పోలవరం ప్రాజెక్టు విశేషాలను విడమరిచి చెప్పేందుకు ఇంజనీర్లకు బాధ్యత అప్పగించింది. ఇది కాస్తా ప్రయోగాత్మకంగా విజయవంతమైంది. పోలవరం సందర్శన కాస్తా ప్రభుత్వానికి ఎనలేని ఇమేజ్ తెచ్చింది. అందుకనే రాజధాని అమ రావతి నిర్మాణాలను ప్రజలు వీక్షించేందుకు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రయత్నానికి తెర లేపింది. వివిధ వర్గాల ప్రజలు అమ రావతిని సందర్శించే వీలుగా కార్యాచరణ ప్రకటి ంచింది. రైతులు, విద్యార్థులతో సహా జర్నలిస్టులు ప్రతీ మండలం నుంచి అమరావతిని సందర్శించే వారిలో ఉన్నారు. ఏ రోజుకారోజు మండలాల వారీగా బస్సులను ఏర్పాటు చేస్తారు.



ఎందుకిలా జరుగుతుంది...


ప్రపంచ శ్రేణి రాజధానిని నిర్మించాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం. దీనికి తగ్గట్టుగా ఇటీవలే రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే తాత్కాలిక భవనాలు ఉండనే ఉన్నా యి. ఇవి కాకుండా హైకోర్టు దగ్గర నుంచి సచివాలయం వరకు డిజైన్లను ఆమోదించారు. అంతర్జాతీయ ర్యాంకు కలిగిన డిజైన్లను ప్రభు త్వం ఆమోదించింది. ఇంకా కొత్త రాజధాని ఇంకెన్నాళ్ళు? ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? అనే ప్రశ్నలకు సమాధానంగా చలో అమరా వతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రత్యక్షంగా నిర్మాణ పనులను వీక్షిస్తే ఇప్పటికే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కాస్తా తేలిపోతాయని, రాజధాని నిర్మాణం సజావుగా సాగుతుందన్న భావన ప్రజల్లో మరింతగా బలపడగలదని అంచనాకు వచ్చారు.

ఖరారైన తేదీలివీ...

అమరావతిని సందర్శించేందుకు వీలుగా మండలాల వారీగా తేదీలు ఖరారు చేశారు. భీమవరం మండలాన్ని తొలి రోజు 28న ఖరారు చేశారు. జనవరి 2వ తేదీన భీమడోలు, నిడమర్రు, 3న ఏలూరు, 4న పెదపాడు, 5న పెదవేగి, దెందులూరు, 7వ తేదీన లింగపాలెం, 8న చింతలపూడి, 9న కామవరపుకోట, టి.నరసాపురం, 10న ద్వారకాతిరుమల, 11న ఉంగుటూరు, 17న పెంటపాడు, 18న ఉండి, గణపవరం మండలాలకు చెందిన వారు ప్రత్యేక బస్సుల్లో అమరావతిని సందర్శించవచ్చు. అలాగే 19న పాలకోడేరు, వీరవాసరం, 21న పాలకొల్లు, పోడూరు, 22న పెనుమంట్ర, 23న అత్తిలి, 24న తణుకు, ఇరగవరం, 25న ఉండ్రాజవరం, 26న పెరవలి, పెనుగొండ, 28న యలమంచిలి, ఆచంట, 29న తాడేపల్లిగూడెం, 30న నిడదవోలు, 31న జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 1న నల్లజర్ల, కొయ్యలగూడెం, 2న కొవ్వూరు, చాగల్లు, 4న దేవరపల్లి, గోపాలపురం, 5న బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, 6న తాళ్ళపూడి, పోలవరం, 7న నరసాపురం, చివరగా ఫిబ్రవరి 8న మొగల్తూరు మండలాలకు ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అమరావతి సందర్శన చేయాలని కలెక్టర్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

'హ్యాపీ నెస్ట్' ప్రాజెక్ట్ కోసం ఏపీసీఆర్‌డీఏ టెండర్లు

29వ తేదీ వరకూ అవకాశం



అమరావతి, సూర్య బ్యూరో : రాజధానిలో నిర్మించనున్న 'హ్యాపీ నెస్ట్' ప్రాజెక్ట్ కోసం ఏపీసీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. నేలపాడు వద్ద ఒక్కొక్కటి జీప్లస్18 అంతస్థులతో కూడిన 12 టవర్లతో, మొత్తం 1200 టు, త్రీ బెడ్గరూముల ఫ్లాట్లతో కూడిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.628 కోట్ల వ్యయంతో టెండర్లను ఆహ్వానించింది. ఆసక్తి ఉన్న సంస్థలు 2019, జనవరి 5 నుంచి 28 వరకూ బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. అలాగే ఐటీ టవర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ సంకల్పించింది. ఇందులో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆర్కిటెక్ట్‌ల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్(ఆర్ఎఫ్‌పీ)ను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది. ఆసక్తి ఉన్న వారు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని, జనవరి 9వ తేదీలోగా వాటిని సమర్పించాలని పేర్కొంది.

తెలుగురాష్ట్రాలలో ప్రజాస్వామ్యం-పరిహాసం



పక్షి రెండు రెక్కలతో ఎగిరినట్లుగానే పాలకపక్షం, ప్రతిపక్షం అనే రెక్కలతోనే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది. కాని తెలుగు రాష్ట్రాలలో సరికొత్త ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్నారు. అసలు తమకు సభలో ఎదురు లేకుండా ఉండాలని, ప్రభుత్వ విధానాలను వేరెవ్వరూ ప్రశ్నించ కూడదని, జనం సమస్యలపై తమను నిలదీయకూడ దన్న ధోరణి పాలక పక్ష నేతలలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతిపక్షాలంటే ఏవగింపు కలుగుతోంది. ప్రశ్నించే వారి పీక నొక్కాలనిపిస్తోంది. ప్రజాస్వామ్యం అంటే వెగటు పుడుతుండటంతో విపక్షమే లేకుండా పోవాలన్న ధోరణి నెలకొంది. పెద్ద ఎత్తున తగిన బలంతో అధికారం అందుకున్నప్పటికీ పదవుల ఆశలు చూపి, విపక్షాన్ని నిట్ట నిలువుగా చీల్చేస్తు తన పార్టీలో వారిని కలిపేసుకుంటోంది. నిజానికి వారు కోరుకునేది ప్రజాస్వామ్యం కాదు. నియంతృత్వం కావాలనుకుంటున్నారని, తమకు కూడా సామాన్య జనం కూడా అనుకోవటం మాత్రం నిజం.


ఇటీవల తెలంగాణలో ముందస్తు ఎన్నికల తదుపరి రాజకీయ పరిణా మాలు వేగంగా మారుతున్నాయి. ఇతర పార్టీల నేతలు టిఆర్ఎస్ నేతల ఆపరేషన్ ఆకర్ష్‌కు తలొగ్గుతున్నట్టే కనిపిస్తోంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీలుగా ఉన్న వారు తమ పార్టీని వీడిన వారిపై ఫిర్యాదు చేయటా నికి మండలి చైర్మన్ దగ్గరకు వెళ్లి లేఖ ఇవ్వక మునుపే ప్లేటు ఫిర్యాదు చేసారు. పైగా అధికారికంగా తమ పార్టీని టిఆర్ఎస్ లెచిస్లేచర్ లో విలీ నం చేయమని లేఖ ఇచ్చారు. దీంతో మండలిలో కేవలం ఇద్దరు మా త్ర మే కాంగ్రెస సభ్యులు మిగలటం. వీరు కూడా మరి నాలుగు, ఐదు నెల ల్లో పదవీ విరమణ చేసే సమయం ఉంది. పైగా కాంగ్రెస్ తగిన బలాన్ని అందుకోలేక పోవటంతో ఈ సారి మండలి ఖాళీలపై జరిగే ఎన్నికలలో గెలుపొందటం కూడా కష్టమేనన్నది రాజకీయ పరిశీలకుల భావన. దీంతో ఇక విపక్షం మండలిలో లేనట్టే అని చెప్పక తప్పదు. కాంగ్రెస్ 9 మంది ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఒక వైపు ప్రచారం జరుగుతుండగానే..ఇప్పుడు టిడిపి ఎమ్మెల్యేల్లో అంతర్మధనం మొదలైంది. టిడిపి నుండి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీని వీడి టిఆర్ ఎస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్న వార్తలు దీనిపై మంతనాలు సాగుతున్నాయి.. తెరాసా ఆహ్వానిస్తోంది..ఏం చేద్దాం అన్న చర్చ కూడా వీరిద్దరు మధ్య జరుగుతున్నట్టు కనిపిస్తోంది.

పార్టీని కలిపేయ్..

తము ఓ పార్టీ నుంచి గెలిచినా వారికి తగులుతున్న ఆపరేషన్ ఆకర్ష్ బాణాలు చివరికి తమను పెంచి పోషించిన పార్టీలనే తుంచేయటానికి కూడా సభ్యులు సిద్ధపడుతున్నారన్నది వాస్తవం. ఇందుకు తగ్గట్టే గతంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలుగుదేశం నుంచి అధికార టిఆర్ఎస్‌లో చేరి మంత్రి కావటంతో తెలుగుదేశం నుంచి గెలిచిన శాసనసభ్యుల దృష్టి కూడా అటువైపు మరలింది. దీంతో తెలుగుదేశం పార్టీని విడిచి టిఆర్ఎస్‌లో చేరిన శాసనస భ్యులపై అనర్హత వేటు వేయాలంటూ నినదించిన వారంతా తమదే అసలైన పక్షమంటూ టిడిపి శాసనసభా పక్షాన్ని టిఆర్ఎస్‌లో విలీనం చేశామని స్పీకర్ కి వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణలో టిడిపి తరఫున 15 మంది ఎమ్మె ల్యే లు విజయం సాధించగా, శాసన సభాపక్షం తరఫున తామంతా సమా వేశం నిర్వహించాం. లెజిస్లేచర్ పార్టీని టిఆర్ఎస్‌లో విలీనం చేయాలని తీర్మానం చేశామని ఈ సమావేశంలో 10 మంది ఎమ్మెల్యేలు పాల్గొని టిడిపి లెజిస్లేచ ర్ పార్టీని టిఆర్ఎస్‌లో విలీనం చేయాలని తీర్మానం చేసిన ట్టు చెప్పారు. స్పీకర్‌కు రాసిన లేఖలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్ర బెల్లి దయాకర్రావు, జి.సాయన్న, ప్రకాష్‌గౌడ్, తీగల కృష్ణా రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, వివేకానందగౌడ్, చల్లా ధర్మారెడ్డి, రాజేం ద్రరెడ్డి లు సంతకాలు చేశారు. రాజ్యాంగం లోని 10వ షెడ్యూల్ పేరా 4 మేరకు తమను టిఆర్ఎస్ పార్టీ సభ్యులుగా పరిగణించాలని,. అసెంబ్లీలో తమను టిఆర్ఎస్ సభ్యులుగా గుర్తించాలని లేఖలో కోరారు.

దీంతో. టిఆర్ ఎస్‌లో చేరిన టిడిపి ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని వారు అసెంబ్లీ కార్యదర్శికి ఓ లేఖ సమ ర్పించారు. ఈ సందర్భంగా రేవంతడ్డి మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్రావు టీమ్ విలీనం చెల్లద న్నారు. విలీనం అంటే మొత్తం పార్టీ విలీనం కావాల్సిందేనని, దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయి స్తామని, చెప్పారు. అయితే నియోజక వర్గఅభివృది కోసమంటూ మరి ముగ్గు రు కూడా గోడదూకి అధికార పార్టీలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ శాసన సభ్యులపై చేసిన ఫిర్యాదులు నేటికీ ఓ కొలిక్కిరాలేదు.

మరోవైపు బిఎస్పీ నుంచి గెలిచిన సభ్యులు కూడా అధికార పక్షంలో ఎన్నికల ముగియగనే చేరిపోగా, ఇంకో వైపు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన శాసన సభ్యులు, కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారు కూడా ఆయా పార్టీలని వీడి పో యారు. అలాగే ఏపిలో విపక్షంగా వ్యవహరిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు, ఒక ఎంపీ కూడా గులాబీ దండులో చేరిపో యారు. వీరు వెళ్తూ, వెళ్తూ ఆయా పార్టీలకు చెందిన దిగువ శ్రేణులను కూడా ప్రభావితం చేసి, స్థానిక ఇబ్బందులను సర్దిపుచ్చుకుంటూ తీసుకు వెళ్లడంతో అధికార టిఆర్ఎస్‌కు మునుపెన్నడూ లేనంత స్థాయిలో సంస్థాగత బలం లభించిందనే చెప్పాలి. ఇలా విపక్షం నుంచి వచ్చిన వారిలో సీనియర్లు కొందరి కి పదువులు దక్కాయి. వీరి వ్యవహారంలో అందిన ఫిర్యాదులపై చర్యలు లేకపోవటం తో ఇక తాము ఏ పార్టీ నుంచి గెలిచినా అధికారం ఎటువైపు ఉంటే అటు దూకేయవచ్చుని, స్పీకర్ దగ్గర వ్యవహారం తేలనంత వరకు



తాము అధికార పక్ష శాసనసభ్యులుగానే కొనసాగి పోవచ్చన్న భావన నేతల్లో స్థిరపడిపోయింది.

మళ్లీ జంపింగ్‌లకు రడీ

ఇక తెలంగాణలో జనం మద్దతు పూర్తిగా పొంది, గతం కన్నా ఎక్కువ సీట్లు సాధించిన అధికార టిఆర్ఎస్ లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలి చిన కొందరు సభ్యులులను రప్పించేందుకు ఏర్పాట్లు జరిగా యని కనీసంగా 9 మంది టి ఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్టు అధికారపార్టీ నుంచే స్పష్టమైన సంకేతాలు అందు తు న్నట్టు వార్తలొస్తున్నాయి. ఇప్ప టికే కొందరి సభ్యులతో మాట్లాడటం జరిగిందని, వీరిలో కొందరు కోరుకున్నట్టు తమ కు టుం బీకులకు రానున్న సార్వ త్రిక ఎన్నికలలో లోక్‌సభ సీటు కేటాయింపులు, తమ కు మంత్రి పదవులు ఇచ్చేం దుకు అధికార పక్షం అంగీకరించిట్టు గుసగు సలు విపక్షం నుంచే వినవ స్తోం ది. వీటిని ఇరు పక్షాలు ఈ వార్త లు ఖండించక పోయినా ఏదో జరగనుందన్న అనుమానం మాత్రం విపక్ష కాంగ్రెస్‌లో నెల కొంది. ధీటుగా ప్రభుత్వాన్ని నిల దీసే నేతలపైనే అధికార పక్షం కన్నేసి చర్చలు జరుపుతోందని భోగట్టా. మరోవైపు తనని టిఆర్ఎస్‌లో చేరా లంటూ ఆహ్వానించారని, ఈ విషయమై పార్టీ శ్రేణులతో చర్చలు జరుపు తున్నట్టు ఇటీవల ముందస్తు ఎన్నికలలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే గా ఎన్నికై సంద్ర వెంకట వీరయ్య మీడియా ముందు చెప్పారు. నియో జకవర్గంలోని పార్టీ నేతలతో దాదావు రెండు గంటలకు పైగా మంతనాలు సాగించారు. తెరాస నుంచి వచ్చిన ఆహ్వానం గురించి వివరించారు. దీంతో టిడిపి సభ్యులు ప్రమాణ స్వీకారం ముందే టిఆర్ఎస్ లో చేరుతా రని ప్రచా రం ఆరంభమైంది.



అటు ఏపిలోనూ...

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ని చీల్చి అధికార టిఆర్ఎస్ తన లో కలిపేసుకున్న నేపథ్యాన్ని గమనించిన టిడిపి కూడా ఆంధ్ర ప్రదేశ్‌లో విపక్ష వైఎస్సార్ కాంగ్రె స్‌పై దృష్టి కేంద్రీకరించి ఆ పార్టీ లో ఇబ్బందులు పడుతున్న శాస నసభ్యులు ఒక్కోక్కరితో మం తనాలు సాగించి అధికార పక్ష కండువా కప్పేసిం ది. ఇందుకు ప్రధా నంగా ఆ పార్టీ నేతలు చెప్పే అంశమేంటంటే, రాష్ట్రంలో తెలుగుదేశం అధికారం అందుకున్నది లగా యతూ ప్రభుత్వం కూల్చి వేతకు విపక్ష జగన్ అనేక విధాలుగా ప్రయ త్నించాడని, రెండు నెలల్లో ప్రభుత్వం పడిపోబోతోందని, తెలుగుదేశం పార్టీ నుంచి పలువురు శాస నసభ్యులు తమ పార్టీలో చేరబోతున్నారని ప్రకటనలు చేయటం ఒకటికాగా, జ్యోతిష్య నిపుణులు మరి నాలుగైదు నెలల్లో ముఖ్య మంత్రి కాబోతున్నావని చెప్పారంటూ పదే పదే జగన్ చేసిన ప్రకటనలు అప్పట్లో సం చల నం సృష్టించాయి కూడా. వాటికి సొంత మీడియా పదే పదే ప్రసారం చేయటంతో ఇది వాస్తవం కాబోతోందన్న భావన సామాన్య ప్రజానీకం అను కున్నట్టు కూడా ప్రచారం జరిగిం ది. అయితే వాస్తవ పరిస్థితి అందు కు భిన్నంగా సాగిందనటంలో సందేహం లేదు.

కానీ తానూహించింది ఒకటైతే, మరొకటి జరిగింద న్నట్టు సీన్ రివర్సయ్యి, వైసిపి నుంచి ఎమ్మెల్యేలు ఒక్కొక్కరిగా జారుకోవటం ఆరంభమైంది. ఆ సంఖ్య 23కు చేరింది. వీరిపై స్పీకర్‌కి ఫిర్యాదు చేసినా, కోర్టుని ఆశ్రయించినా ఫలి తం అంతంత మాత్రమే కావటంతో పాటు అధికార పార్టీలోకి జంప్ అయిన ముగ్గురు సుజయ కృష్ణ రంగారావు, ఆదినారాయణ రెడ్డి, అఖిల ప్రియలు మంత్రి పదవులు కూడా అందుకున్నారు. తమ సభ్యులకు కోట్లలో ఖరీదు కట్టి మరీ అధికార పార్టీ కొనుగోళ్లు చేస్తోందని వైసిపి ఆరోపణల పరంపర కొనసా గించినా ఫలితం లేకుండా పోయింది. చివరకు తమ సభ్యులు వేసే ప్రశ్నలకు తమ పార్టీ నుంచి జంప్ జిలానీలకే మంత్రిపదవులిచ్చి సమాధానాలు చెప్పించే పద్ధతి సహేతుకం కాదంది. దీంతో ప్రధాన, ఏకైక విపక్షంగా ఉన్న వైసీపీ ఈ సమావేశాలను బాయ్ కాట్ చేసింది. టీడీపీ లోకి జంప్ చేసిన 22 మంది ఎమ్మెల్యేలపైనా అనర్హత వేటు వేయాలని అంతవరకు శాసనసభా సమావే శాలకు హాజరు కావద్దని తమ పార్టీ శాసనసభ్యులకు హుకుం జారీ చేసారు. దీంతో ఎప్పుడూ లేనిది ఒకేసారి నిర్వహిస్తున్న వర్షాకాల, శీతాకాల సమా వేశాల్లో వింత పరిస్థితి ఎదురై ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. చివరికి అధికార పక్షమే విపక్ష పాత్ర పోషించగా, ఇన్నాళ్లు మిత్రుడిగా ఉన్న బిజెపి ప్రభుత్వం నుంచి వైదొలగ టంతో విపక్షంగా మారి విమర్శల జడివాన గుప్పించింది. కానీ అటు బిజెపి నుంచి ఇటు వైసీపి నుంచి అధికార పార్టీలోకి చేరేందుకు పలువురు సభ్యులు సిద్ధంగా ఉన్నట్టు వార్తలొస్తున్నాయి. ఇది ఎంతవరకు వాస్తవమో చూడాలి.

సుప్రీం నిర్ణయం ఎప్పటికి?

తెలంగాణలో బంగారు తెలంగాణ కోసం రాజకీయ శక్తుల పునరేకీకరణ అని కేసీయార్ సిద్ధాంతీకరించేయగా. అభివృద్ధి కోరుకునే వారు తమతో కలిసి వస్తున్నారంటూ ఏపి సిఎం చంద్రబాబు తేల్చి చెప్పేసారు. దీంతో పార్టీలు చెప్పినట్టు మాత్రమే నడిచే స్పీకర్లు జంపింగ్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయరన్నది సుస్పష్టమైపోయింది. అది అందరికీ తెలిసిందే కానీ తాజా గా సుప్రీంకోర్టు నవంబరు 8లోపు ఏదో ఒకటి తేల్చాలని గడువు పెట్టడంతో ఇద్దరు తెలుగు స్పీకర్లు ఏదో ఒకటి తేల్చి చెప్పని పరిస్థితి మాత్రం ఏర్పడినా, ఈలోగా తెలంగాణఅ అసెంబ్లీ రద్దు కావటంతో మళ్లీ కేసు వాయిదా పడింది. తెలంగాణ జంపింగ్ వ్యవహారాలపై కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లింది అంతా స్పీకర్ విచక్షణాధికారం పరిధిలోనిదేననీ, దీంట్లోకి సుప్రీం కోర్టు ఎంటర్ కాలే దని ఇప్పుడు అనుకోవటానికి వీల్లేదు ఎందుకంటే, ఆమధ్య అరుణాచల్ ప్రదే శ్, ఉత్తరాఖండ్ వ్యవహారాల్లో సుప్రీం జోక్యం చేసుకుంది క్రియాశీలకంగా వ్యవహరించింది స్పీకర్ల నిర్ణయాలు రాజ్యాంగ సమీక్షకు అతీతం కాదని సుప్రీం భావిస్తే కథ వేరే రకంగా మలువు తీసుకోవచ్చు ఒకవేళ స్పీకర్ స్పందించకపోతే, సుప్రీం గనుక ప్రతికూల వ్యాఖ్యలు గనుక చేస్తే అది దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తుంది.

ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు నేతృత్వం వహిస్తున్న నేతలు రాజకీయ పరిణితిని వినియోగించకుండా దుందుడుకుగా వ్యవహరిస్తే.. నష్టాలు తప్పవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అధికార పక్షమే ప్రతిపక్షంగా మారినా, సభలో పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ విపక్షాలను చీలుస్తూ, తమలో కలిపేసుకున్నా ప్రజల్లో చులకన తప్ప మరొకటిఉండదని అంటున్నారు. మరి ఇందరు సిఎంలు వింటారా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న!!

– సత్యగోపాల్, హైదరాబాద్






ఎన్టీఆర్-కథానాయకుడులో బాలకృష్ణ, విద్యాబాలన్ తదితరులు

బుజ్జగించి భజమెక్కించుకుని



అమ్మాయిలకు ఎందుకు కోపమెస్తుందో.. ఎందుకు ప్రేమ పుట్టుకొస్తుందో బ్రహ్మదేవుడికి కూడా తెలియదు. ముఖ్యంగా తను ప్రేమిస్తున్న కుర్రాడు ఇరవై నాలుగు గంటలు తననే అంటిపెట్టుకుని ఉండాలని, తనే లోకంగా ఉండాలని కోరుకుంటున్నారు నేటి తరం అమ్మాయిలు. వారి అంచనాలు ఏమాత్రం తక్కువైనా.. తాట తీస్తారు. ఇక వాళ్లను బుజ్జగించుకోవడానికి నానా పాట్లు పడాల్సిందే. ఈ చిత్రాన్ని చూస్తుంటే రామ్‌చరణ్ అదే పనిలో ఉన్నాడని చెప్పకనే తెలిసిపోతోంది. ఫ్యామిలీ మెంబర్స్ అందరి ముందు తన ప్రేయసి కాలు పట్టుకొని, మరో కాలును భుజాన పెట్టుకొని ఆమెజు బుజ్జగించుకునే ప్రయత్నం చేస్తున్నాడు!!

డాక్టర్ కల్కి శేఖర్



డా.రాజశేఖర్ నటించిన పి.ఎస్.వి.గరుడవేగ బాక్సాఫీస్ వద్ద సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. పవర్‌ఫుల్ రోల్స్‌తో తనకంటూ ఓ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న కథానాయకుడు డా.రాజశేఖర్ హీరోగా.. అ వంటి విలక్షణమైన చిత్రాన్ని తెరకెక్కించిన ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో రూపొందుతోన్న చిత్రం కల్కి.

శివానీ శివాత్మిక మూవీస్ బ్యానర్ సమర్పణలో హ్యాపీ మూవీస్ పతాకంపై రూపొందుతోన్న ఈ చిత్రాకి సి.కల్యాణ్, శివానీ రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్ నిర్మాతలు. ఈ చిత్రంలో ఆదాశర్మ, నందితాశ్వేత, స్కార్లెట్ విల్సన్ హీరోయిన్లుగానటిస్తున్నారు. అశుతోష్ రానా మరియు నాజర్ ఈ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 1983 బ్యాక్‌డ్రాప్‌లో సినిమా సాగుతుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను నూతన సంవత్సరం సందర్భంగా విడుదల చేశారు



ఇది ఇంకోటి

సూపర్‌స్టార్ మహేష్ హీరోగా.. సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, వైజయంతి మూవీస్, పి.వి.పి సినిమా పతాకాలపై రూపొందుతోన్న భారీ చిత్రం 'మహర్షి'. సూపర్‌స్టార్ మహేష్‌కు ఇది 25వ చిత్రం కావడం విశేషం. ఈ చిత్రాన్ని చాలా పెద్ద స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెకండ్ లుక్‌ను నూతన సంవత్సర కానుకగా డిసెంబర్ 31 సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేశారు. ఈ చిత్రం షూటింగ్ భారీ ఎత్తున జరుగుతోంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో షెడ్యూల్ పూర్తయింది. జనవరి రెండో వారం నుంచి మార్చి వరకు జరిగే షెడ్యూల్‌తో టోటల్‌గా షూటింగ్ పూర్తవుతుంది. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్‌లో ప్రపంచవ్యాప్తంగా చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

సూపర్‌స్టార్ మహేష్ సరసన పూజా హెగ్డే కథానాయికగా నటిస్తోంది. కామెడీ కింగ్, హీరో అల్లరి నరేష్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. భారీ తారాగణం నటిస్తోన్న ఈ 'మహర్షి' చిత్రం హై టెక్నికల్ వేల్యూస్‌తో రూపొందుతోంది.

దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సూపర్ మూవీకి కె.యు.మోహనన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. హరి సాల్మన్, సునీల్‌బాబు, కె.ఎల్.ప్రవీణ్, రాజు సుందరం, శ్రీమణి, రామ్-లక్ష్మణ్ ఇతర ముఖ్య సాంకేతికవర్గం!!

కొత్త ఏడాదికి ఇలా స్వాగతం పలికారు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు కొత్త సంవత్సరానికి భార్యాపిల్లలతో స్వాగతం పలికారు. భార్య నమ్రత, పిల్లలు సితార, గౌతమ్‌లతో కలిసి ఇంట్లోనే 2018కి వీడ్కోలు పలికి, 2019ని సాదరంగా ఆహ్వానించారు!!



లక్ష్మీరాయ్ లక్కీ రాయ్ అనిపించుకునేనా?

అందం, అభినయం, నాట్యం వంటి అంశాలన్నిటిల్లో ఏ హీరోయిన్‌కూ తీసిపోనన్ని మార్కులు స్కోర్ చేసే లక్ష్మీరాయ్.. లక్ విషయంలో మాత్రం సరైన మార్కులు తెచ్చుకోలేకపోతోంది. ఏదో ఒక భాషలో కంటిన్యూస్‌గా ప్రయత్నించకపోవడం కూడా ఇందుకు ఒక కారణంగా చెప్పొచ్చు. అందుకే 2019పై చాలా ఆశలు పెట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న వేరీజ్ వెంకట లక్ష్మి విడుదలకు సిద్ధమవుతోంది. మరి ఈ సినిమాతోనైనా లక్ష్మీరాయ్‌కి కలిసివస్తుందేమో చూడాలి!!





ఎఫ్-2 లో వెంకటేష్, తమన్నా, వరుణ్‌తేజ్, మెహరీన్

తదుపరి పెళ్లి వీళ్లదే



2018లో అనుష్క శర్మ, సోనమ్ కపూర్, దీపిక పదుకునే, ప్రియాంక చోప్రాల పెళ్లిళ్లు జరిగిపోయాయి. ఇక జరగాల్సింది ఆలియాభట్‌దే. దీపిక, కత్రినా సహా లెక్కలేనంతమంది అమ్మాయిలతో డేటింగ్ చేసిన రణవీర్ ప్రస్తుతం ఆలియాభట్‌తో సహజీవనం చేస్తున్నాడు. ఆలియాభట్ తండ్రి మహేష్‌భట్ వీరిద్దరి పెళ్లికి ఎప్పుడో ఆమోదం తెలుపగా.. రణబీర్ కపూర్ పేరెంట్స్ రిషి కపూర్ కూడా తమ కుమారుడి పెళ్లి ఆలియాతో జరిపించేందుకు సుముఖంగానే ఉన్నారని తెలుస్తోంది. న్యూ ఇయర్ వేడుకలు న్యూయార్క్‌లో జరుపుకున్న ఈ జంట ఈ ఏడాదిలోనే జంట కానున్నారని బాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది!!

రిలీజ్ సన్నాహాల్లో రహస్యం



సాగర్ శైలేష్, శ్రీ రితిక జంటగా 'జబర్దస్త్' అప్పారావు ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'రహస్యం'. సాగర శైలేశ్ దర్శకత్వంలో భీమవరం టాకీస్ పతాకంపై తుమ్మలపల్లి రామసత్యనారాయణ నిర్మించారు. టాప్ డైరెక్టర్స్ వి.వి.వినాయక్, రామ్ గోపాల్ వర్మ, పూరి జగన్నాథ్ మరియు మారుతీ ఈ సినిమా ట్రైలర్లు విడుదల చేసి విజయవంతం అవ్వాలని అభినందించారు.

తాజాగా హీరో శ్రీకాంత్ ఈ రహస్యం సినిమా ప్రమోషన్ పోస్టర్‌ను విడుదల చేసారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ "తుమ్మలపల్లి రామసత్యనారాయణ గారు మంచి నిర్మాత. అయన మంచి ప్లానింగ్‌తో సినిమాలు విడుదల చేస్తారు. రహస్యం సినిమా ట్రైలర్ చూసాను చాలా బాగుంది, మంచి విజయం సాదించాలి అని కోరుకుంటున్నాను" అని అన్నారు!!

కుంభమేళాలు తిండిపెడతాయా?

లక్నో: ఉత్తర్రపదేశ్ లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ పార్టీ నుంచి ఇటీవలే బయటకొచ్చిన సావిత్రి బాయి పూలే విమర్శలు గుప్పించారు. ఒకవైపు ఉద్యోగాలు, హక్కుల కోసం తాము పోరాడుతుంటే, యూపీ ప్రభుత్వం కుంభమేళాలు, దేవాలయాలంటూ కోట్ల రూపాయలు కుమ్మరిస్తూ దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కుంభమేళాలు, దేవాలయాలు దళిత, గిరిజన, ముస్లింలకు తిండిపెడతాయా? ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నారని దుయ్యబట్టారు. దేశాన్ని పాలించేది రాజ్యాంగం తప్ప, దేవుడు, దేవాలయాలు కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని అమలు చేస్తే దేశ ప్రగతిలో మార్పు వస్తుందని సూచించారు. ఈ సందర్భంగా యూపీలో శాంతిభద్రతలపైనా ఆమె విమర్శలు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో యోగి ఆదిత్యనాథ్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, ఈ విషయంలో సీఎం యోగి పట్టుసాధించలేకపోయారని విమర్శించారు.

సెక్రటేరియట్‌కు వచ్చిన పారికర్

పణజి: గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ అనారోగ్య కారణాలతో గత నాలుగు నెలలుగా ఆసుపత్రి, ఇంటికే పరిమితమైన సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ ప్రభుత్వ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆ సందర్భంగా ముక్కులో పైపు పెట్టుకుని ఉన్న ఆయనను చూసి అందరూ షాక్ అయ్యారు. మరోవైపు, న్యూ ఇయర్ సందర్భంగా పారికర్ ఈరోజు సెక్రటేరియట్ కు వచ్చారు. ఉదయం 10.45కు సెక్రటేరియట్ లోని తన కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున సెక్రటేరియట్ కు చేరుకున్న బీజేపీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యోగుల సమస్యలపై ఉన్నతాధికారులతో పారికర్ సమీక్ష నిర్వహించారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు, ప్రమోషన్లు, బదిలీలపై చర్చించారు. సీఎం కార్యాలయ సిబ్బందితో కూడా ఆయన సమావేశమయ్యారు.

పోలవరానికి సందర్శకుల వెల్లువ



- మొత్తం 1.32 లక్షల మంది సందర్శన
- సందర్శకులకు విజ్ఞానం, వినోదం
- నవంబర్ నెలలో రికార్డు స్థాయిలో 1731 బస్సులు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పోలవరం ప్రాజెక్టు ఆంధ్రుల జీవనాడిగా మారుతుంది. పోలవరం ప్రాజెక్టు సందర్శకుల తాకిడి రోజురోజుకు పెరుగుతుంది. ఇది పర్యాటక కేంద్రంగా మారుతుందా అనే విధంగా ప్రజలు తరలి వెళుతున్నారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు కష్ణాజిల్లా నుంచి ఆర్టీసీ బస్సులలో ప్రవాహం మాదిరిగా తరలివెళుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 80 శాతం మేర ఒక్క కష్ణాజిల్లా నుంచే ఆర్టీసీ బస్సులలో తరలి వెళ్ళే వారి సంఖ్య ఉందని గణాంకాలు చెబుతున్నాయి. మే నాల్గవ తేదీ నుంచి ప్రారంభమైన పోలవరం ప్రాజెక్టు సందర్శన కార్యక్రమానికి ఇప్పటి వరకు కష్ణాజిల్లా నుంచి 3,302 ఆర్టీసీ బస్సులు తరలి వెళ్ళటం విశేషం. మే నెలలో ప్రారంభమైన సందర్శనకు ప్రతి నెలా రెండు నుంచి నాలుగు రెట్ల చొప్పున ఆర్టీసీ బస్సులు బయలుదేరుతుండటం విశేషం. సగటున బస్సుకు 40 మంది ప్రయాణీకుల చొప్పున చూస్తే ఇప్పటి వరకు 1.32 లక్షల మంది ప్రజలు పోలవరం ప్రాజెక్టును సందర్శించటం గమనార్హం. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) క ష్ణా రీజియన్ ఈ ఏడాది మే నెల నుంచి బస్సులను అందిస్తోంది. ఇరిగేషన్ శాఖ నుంచి వచ్చే సిఫార్సు లేఖల ప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టు సందర్శనకు సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, పల్లెవెలుగు తదితర బస్సులను అందుబాటులో ఉన్న ఫ్లీట్ ప్రకారం ఆర్టీసీ కష్ణా రీజియన్ సమకూరుస్తోంది. మే నెలలో 45 బస్సులు బయలు దేరితే జూన్ నెలలో 38 బస్సులు మ్రా మే బయలుదే రాయి. జూలై నెలలో 326 బస్సులు బయలుదేరాయి. ఆగస్టులో ఈ సంఖ్య 473 కు చేరుకుంది. సెప్టెంబరులో కేవలం 59బస్సులు మ్రామే వెళ్ళాయి. నెర్రలిచ్చి కుంగిపోయిన రోడ్డు వునరుద్ధరణ పనుల వల్ల బస్సుల సంఖ్య తక్కువగా ఉంది. తిరిగి రోడ్డును వునరుద్ధరించిన తర్వాత అక్టోబరు నెలలో 630 బస్సులు కష్ణాజిల్లా నుంచి పోలవరం బయలుదేరి వెళ్ళాయి. ఇక ఆల్‌టైమ్ గ్రేట్‌గా నవంబరు నెలలో 1,731 బస్సులు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరి వెళ్ళటం విశేషం. నవంబరు నెలలో 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 1,316 బస్సులు నడవటం విశేషం. సగటున రోజుకు 100కు పైగా బస్సులు నడవటం గమనార్హం. ఈ నెల డిసెంబర్‌లో ఈ సంఖ్య రెట్టింపుగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు.

బస్సులిస్తున్న ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లింపులు...:పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బస్సులు ఇస్తున్న ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం దానికైన ఖర్చును చెల్లిస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు నడిపిన పనులకు సంబంధించి ఆర్టీసీకి రూ.10.70 కోట్ల మేర ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం తనకు అందిన బిల్లుల ప్రకారం ఇప్పటి వరకు రూ.4.93 కోట్లను చెల్లించటం విశేషం.

సందర్శకులకు విజ్ఞానం, వినోదం...:పోలవరం ప్రాజెక్టు మహా కట్టడం పనులను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. దాదాపుగా 40 మంది గ్రూపుగా వచ్చి ఇరిగేషన్ అధికారులకు లేఖ పెట్టుకుంటే ఆర్టీసీకి సిఫార్సు లెటర్ ఇస్తున్నారు. పోలవరం సందర్శనకు వెళ్ళేవారికి అక్కడ గైడ్లుగా ఉన్న సిబ్బంది ప్రాజెక్టు స్వరూపం గురించి వివరిస్తారు. కమ్మటి భోజనం పెట్టి మరీ పంపిస్తారు. పట్టిసీమను కూడా సందర్శకులు వీక్షిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 1.43 లక్షల మంది ప్రజలు సందర్శించారంటే జిల్లా జనాభాలో 1.4 శాతం మంది సందర్శించారని అర్థమౌతోంది. కుటుంబానికి ఒక్కరు చొప్పున సందర్శించటం వల్ల, పోలవరం సందర్శన అనుభూతులు ఆ




కుటుంబాలకు సంబంధించి మరో 4.20 లక్షల మందికి పంచుకునే అవకాశం ఉంటుంది. పోలవరం బస్సుల సంఖ్య పెరగటం వల్ల రాను రాను డిమాండ్గకు తగిన విధంగా బస్సులను సమకూర్చలేమేమోన్న ఆందోళనతో ఉన్నారు. షెడ్యూల్ సర్వీసుల మీద ప్రభావం చూపితే సాధారణ ప్రయాణీకుల నుంచి ఆగ్రహం వ్యక్తమౌతుంది. కాబట్టి ఆర్టీసీ ఎలా బ్యాలెన్స్ చేస్తుందో వేచి చూడాల్సిందే !

సందర్శనావకాశం అందరికీ కల్పించాలి....:పోలవరం సందర్శనకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు రాజకీయ వర్గాలకు ఇచ్చిన ప్రాధాన్యత మిగిలిన వర్గాలకు ఇవ్వటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అనేక పాఠశాలలు, కాలేజీ యాజమాన్యాలు, పలు సంస్థల తరవున సిఫార్సు లెటర్లు కోరుతున్నా, ప్రాధాన్యత ఇవ్వటంలేదనుకుంటున్నారు. విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల వారికి మంచి జ్ఞానం కలుగుతుంది. రేపటి పౌరులు ఈ భారీ కట్టడాన్ని వీక్షించి స్ఫూర్తి పొందుతారు. వివిధ సంస్థలకు కూడా అవకాశం కల్పించటం వల్ల పదిమందికి గొప్పగా చెబుతారు. రాజకీయ కోణంలోనే చూడటం వల్ల ప్రభుత్వం కల్పించిన ఈ కార్యక్రమ ఉద్దేశ్యం కూడా దెబ్బతినే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఇరిగేషన్ అధికారులు ఈ దిశగా ఆలోచించి అందరికీ పోలవరం సందర్శనకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ప్రజలనుకుంటున్నారు.

లక్ష్మీ నృసింహ క్షేత్రానికి మరిన్ని హంగులు

- రూ.3 కోట్లతో పనులు
- దాతల సహకారంతో అభివృద్ధి

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :రాజధాని అమరావతి ఏరియాలో సుప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన మంగళాద్రి శ్రీ లక్ష్మీ నసింహస్వామివారి దేవస్థానానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. రాజధాని పర్యటనకు వస్తున్న సందర్శకులు మంగళాద్రి క్షేత్రాన్ని దర్శించుకునేందుకు వస్తుండడంతో మంగళాద్రి క్షేత్రం నిత్యం భక్తుల రద్దీతో కళకళలాడుతోంది. ఇదే సందర్భంలో ఆలయ అధికారులు క్షేత్రఅభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఆలయానికి తగినన్ని నిధులున్నా, వాటిని ఖర్చు చేయరాదన్న నిబంధనల మేరకు సొంత నిధులను పరిమితంగా వినియోగిసూ, భక్తులను మెప్పించి ఒప్పించి వారినే ముఖ్య దాతలుగా చేసుకుని ఆలయంలో కీలకమైన అభివృద్ధి పనులను జరిపిస్తున్నారు. మంగళాద్రి క్షేత్రంలో రూ.మూడు కోట్ల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయి. ఇందులో సగం నిధులు దాతలు సమకూర్చినవే కావడం గమనార్హం. మంగళాద్రి క్షేత్రాన్ని త్రి నారసింహక్షేత్రంగా పురాణాలు వర్ణిస్తున్నాయి. దిగువ సన్నిధిలో శాంతమూర్తియైన శ్రీ లక్ష్మీ సమేత నసింహస్వామి కొలువైయుండగా, కొండ మధ్య భాగాన యుగయుగాల దేవునిగా పేరొందిన పానకాల నసింహస్వామి స్వయంభువై వున్నారు. ఇక కొండ శిఖరాన జ్వాలా నసింహస్వామి ఓ చిన్న మూకుడువంటి నిర్మాణంలో దీపం మాదిరి వెలుగొందుతూ కనిపిస్తారు. ఈ స్వామినే స్థానికులు గండాలయస్వామిగా పిలుచుకుంటారు. ఈ గండాలరాయుని సన్నిధి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉంది. తొలిసారిగా దీనిని రూ.45 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నారు. పట్టణానికి చెందిన కొందరు యువకులు మిత్రబందంగా ఏర్పడి ఈ అభివృద్ధి పనులను చేపట్టారు. దిగువ సన్నిధిలో ఆగ్నేయంగా వంటశాలను రూ 25 లక్షల వ్యయంతో పునర్నిస్తున్నారు. ఈనిధులను కూడాదాతలే విరాళంగా అందిస్తున్నారు. దిగువ సన్నిధిలో దక్షిణప్రాకారాన్ని ఆనుకుని ఆలయ ప్రాంగణంలో ఉన్న వాహనశాల బాగా శిథిలమైపోగా ఓ దాత రూ.25 లక్షల ఖర్చుతో దానిని ఆధునికంగా పునర్నిర్మిస్తున్నారు. దీంతో పాటు ఆలయ ప్రాంగణంలోని యాగశాలను నూరుశాతం రాతి నిర్మాణంగా రూ.30 లక్షల వ్యయంతో ఆధునీకరించేందుకు రంగం సిద్ధంచేశారు. పట్టణంలోని మన్నెంవారి వీధిలో ఉన్న ఆలయానికి చెందిన ఖాళీస్థలం 3.30 ఎకరాలను ఆలయ నిధులు రూ.37 లక్షల వ్యయంతో గోశాలగా అభివృద్ధిచేస్తున్నారు. ఈ అభివద్ధి పనులన్నీ ఓ‌త్తయితే, దిగువ సన్నిధిలో ఎన్నో ఏళ్లుగా మూతపడివున్న పశ్చిమ ప్రాకారం తాలూకు ద్వారాన్ని తెరిపించి ఉంచేందుకుగాను దానిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం ఆలయ నిధులు రూ.1.30 కోట్లను వెచ్చిస్తున్నారు. గతేడాది ప్రారంభమైన ఈ పనులు ప్రస్తుతానికి 70 శాతం పూర్తయ్యాయి. వచ్చే బ్రహ్మోత్సవాలనాటికి దీనిని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి పశ్చిమద్వారాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇవిగాక ఎగువ దిగువ సన్నిధుల్లో గ్రీనరీ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ



పది లక్షలను మంజూరు చేసింది. ఈ పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

దాతల సహకారం మరువలేనిది...

మంగళగిరి ఓ దివ్యక్షేత్రం. దీనిని మరింతగా అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు వస్తుండడం సంతోషం. దిగువ సన్నిధిలోని ఆలయశిఖరానికి బంగారు తాపడం చేయించాలని భావిస్తున్నాం. భక్తుల నుంచి బంగారాన్ని విరాళాల రూపంలో సేకరించడం ద్వారా ఈ బహత్కార్యాన్ని చేపట్టాలని అనుకుంటున్నాం. ఈ ప్రణాళికను ఆచరణలో పెట్టేందుకు అనుమతులను కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం అనుమతిస్తే అభివృద్ధి పనులను మరింత ముమ్మరం చేస్తామని ఈవో మండెవూడి పానకాలరావు తెలిపారు.

ఉత్తరాంధ్రలో నదీ అనుసంధానం



విజయవాడ, సూర్య బ్యూరో : ఉత్తరాంధ్రలో మరో నదీ అనుసంధానానికి రంగం సిద్ధమయింది. వంశధారలో వథాగా పోతున్న వరద జలాలను బాహుదా నదికి మళ్లించి, ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దులో కరవు నేలకు నీటిని అందించను న్నారు. 2015లో శ్రీకాకుళం జిల్లా పరిస్థితులపై ముఖ్యమంత్రి సమీక్ష సందర్భంగా ఈ ఆలోచన పురుడు పోసుకుంది. అనంతరం ఆ ప్రతిపాదనపై సమగ్ర సర్వే చేసి, పూర్తి స్థాయి ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను తాజాగా సిద్ధం చేశారు. మొత్తం 25 టీఎంసీల వరద జలాలను వినియోగించుకునేలా హిరమం దలం జలాశయం నుంచి 118 కిలోమీ టర్ల మేర ఒక హైలెవెల్ కాలువ తవ్వి ఆ నీటిని ఇచ్ఛాపురం వరకు మళ్లి స్తారు. అధికారుల లెక్కల ప్రకారం వంశధారలో 87.50 టీఎంసీల వరద జలాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అనుసంధా నానికి రూ.4440 కోట్లు ఖర్చవుతుందని ప్రాథ మికంగా లెక్కించారు. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో రూపుదిద్దుకుంటే దాదాపు 2 లక్షల ఎకరాలకు ప్రయో జనం కలుగుతుందని చెబుతున్నారు. ప్రస్తు తానికి శ్రీకా కుళం జిల్లాలోని 14 మండలాల్లో 1,06,000 ఎకరాల కొత్త ఆయక ట్టుకు నీరందుతుంది. నాలుగు మండలా ల్లోని 54 వేల ఎకరాల స్థిరీకరణ సాధ్యమవుతుంది.

హిరమండలం నుంచి : ప్రస్తుతం వంశధార రెండో భాగం రెండో దశలో భాగంగా హిరమం దలం జలాశ యానికి నీరు తీసుకువస్తున్నారు. ఈ జలాశ యంలో 19.5 టీఎంసీల నీటిని నిల్వ చేయను న్నారు. ఇక్కడి నుంచే కాలువ తవ్వి బాహుదా నది వరకు తీసుకువెళ్తారు. హిరమండలం మండ లంలోని పెద్ద సంకిలి గ్రామం నుంచి ఈ కాలువ ప్రారంభమవుతుంది. రెండు భాగాలుగా ఈ ప్రాజెక్టును చేపట్టే అవకాశం ఉంది. 55వ కిలోమీ టరు వరకు కాలువ తవ్వకానికి రూ.1938 కోట్లు, ఆ తర్వాత 118.50 కి.మీ. వరకు తవ్వకానికి మరో రూ. 2502 కోట్లు ఖర్చవుతుందని అంచనా. కాలువ మధ్య లో మొత్తం ఏడు చోట్ల వయాడక్టులు నిర్మించాల్సి ఉం టుంది. 17చోట్ల రెండు వరుసల వంతెనలు, 15 చోట్ల ఒక వరుస వంతెనలు, 35 చోట్ల అండర్ టన్నెళ్లు నిర్మించాలి.

నాలుగు కొత్త జలాశయాలు : ఈ పథకంలో భాగంగా 4 చోట్ల కొత్త జలాశయాలు నిర్మించాల్సి ఉంటుంది. మొ త్తం 6.10 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునేలా వీటిని నిర్మి స్తారు. పెద్దలోగిడి, రంగసాగరం, రేగులపాడు, హంసరాలి వద్ద ఈ కొత్త జలాశయాలు ఏర్పాటు చేస్తారు. ఇవి కాకుండా రంగ సాగరం, అసర్ల సాగరంలలో ఇప్పుడున్న జలాశయాల సామర్థ్యాన్ని 1.97 టీఎంసీల స్థాయికి పెంచుతారు. పరిశీలనలో నివేదిక: ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి నివేదికను జలవనరులశాఖ ఉన్నతాధికారులు పరి శీలిస్తున్నారు. నిపుణుల కమిటీ శ్రీకాకుళం జిల్లాకు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుంది.


లే అవుట్లకు సరికొత్త నిబంధనలు

- లే అవుట్ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలి
- ఐదు సంవత్సరాల నిర్వాహణ భాధ్యత రియల్టర్‌లదే
- ఆరు సంవత్సరాల లోపే లే అవుట్‌ను అభివృద్ధి చేయాలి

కరీంనగర్-సూర్యప్రధానప్రతినిధి:రియల్ మోసాలకు ఇక కాలం చెల్లనున్నది. నిబంధనలకు అతిక్రమించి ఇష్టారాజ్యంగా లే అవుటు నిర్మాణాలు చేపట్టి ప్లాట్ల అమ్మకాలు చేపడుతున్న నిర్మాణ రంగ సంస్థల ఆగడాలకు శాశ్వత చెక్ పడునున్నది. ఈ మేరకు లే అవుట్ నిర్మాణంలో నూతన నిబంధనలు అమల్లోకి రాబోత్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలకు ఉపక్రమించింది. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. త్వరలోనే నూతన నిబంధనలు అమల్లోకి తీసుకువచ్చి మోసపూరిత రియల్టర్లపై ఉక్కుపాదం మోపనున్నారు.

అడుగడుగునా ఉల్లంఘనలే : లే అవుట్ వేయాలంటే చాలా మంది రియల్టర్లు నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారు. వాస్తవంగా లే అవుట్ అనుమతి విషయంలో గ్రామ పంచాయితికి ఎలాంటి అధికారం లేదు. కాని ఫోర్జరి సంతకాలు, పాత తేదిలతో అనుమతులు ఉన్నాయంటు నమ్మబలికి అమాయక ప్రజలకు అంట గట్టి చేతులు దులుపుకున్నారు. అంతే కాదు కొన్ని చోట్ల రియల్టర్లు ప్రాథమిక లే అవుట్ అనుమతి తీసుకుని లే ఫైనల్ లే అవుట్ అనుమతులు తీసుకోక పోవడ, లే అవుట్ అభివృద్ధిని మధ్యలోనే చేతులెత్తేయడం, అనుమతులు పొందే సమయంలో చూపించినట్లుగా కాకుండా వాస్తవికంగా మరోలా పరిస్థితులు ఉంచి అడ్డదారి అమ్మకాలు చేపట్టడం, కనీసం నిబంధనల విషయంలో రోడ్డు, నాణ్యతాప్రమాణాలు, ప్రజా అవసరాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ పరిస్థితులన్నింటికి చెక్ పెడుతు ప్లానింగ్ విభాగం అధికారులు పకడ్బంది నిబంధనలకు రూపకల్పన చేశారు. వినియోగదారులకు నమ్మకమైన ప్లాట్లు అందించాలనే లక్ష్యంతో ప్రస్తుతం అమలవుతున్న విధానాలకు స్వస్తి పలికి కొత్త నిబంధనలకు తెరపైకి తీసుకువచ్చారు. ఈ ప్రతిపాదనలను పురపాలక శాఖ సెక్రటరికి నివేదిక అందించనున్నారు. ఇక్కడి నుంచి సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెల్లి ఈ ప్రతిపాదనపై ఆమోద ముద్ర పొందిన తర్వాత అమల్లోకి తీసుకువచ్చేందుకు సన్నహాలు చేస్తున్నది.

ప్రస్తుత నిబంధనలు : ● పట్టణ, పంచాయతీ భూముల్లో లే అవుట్లు వేయాలంలు తప్పని సరి ఆయా కార్యాలయాల నుంచి అనుమతులు తీసుకోవాలి. ● ఇందుకు నిర్ణిత ఫీజులు, 30శాతం రహదారులకు మరో 10-15శాతం ప్రజా అవసరాలకు కేటాయించాలి. ● ఇప్పటి వరకు లే అవుట్లుకు ఎండిపి పరిధిలో 30 ఫీట్ల రోడ్, గ్రోత్ కారిడార్‌లో 40ఫీట్ల నిబంధన ఉండేది. ● లే అవుట్‌లో నాణ్యమైన రోడ్లు వేయడంతో పాటు ఐదు సంవత్సరాల పాటు నిర్వాహన భాధ్యత రియల్టర్‌లదే. ● లే అవుట్



అనుమతులు తీసుకొని, మళ్లీ మార్పులు కారణంగా రివైజ్డ్ లే అవుట్‌కు కచ్చితంగా ఎన్‌వోసి సమర్పించాలి. 6 సంవత్సరాలలోపు లే అవుట్‌ను అభివృద్ధి కూడా చేయాలి. ● గ్రామ పంచాయితి పరిధిలోని భూములకు ఖచ్చితంగా అనుమతులు మంజురు చేస్తుంది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే సంబంధిత శాఖ లేఖలు రాసింది.

టీ అమ్మిన సోనూసూద్.. ఎగబడిన అభిమానులు

న్యూఢిల్లీ: ప్రముఖ నటుడు సోనూసూద్ ఓ టీ స్టాల్‌లో టీ అమ్మారు. ఆ టీని కొనుక్కునేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. అయితే సోనూ కాలేజ్ చదివే రోజుల్లో నాగపూర్‌లోని ఓ టీ స్టాల్‌లో ఎక్కువగా గడిపేవారట. తాజాగా ఆయన నాగపూర్‌కి వెళ్లి చిన్ననాటి విషయాలను మరోసారి గుర్తు చేసుకున్నారు. సోనూ ప్రతినాయకుడి పాత్రలో నటించిన సింబా చిత్రం మంచి సక్సెస్ సాధించింది. విడుదలైన మూడు రోజుల్లోనే రూ.100 కోట్లు రాబట్టింది. ఈ నేపథ్యంలో నాగపూర్ వెళ్లిన సోనూ అక్కడి విశేషాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. సింబా సినిమా సక్సెస్‌ను నాగ్‌పూర్ టీ స్టాల్ వద్ద సెలబ్రేట్ చేసుకుంటున్నాను. నా కాలేజ్ రోజుల్లో ఎక్కువగా ఇక్కడే గడిపాను.

కేన్సర్ నాకొచ్చిన గొప్ప బహుమతి బాలీవుడ్ నటి మనీషా కొయిరాలా

2012లో కేన్సర్ బారిన పడిన మనీషా

న్యూఢిల్లీ: ఒవేరియన్ కేన్సర్‌తో బాధపడి మరణం అంచుల వరకు వెళ్లొచ్చిన బాలీవుడ్ నటి మనీషా కొయిరాలా కొండంత ఆత్మవిశ్వాసంతో దానిని జయించింది. 2012లో తనకు కేన్సర్ వచ్చినట్టు తెలుసుకున్న ఆమె కుంగిపోలేదు. ధైర్యంగా దానిని ఎదుర్కొంది. తనకు కేన్సర్ రావడానికి తన లైఫ్ స్టైలే కారణమని పలుమార్లు చెప్పుకొచ్చిన మనీషా ఆ తర్వాత ఆ జీవితానికి దూరం జరిగింది. తాజాగా, కేన్సర్ తనకు వచ్చిన గొప్ప బహుమతి అని పేర్కొంది. కేన్సర్ తన జీవితంలోకి వచ్చి గొప్ప ధైర్యాన్ని ఇచ్చిందని, జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పిందని పేర్కొంది. తాను ఆల్కహాలిక్‌గా మారిపోవడం, నియంత్రణ లేని లైఫ్ స్టైల్ తనను వ్యాధుల వైపు నడిపించిందని పేర్కొంది. ఒకవేళ కేన్సర్ రాకుంటే మరో వ్యాధి ఏదో తన జీవితాన్ని కబళించి ఉండేదని వివరించింది. కేన్సర్‌ను నాకొచ్చిన బహుమానంగానే భావిస్తా. అది నా ఆలోచనలో పదును పెంచింది. నా దృక్కోణాన్ని మార్చింది. నా దుందుడుకు స్వభావాన్ని, ఆందోళనను ప్రశాంతంగా మార్చుకోవడంలో సఫల మయ్యానుఅని మనీషా వివరించింది.

తమిళనాట మొదలైన సంక్రాంతి సందడి

చెన్నై: తమిళనాడులో సంక్రాంతి సందడి కొత్త సంవత్సరం వచ్చిన తొలిరోజే ప్రారంభమైంది. అరియలూరు జిల్లా సాత్తాన్ కుప్పంలో జల్లికట్టు పోటీలు మంగళవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. సుమారు 60 ఎద్దులు పరుగులు పెడుతుంటే, వాటిని అదుపు చేసేందుకు 300 మంది యువకులు పోటీ పడ్డారు. ఈ పోటీలను తిలకించేందుకు వేలాది మంది తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. నేడు విరుద్ నగర్ జిల్లాలో జల్లికట్టు పోటీలు ప్రారంభం కానున్నాయి. కాగా, జల్లికట్టు కారణంగా జంతువులను హింసించరాదని, పండగను ప్రశాంతంగా జరువుకోవాలని యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఎస్పీ గుప్తా వెల్లడించారు. సుప్రీంకోర్టు నిబంధనలను మీరకుండా జల్లికట్టు జరువుకోవచ్చని అన్నారు.

ఈ ఏడాది ఎన్నికలు జరిగే వివరాలివే

న్యూఢిల్లీ: 2019 సంవత్సరంలో ఇండియాలోని పలు రాష్ట్రాలతో పాటు, వచ్చే ఐదేళ్లు దేశ పరిపాలన ఎవరి చేతుల్లో ఉంటుందో తేల్చే లోక్ సభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ - మే నెలల్లో లోక్ సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, జమ్ము అండ్ కశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగనున్నాయి. రెండు నెలల వ్యవధిలో ఐదు రాష్ట్రాలకు, లోక్ సభకు ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్న ఎన్నికల కమిషన్, మార్చిలో షెడ్యూల్ ను ప్రకటిస్తుందని అంచనా. ఆపై అక్టోబర్ లో మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలు, నవంబర్ లో జార్ఖండ్ ఎన్నికలు జరగాల్సివుంది. ఈ మూడు రాష్ట్రాలకూ ఒకేసారి షెడ్యూల్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.

అమెరికాకు వార్నింగ్ ఇచ్చిన కిమ్ జాంగ్

న్యూఢిల్లీ: అగ్రరాజ్యం అమెరికాకు ఉత్తరకొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన ప్రసంగిస్తూ... తమపై ఆంక్షలను కొనసాగిస్తే, తాము మరో దారి చూసుకోక తప్పదని అమెరికాను హెచ్చరించారు. అంతర్జాతీయ సమాజం ముందు తమకు ఇచ్చిన హామీని అమెరికా నిలబెట్టుకోవాలని కోరారు. లేని పక్షంలో... తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవటానికి తాము మరో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.అమెరికా సరైన రీతిలో స్పందిస్తే... డీన్యూక్లియరైజేషన్ ప్రక్రియ మరింత వేగంగా కొనసాగుతుందని కిమ్ తెలిపారు. ప్రపంచానికి మేలు కలిగించేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో చర్చలు జరిపేందుకు తాను ఏ క్షణమైనా సిద్ధమేనని చెప్పారు. తమ సహనాన్ని పరీక్షించవద్దని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా తమపై ఒత్తిడిని కలిగించవద్దని తెలిపారు. అమెరికాతో కలసి సంయుక్త మిలటరీ డ్రిల్స్ ను నిర్వహించవద్దని ఈ సందర్భంగా దక్షిణకొరియాను కిమ్ కోరారు. కొరియా ద్వీపకల్పంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పేందుకు ఉత్తర, దక్షిణ కొరియాలు పలు కోణాల్లో చర్చలు జరపాలని అన్నారు.

టీ బాగాలేదని.. ముఖంపై పోసి, చావబాదిన డీఎస్పీ!

న్యూఢిల్లీ: టీ బాగాలేదని, అది తెచ్చిచ్చిన పనివాడిపై దానిని పోసి చావగొట్టాడో డీఎస్పీ. తమిళనాడులో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సిబ్బందితో కలిసి వెళ్తున్న డీఎస్పీ మార్గమధ్యంలో ఓ హోటల్ వద్ద ఆగి బ్రేక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా అందరూ టీ ఆర్డర్ ఇచ్చారు. హోటల్ పనివాడు టీ తెచ్చి అందరికీ సర్వ్ చేశాడు. అయితే, అది తాగిన డీఎస్పీ టీ తెచ్చిచ్చిన వ్యక్తిని పిలిచి దానిని ముఖంపై పోశాడు. టీ బాగాలేదంటూ బూతులు తిట్టాడు.

అనంతరం అతడిపై దాడి చేసి చెంపలు వాయించాడు. అతడిని ముందుకు తోస్తూ దాడి చేశాడు. ఈ మొత్తం ఘటన అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఆ వీడియో సోషల్ మీడియాలో దూరి హల్‌చల్ చేస్తోంది. వర్కర్ ముఖంపై టీపోసి దాడిచేసిన డీఎస్పీపై ఉన్నతాధికారులు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు అందాల్సి ఉంది.

తమిళనాడుకు రూ.1,146 కోట్ల కేంద్ర సాయం

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం మరోమారు శీతకన్ను వేసింది. ఇటీవల సంభవించిన గజ తుపానుతో తీవ్రంగా నష్టపోయిన ఏపీని కాదని, తమిళనాడుకు రూ.1,146 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. జాతీయ ప్రకృతి విపత్తుల సహాయ నిధి కింద ఈ మొత్తాన్ని ప్రకటించారు. గజ తుపాను వల్ల తమిళనాడులోని 10 జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. 46 మంది ప్రాణాలు కోల్పోయారు. నాగపట్నం, తిరువూరు, వుత్తుకొట్టై, తంజావూరు ప్రాంతాల్లో గజ తుపాను తీవ్ర ప్రభావం చూపింది. లక్షలాది ఎకరాల్లో పంట దెబ్బతింది. విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. పదుల సంఖ్యలో మరణించారు. తుపాను సాయం కింద తక్షణం రూ.14,910 కోట్లు సాయంగా ప్రకటించాలంటూ అప్పట్లో తమిళనాడు ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. గత నెల 3న తమిళనాడుకు తక్షణ సాయం కింద రూ.353 కోట్లు కేటాయించింది. తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో తమిళనాడుకు రూ.1,146.12 కోట్ల ఆర్థిక సాయం ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు.కాగా, గజ తుపాను ఏపీలోనూ విధ్వంసం సృష్టించింది. శ్రీకాకుళంలోని తీర ప్రాంతం దారుణంగా దెబ్బతింది. లక్షలాది ఎకరాల్లో పంట నష్టపోయింది. 50 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు కుప్పకూలాయి. ఆర్థిక సాయం ప్రకటించాల్సిందిగా చంద్రబాబు ప్రభుత్వం పలుమార్లు మొత్తుకున్నప్పటికీ కేంద్రం పట్టించుకోలేదు. శ్రీకాకుళంలో తుపాను సహాయ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడే గుంటూరు వచ్చిన హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తుపాను బాధితులను పరామర్శించేందుకు వెళ్లకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

ప్రముఖ కన్నడ నటుడు లోక్‌నాథ్ కన్నుమూత

బెంగళూరు: గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కన్నడ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు లోక్‌నాథ్ (91) మృాఎతి చెందారు. సోమవారం మధ్యాహ్నం బెంగళూరులో తుదిశ్వాస విడిచిన ఆయన భౌతిక కాయాన్ని అభిమానులు, సన్నిహితుల సందర్శనార్థం రవీంద్ర కళాక్షేత్రంలో ఉంచారు. 650కిపైగా సినిమాల్లో నటించిన లోక్‌నాథ్ వెయ్యి నాటకాల్లోనూ నటించారు. 1970లో సంస్కార అనే సినిమాతో కన్నడ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఆయనను ఉప్పినకాయి అని ఆప్యాయంగా పిలుస్తారు. 2016లో నటించిన రే ఆయన చివరి సినిమా. లోక్‌నాథ్ మృాఎతికి శాండల్‌వుడ్ నటులు సంతాపం తెలిపారు. కాగా, లోక్‌నాథ్ ఇటీవల అంబరీష్ అంత్యక్రియలకు కూడా హాజరయ్యారు.

ఫోన్‌కు బానిసైందని కూతురికి నిప్పుపెట్టిన తండ్రి

ముంబై : మొబైల్ ఫోన్ యువత జీవితాలను బలితీసుకుంటోంది. కన్నకూతురు నిత్యం ఫోన్‌లో మునిగితేలుతున్నదనే ఆగ్రహంతో తండ్రి ఆమెకు నిప్పుపెట్టిన ఘటన ముంబై మహానగరంలో వెలుగుచూసింది. పదేపదే ఫోన్‌లో సంభాషిస్తున్న కుమార్తె (16)ను తండ్రి మందలించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, నిందితుడు మహ్మద్ మన్సూరీ ఆగ్రహంతో బాలికపై కిరోసిన్ పోసి నిప్పంటించాడని పోలీసులు తెలిపారు. కాగా,డెబ్బై శాతం కాలిన గాయాలతో బాధపడుతున్న బాలిక ప్రస్తుతం జేజే ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని పోలీసులు చెప్పారు.



2019లో 62 దేశాల్లో ఎన్నికలు

- ప్రపంచ ఎన్నికల సంవత్సరంగా ఈ ఏడాది
- ఇండియాలో లోక్‌సభ ఎన్నికలు
- యూరోపియన్ యూనియన్‌కు కూడా
- ఈ రెండు ఎన్నికల్లో ఓట్లు వేయనున్న 185 కోట్ల మంది

న్యూఢిల్లీ: అఫ్ఘానిస్థాన్ నుంచి ఆస్ట్రేలియా వరకు, థాయ్‌లాండ్ నుంచి ఉరుగ్వే వరకు 62 దేశాలకు ఈ ఏడాదిలో ఎన్నికలు జరుగనున్నాయి. వాటిల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ఒకటన్నది తెల్సిందే. 62 దేశాలు ఎన్నికలు దాదావు 330 కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేయనుండగా, వారిలో 130 కోట్ల మంది ప్రజలను భారత దేశ ఎన్నికలు ప్రభావితం చేయనున్నాయి. ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ ప్రకారం ఈ ఏడాది 62 దేశాలకు ఎన్నికలు జరుగనున్నాయంటే 2019వ సంవత్సరాన్ని ప్రపంచ ఎన్నికల సంవత్సరంగా పేర్కొనవచ్చు!

భారత్‌లో భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరుగనుండగా, యూరోపియన్ యూనియన్ పార్లమెంట్‌కు మే నెలలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ రెండు ఎన్నికలే 185 కోట్ల మంది ప్రజల భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి. సగం ప్రపంచాన్నే శాసించనున్నాయి. ఆ మాటకొస్తే పాశ్చాత్య ప్రపంచానికే దిశను నిర్దేశించవచ్చు. దేశంలో సంకీర్ణ సమీకరణల నుంచి ఇరుగు పొరుగు దేశాల సంబంధాల వరకు, విదేశాంగ విధానాల నుంచి అంతర్జాతీయ విధానాల వరకు, శాంతి భద్రతల ఒప్పందాల నుంచి రక్షణ ఒప్పందాల వరకు ఈ ఎన్నికల ఫలితాలు ప్రభావితం చేయనున్నాయి.



25.50 కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేయనున్న థాయ్‌లాండ్, నైజీరియాకు ఫిబ్రవరి నెలలో, దాదావు 30 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న ఇండోనేసియా, అఫ్ఘానిస్థాన్‌లకు ఏప్రిల్ నెలలో, 16.20 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న ఫిలిప్పెన్స్, దక్షిణాసియాకు మే నెలలో, 12.7 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న జపాన్‌కు జూలైలో, 8.10 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న కెనడా, అర్జెంటీనాలకు అక్టోబర్‌లో, 6.30 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న పోలండ్, ఆస్ట్రేలియాలకు నవంబర్‌లో, 1.90 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న రొమానియాకు డిసెంబర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. ప్రధానంగా ఈ 15 దేశాల ఎన్నికల ఫలితాలు ప్రపంచ గమనాన్ని ప్రభావితం చేస్తాయి.

ఐదున్నర కోట్ల జనాభా కలిగిన ఫిన్‌లాండ్‌కు ఏప్రిల్‌లో, దాదావు ఐదున్నర కోట్ల మంది కలిగిన స్లొవేకియాకు మే నెలలో, దాదావు 31 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న నెదర్లాండ్స్, బెల్జియం, లిత్వానియా దేశాలకు మే నెలలో, 1.90 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న లట్వియా దేశానికి జూన్ నెలలో, దాదావు 33 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న బొలీవియా, హైతీ, గ్రీస్ దేశాలకు అక్టోబర్‌లో, 15.7 కోట్ల మందిని ప్రభావితం చేయనున్న క్రొయేషియా, టునీసియాలకు డిసెంబర్ నెలలో ఎన్నకలు జరుగనున్నాయి. ఈ దేశాల ఎన్నికల ఫలితాలు కూడా ప్రపంచ గమనంపై స్వల్ప ప్రభావాన్ని చూపుతాయి. ఇదే ఏడాదిలో ఎన్నికలు జరుగుతున్న ఇతర చిన్న దేశాల ప్రభావం దాదావు శూన్యమే అని చెప్పవచ్చు. మొత్తంగా ఈ ఎన్నికలు ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యస్థలతోపాటు సామాజిక, సంస్కతి రంగాలను కూడా ప్రభావితం చేయనున్నాయనడంలో సందేహం లేదు.

ఖాదర్ ఖాన్ మృతికి రాష్ట్రపతి, ప్రధాని సంతాపం



న్యూఢిల్లీ: బాలీవుడ్ సీనియర్ నటుడు, రచయిత ఖాదర్ ఖాన్ మృతి పట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భారత సినీ పరిశ్రమకు ఖాదర్ ఖాన్ విశిష్ట సేవలందించారని రాష్ట్రపతి ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. కామిక్ పాత్రల నుంచి విలన్ పాత్రల వరకూ ఖాదర్ ఖాన్ ఎంతో ప్రత్యేకత కనబరచే వారని, రచయితగా కూడా చక్కటి చిత్తాలకు పని చేశారని రాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగా, ఖాదర్ ఖాన్ ప్రతిభావంతుడైన నటుడే కాకుండా, చక్కటి హ్యూమర్ సెన్స్ కలిగిన వ్యక్తి అని, స్క్రీన్ రైటర్‌గా ఎన్నో అపురూప చిత్రాలకు పనిచేశారని ప్రధాని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఖాదర్ ఖాన్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. సుదీర్ఘ అస్వస్థతతో 81 ఏళ్ల ఖాదర్ ఖాన్ కెనడాలోని టోరంటోలో చికిత్స పొందుతూ సోమవారంనాడు తుదిశ్వాస విడిచారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని కాబూల్‌లో పుట్టిన ఆయన నటుడిగా ఎన్నో చక్కటి పాత్రలు పోషించారు. కడుపుబ్బ నవ్వించే కామెడీ, సాఫ్ట్ విలనీ పండించడంలో మంచి పేరు తెచ్చుకున్నారు. 'బోల్ రాధా బోల్', 'ఖూన్ భరి మాంగ్', 'బీవీ హో తో ఐసీ', 'మై ఖిలాడి తూ అనారీ', 'జుద్వా', 'దుల్హే రాజా', 'హసీనా మాన్ జాయేగి' వంటి పలు బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించారు. చివరిగా 2015లో 'హో గయా దీమగ్ కా దహీ' చిత్రంలో నటించారు.

రఫేల్ ఒప్పందంపై చర్చకు సిద్ధం : కాంగ్రెస్



న్యూఢిల్లీ : రఫేల్ ఒప్పందంపై చర్చకు తమ పార్టీ సిద్ధమని కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే మంగళవారం లోక్‌సభలో స్పష్టం చేశారు. 2019 ఆర్థిక సంవత్సరంలో రూ 85వేల కోట్ల అదనపు వ్యవయానికి సభ ఆమోదం తెలిపిన అనంతరం ఖర్గే మాట్లాడుతూ రఫేల్ ఒప్పందంపై చర్చకు తాము సిద్ధమని చెబుతూ ఈ ఒప్పందంపై పార్లమెంటరీ కమిటీచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందంపై బుధవారమే చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ఖర్గే పేర్కొన్నారు.

రఫేల్ ఒప్పందపై ఖర్గే చర్చను ప్రారంభించాలని దీనికి ప్రభుత్వం బదులిచ్చేందుకు సిద్ధమని జైట్లీ చెప్పారు. చర్చ నుంచి తప్పించుకునేందుకు ఖర్గే పారిపోతున్నారని, రాఫేల్‌పై చర్చ జరగాలని ఈ ఒప్పందంపై కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేస్తోందని తాను నిరూపిస్తానని జైట్లీ పేర్కొన్నారు. ఇక సభ వాయిదాపడే సమయంలో చర్చను ఎప్పుడు నిర్వహిస్తారనేది వెల్లడించాలని స్పీకర్ సుమిత్రా మహజన్‌ను ఖర్గే కోరారు. కాగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి రఫేల్ ఒప్పందంపై కాంగ్రెస్ చర్చకు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు బుధవారం పార్లమెంట్‌లో రాఫేల్ ఒప్పందపై చర్చ జరగవచ్చని భావిస్తున్నారు.

కొత్త సంవత్సరంలో ఎన్నికల గోదాలోకి




బెంగళూరు: నూతన సంవత్సర శుభవేళ, విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక ప్రకటన వెలువరించారు. ఈ సంవత్సరం జరిగే లోక్ సభ ఎన్నికల్లో తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడనున్నానని ఆయన తెలిపారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ పెడుతూ, ఎక్కడి నుంచి పోటీ చేస్తానన్న వివరాలను త్వరలో తెలియజేస్తానని అన్నారు. అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు. మీ అందరి మద్దతుతో లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాను అని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల ప్రభుత్వం ఏర్పడు తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా, రజనీకాంత్, కమలహాసన్ తర్వాత రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించిన సినీ ప్రముఖుల్లో ప్రకాష్‌రాజ్ మూడో వ్యక్తి.

న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం..
10ఏళ్ల చిన్నారి మృతి

ఢిల్లీ: నూతన సంవత్స వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. అందరూ ఆనం దంతో శుభాకాంక్షలు తెలుసు కుంటూ పండగ చేసు కుం టుంటే ఒక కుటుం బానికి కన్నీరు మిగిలింది. న్యూ ఇయ ర్ వేడుకల్లో పాల్గొన్న 10 ఏళ్ల ముక్కుపచ్చలారని చిన్నారి మృత్యువాత పడ్డాడు. సంబ రాల్లో భాగంగా కాల్పులు జర పడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కాగా ఈ కాల్పు ల్లోనే మరో చిన్నారి తీవ్రంగా గాయపడ్డాడు. ఢిల్లీలోని ఉస్మాన్‌పూర్ ప్రాంతం లో ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా దీనికి కారణమైన నిందితులిద్దరనీ ప్రస్తుతం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఈ విషయమై న్యూఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు మాట్లాడుతూ దేశ రాజధానిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అమానుష సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశాం. 15,000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. వేడుకలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలూ తీసుకున్నాం. అయితే ఉస్మాన్‌పూర్‌లో చిన్నారి ఘటనపై కేసు ఫైల్ చేశాం. నిందితులను పట్టుకున్నాం. విచారణ కొనసాగుతోంది అని అన్నారు.

మా స్థాయికి తగ్గట్టు లేదు.. క్షమించండి



వాషింగ్టన్ : అగ్రరాజ్య అణ్వాయు ధాగారాన్ని పర్యవేక్షించే అమెరికా స్ట్రాటజిక్ కమాండ్(యూఎస్‌సీ).. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలువుతూ చేసిన ట్వీట్ వివాదాస్పదమైంది. సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కొత్త ఏడాదిలో పెద్ద బాల్‌ను ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే అంతకంతకూ దాని పరిధి పెరుగతూనే ఉంటుంది అని యూఎస్‌సీ ట్వీట్ చేసింది. దీంతో నెటిజన్లు యూఎస్‌సీ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అసలు ఎలాంటి మనుషలు మీరు. ఈ విషయంలో మీరు క్షమాపణ చెప్పాల్సిందే. ట్రంప్ కొత్త ఆలోచన ఇదేనా. బాంబులు పేలుస్తామంటూ అమెరికన్లందరినీ బెంబేలెత్తించారు. ఇంత బాధ్యతారాహిత్యంగా ఎలా ఉంటారు అంటూ విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు దిగిన యూఎస్‌సీ... నూతన సంవత్సరం సందర్భంగా చేసిన పాత ట్వీట్‌కు చింతిస్తున్నాం. అది మా విలువలు, స్థాయికి తగ్గట్టుగా లేదు. క్షమించండి. అమెరికా, దాని మిత్ర దేశాల భద్రతను పర్యవేక్షించడమే మా పని అంటూ మరో ట్వీట్ చేసింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·